26-7Pg1exHMNWJQEVRS.qxd:26-7Pg1exHMNWJQEVRS.qxd 01/01/01 10:41 AM Page 1

ఆదివారం
గత వారం సరికొత్తగా... వెన్నెల

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఒంగోలు

fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

26-7-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 175 పేజీలు: 12 వెల: 6.50

**డ్రోన్ ద్వారా మిస్సైల్ ప్రయోగం విజయవంతం**

**రెండు దేశాల మధ్య రాజుకుంటున్న శివాలయాల వివాదం**

9లో

# నేను సైతం దత్తత



శుక్రవారం సచివాలయంలో పి4 లోగోను ఆవిష్కరిస్తున్న సిఎం నారా చంద్రబాబునాయుడు

## సిఎం చంద్రబాబు కీలక నిర్ణయం


### పి4లోగోను ఆవిష్కరించిన సిఎం

### పేదరిక నిర్మూలనకు అందరూ కలిసి రావాలి

### ఇప్పటివరకు 5,74,811 కుటుంబాల గుర్తింపు

**విజయవాడ, జూలై 25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సంకల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. తాను కూడా కొన్ని బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్టు శుక్రవారం సచివాలయంలో జీరో పావర్టీ పీ4పై జరిగిన సమీక్షలో అధికారులకు స్పష్టం చేశారు. పేదరికంపై చేస్తున్న పోరులో తనతో పాటు తన కుటుంబ సభ్యులు కూడా భాగాస్వాములు అవుతారని చెప్పారు. అందరిలో చైతన్యం నింపేలా మరింత మంది సంపన్నులు మార్గదర్శులుగా ముందుకు వచ్చేలా తన నిర్ణయం దోహద పడుతుందని అన్నారు. పీ4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా సాగుతోందని, పేద కుటుంబాల సాధికారతే కూటమి ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు. దీనిని విజయవంతం చేసేందుకు అత్యుత్తమ విధానాలను అన్ని చోట్లా అమలు చేసి చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు ఎక్కడున్నా వారందరినీ ఈ కార్యక్రమంలో మమేకం చేయాలని నిర్దేశించారు. ప్రవాసాంధ్రులను కూడా భాగస్వామం చేసేందుకు ఏపీ ఎన్నార్టీ సొసైటీ సాయం తీసుకోవాలని చెప్పారు. అలాగే కార్పొరేట్ సంస్థలు దీనికి కలిసి వచ్చేలా చూడటంతో పాటు వారితో సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత జిల్లాల కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఆ ప్రాంతానికే చెందిన ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని సూచించారు. ఒకవేళ స్థానికంగా మార్గ దర్శులు లేకపోతే అప్పుడు స్థానికేతరులను అనుసంధానం చేయా లని నిర్దేశించారు. పీ4 కార్యక్రమంలో భాగస్వామి అయ్యేందుకు రాష్ట్ర స్థాయిలో దాతలు ముందుకు వస్తే వారిచ్చే నిధుల కోసం కామన్ ఫండ్ ఏర్పాటు చేయాలని, దాని ద్వారా బంగారు కుటుంబాలకు సాయం అందించవచ్చని సీఎం స్పష్టం చేశారు. సమావేశంలో సీఎం చంద్రబాబు పీ4లోగోను ఆవిష్కరించారు.పీ4 లోగో ముద్రించిన బ్యాడ్జీని ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి పియూష్‌కుమార్ సీఎం చొక్కాకు పిన్‌చేసారు.

**ఆగస్టు10లోగా పీ4 ప్రాధాన్యతల సర్వే:** బంగారు కుటుంబాల అత్యంత ప్రాధాన్యతలపై చేపట్టిన సర్వేను ఆగస్ట10లోగా పూర్తి చేయాలి. మార్గదర్శులు అందించే ఆర్థిక, ఆర్థికేతర సాయం >>2



# మాల్దీవులకు రూ.4850 కోట్ల సాయం

### రెండుదేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి కృషి

### కీలకరంగాల్లో పరస్పర సహకారానికి ఇరుదేశాల అంగీకారం

### మాల్దీవుల అధ్యక్షుడు మొయిజ్జుతో భేటీ తర్వాత ప్రధాని మోడీ

**మాలె(మాల్దీవులు) జూలై 25:** ఇరుగుపొరుగుదేశాలకే తొలిప్రాధాన్యం కింద మాల్దీవుల దేశానికి ప్రముఖ స్థానం ఉందని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. బ్రిటన్ పర్యటనను ముగించుకుని శుక్రవారం మాల్దీవులు చేరుకున్న ప్రధాని దేశ అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత్‌కు మాల్దీవులు అత్యంత విశ్వసనీయదేశమని అన్నారు. ఈ ద్వీపకల్ప దేశానికి లైన్ ఆఫ్ క్రెడిట్‌కింద రూ.4850 కోట్ల ఆర్థికసాయం కొనసాగిస్తామని భరోసా ఇచ్చారు. వాణిజ్య, రక్షణ, మౌలిక వసతులు తదితర రంగాల్లో పరస్పర సహకారానికి ఇరుదేశాలు అంగీకరించినట్లు ప్రధాని అన్నారు. భారత్‌మాల్దీవులమధ్య స్వేఛ్చా వాణిజ్య ఒప్పందానికి సంబందించిన చర్చలు ప్రారంభం అయ్యాయన్నారు. ద్వైపాక్షిక పెట్టుబడుల ఒప్పందం ఖరారుకు ఇరుదేశాలుకృషిచేస్తున్నాయనిచెప్పారు. భారత్ అనుసరించే పొరుగుకే ప్రాధాన్యం మహాసాగర్ విధానాల్లో మాల్దీవులకే ఎక్కువ ప్రాధాన్యం ఉందన్నారు. రక్షణ సామర్థ్యాలనున బలోపేతంచేసుకోడానికి ద్వీపదేశానికి భారత్ నిరంతరం మద్దతి స్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ మాల్దీవులకు వెళ్లారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ఆ దేశంలో అడుగుపెట్టారు. ఆయనకు ఆ దేశ అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు, విదేశాంగ, రక్షణ, ఆర్థిక, హోంశాఖ మంత్రులు విమానాశ్రయానికి వచ్చి స్వాగతం పలికారు. >>2

# ముందస్తు చర్యలు చేపట్టాలి



### హోం, విపత్తు నిర్వహణశాఖ మంత్రి అనిత

**విజయవాడ,జూలై25,ప్రభాతవార్తప్రతినిధి:** భారీ వర్షాలకు వరద ముంపు ప్రమా దాలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని హోం, విపత్తు నిర్వహణశాఖ మంత్రి అనిత ఆదేశించారు. ప్రమాద హాట్‌స్పాట్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు సూచించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురిసే అవకాశం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. హోం, విపత్తు నిర్వహణశాఖ మంత్రి అనిత వాతావరణ పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్, సిబ్బందితో ప్రస్తుత పరిస్థితులపై ఆరా తీశారు. వాయుగుండం పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ తీరాలను తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రానున్న 24 గంటల్లో పశ్చిమ బెంగాల్, ఉత్తర ఒడిశా, జార్ఖండ్ వైపుగా ఇది కదలే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. కోస్తాంధ్రలో ఆదివారం వరకు అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. రాయలసీమ, కోస్తాంధ్ర ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురవచ్చని చెబుతున్నా >>2

# వాయుగుండంగా అల్పపీడనం

### శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి, మన్యం, విశాఖ, కృష్ణా జిల్లాలకు ఎల్లో అలెర్ట్

### ఉత్తర కోస్తా పోర్టులకు మూడో నెంబర్, దక్షిణ కోస్తా పోర్టులకు ఒకటో నెంబర్ ప్రమాద హెచ్చరికలు జారీ

**విజయవాడ,జూలై25,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వర్షాల జోరు తగ్గడం లేదు. కృష్ణా,గోదావరి నదులకు భారీగా ఎగువ నుంచి వరద నీరు చేరుతుంది. విజయవాడలో ప్రకాశం బ్యారేజీ కొనసాగుతున్న వరద 25 గేట్లు ఎత్తివేసి నీటిని విడుదల చేసిన అధికారులు. ఇన్ ఫ్లో 20,748 క్యూసెక్కులు అవుట్ ఫ్లో 18,125 క్యూసెక్కులు ఇబ్రహీంపట్నం రాయపూడి మధ్య లాంచీల ప్రయాణం తాత్కాలికంగా నిలిపివేసారు. రాజమహేంద్రవరం వద్ద గోదావరికి అంతకంతకు వరద నీరు వచ్చిచేరుతుంది.

ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారినట్లు భారత వాతావరణ విభాగం పేర్కొంది. వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలో 4 రోజుల పాటు వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి, మన్యం, విశాఖ, >>2

# ఆల్కహాల్ దుర్వినియోగంపై ఉక్కుపాదం

### ఎక్సైజ్‌శాఖ ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా

### పకడ్బందీగా ఎథనాల్ రవాణా పర్యవేక్షణ



**విజయవాడ,జూలై 25,ప్రభాత వార్తప్రతినిధి:** పరిశ్రమల కోసం ఉద్దేశించిన ఎక్స్ట్రా న్యూట్రల్‌ఆల్కహాల్ (ఇ ఎన్‌ఏ), రెక్టిఫైడ్ స్పిరిట్ (ఆర్‌ఎస్), >>2



శుక్రవారం అమరావతి నిర్మాణ పనులపై అధికారులనుంచి వివరాలు తెలుసుకుంటున్న మంత్రి నారాయణ

# దుష్ప్రచారాలు నమ్మొద్దు

### మూడేళ్లలో అమరావతి నిర్మాణం

### గత ప్రభుత్వం వల్ల దెబ్బతిన్న సింగపూర్ సంబంధాలు: మంత్రి నారాయణ

**విజయవాడ,జూలై25,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని నిర్మాణంపై కొంతమంది పనిగట్టుకుని చేసే దుష్ప్రచారాలు నమ్మవద్దని మంత్రి పొంగూరు నారాయణ అన్నారు.ప్రజలకు,అమరావతి రైతులకు ఇచ్చిన మాటప్రకారం మూడేళ్లలో ఖచ్చితంగా నూటికి నూరు శాతం రాజధాని పనులు పూర్తిచేసి తీరుతామన్నారు.అమరావతిలో జరుగుతున్న ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు మంత్రి. సీఆర్డీఏ ఇంజినీర్లతో కలిసి నేలపాడులోని నాన్ గెజిటెడ్ అధికారులు,గెజిటెడ్ అధికారులు టైప్ 1,టైప్ 2,గ్రూప్ డి ఉద్యోగుల క్వార్టర్లను పరిశీలించారు.అక్కడ పనులు జరుగుతున్న >>2

# హాస్టళ్ల నిర్వహణకు సహకారమందించాలి

### బిసి సంక్షేమ మంత్రి ఎస్.సవిత



**విజయవాడ,జూలై25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీ4 మోడల్‌లో వెనుకబడిన తరగతుల హాస్టళ్లను అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు ఆమె కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసారు.దీనిలో భాగంగా దాతలు, ఎన్టీఆర్ విదేశీ విద్యా పథకం కింద లబ్ధి పొంది ఉన్నత స్థితిలో ఉన్న విద్యార్థుల సాయం తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. స్వర్ణాంధ్ర-2047 విజన్‌లో భాగంగా రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సీఎం చంద్రబాబునాయుడు పీ4 మోడల్‌కు శ్రీకారం చుట్టారన్నారు. సామాజిక బాధ్యత కింద ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న10 శాతం మంది ధనికులు, 20 శాతం మంది పేదలను ఆదుకునేలా పీ >>2

# పలువురు ఐపిఎస్‌ల బదిలీ

**విజయవాడ,జూలై25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పలువురు ఐపిఎస్ అధికారుల బదిలీ, నియామకాలు జరిగాయి.ఈ మేరకు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆదేశాలు జారీ చేసారు.ఈ ఉత్తర్వులను అనుసరించి విపత్తునిర్వహణ, అగ్నిమాపకశాఖ డీజీ మాదిరెడ్డి ప్రతాప్ బదిలీ అయ్యారు. ఆయనను రోడ్ సేఫ్టీ అథారిటీ ఛైర్మన్‌గా నియమించారు.అగ్నిమాపకశాఖ డైరెక్టర్ వెంకటరమణకు డీజీగా అదనపు బాధ్యతలు చెపట్టారు. వెయిటింగ్‌లో ఉన్న ఐపీఎస్ శ్రీధర్‌రావును సీఐడీ ఎస్పీగా నియమించారు.ఒక్కటి రెండు రోజుల్లో మరికొంత మంది ఐపిఎస్ అధికారులను బదిలీ చేసే అవకాశం ఉందంటున్నారు.ఎస్పీ క్యాడర్‌లో లూప్‌లైన్లో ఉన్న వారిని జిల్లాలకు మార్చే అవకాశం ఉందంటున్నారు.

# గోవిందుని ఆలయంలో 'మహాద్వారం' రగడ

### తరచూ ఉద్యోగులపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం , నిబంధనల మేరకు గేట్ తెరవలేని సిబ్బంది

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** వేంకటేశ్వర స్వామిని ఎంతో భక్తితో విశ్వాసంతో సామాన్య భక్తులు నుండి ప్రముఖుల వరకు దర్శనం చేసుకుని ఆలయం వెలుపలకు ప్రశాంతమనస్సుతో రావడం పరిపాటి. మనస్సంతా గోవిందనామంతోనే పరితపిస్తుంటుంది. అలాంటిది కొందరు ప్రజాప్రతినిధులు మొక్కుబడిగా దేవదేవుడిని దర్శనం చేసుకున్నామా, తమ పలుకుబడి ఉపయోగించి ఆర్భాటంగా ఆలయ ఉద్యోగులపై పెత్తనం చలాయించామా? అనే రీతిలో వ్యవహరిస్తుండటం భక్తిభావాన్ని దెబ్బ తీసేలా మారింది. ఇలాంటి ఘటనలు వరుసగా తరచూ చోటుచేసుకొంటుండటంతో క్యూలైన్లో ఉన్న భక్తులేగాక ఎంతో భక్తిభావంతో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు కూడా ఒకింత ఆవేదన వ్యక్తం చేస్తుండటం ఇప్పుడు రచ్చచర్చగా మారింది. సాధారణంగా ప్రముఖులు తమతోబాటు వచ్చే విఐపిలను వెంకన్న దర్శనానికి వెంటబెట్టుకుని వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ నుండి ఆలయంలోనికి వస్తుంటారు. ఉదయం వేళ విఐపి బ్రేక్ దర్శనంలో ప్రజాప్రతినిదులు,వారి సిఫార్సులేఖలపై వచ్చేభక్తులు, రాజ్యాంగ పరిధిలోని ప్రముఖులు వస్తుంటారు. వీరంతా ఆలయంలో మహద్వారం నుండి ధ్వజస్తంభం దాటుకుని బంగారువాకిలిమీదుగా ఆనంద నిలయంలోనికి చేరుకుంటారు. మొదటిగడప కులశేఖరపడి వరకు వెళ్ళి మరీ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దగ్గరగా నిలబడి దర్శనం చేసుకుని ఆశీస్సులందుకుంటారు. వీరంతా తిరిగి ఆలయంలోపల నుండి వెలుపలకు రావడానికి మార్గం ఉంది. ఈ మార్గంలోనే వెలుపలకు రావాలి. అయితే కొందరు





ప్రజాప్రతినిధులు తమ పలుకుబడి ఏంటో చూపాలనే తపనతో వెలుపల గడప నుండి మహద్వారం గేట్ మీదుగా బయటకు రావడానికి సుముఖత చూపుతుంటారు. అయితే తిరుమల ఆలయంలో మహద్వారం గేట్ అత్యంత భద్రతతో కూడుకున్నది. ఈ గేట్‌నుండి వెలుపలకు ఆలయంలోపల విధులు నిర్వహించే అర్చకులు,టిటిడి పాలకమండలి ఛైర్మన్, ఇఒ,అదనపు ఇఒ,జెఇఒ, సివిఎస్ఒ, ఆలయ ఏవిఎస్ఒ ,ప్రధాన అర్చకలు ,అర్చకులకు మాత్రమే వెసలుబాటు ఉంది. ఇంకా ఆలయంలోపల భక్తుల రద్దీ ఎక్కువైన సమయంలో భక్తులు సులభంగా వెలుపలకు రావడానికి మహద్వారం గేట్‌లను తెరచి పంపుతుంటారు. ఆ సమయంలో కూడా భక్తులు ఎవరూ ఈ గేట్‌లో లోపలకు వెళ్ళకుండా చూడాల్సిన బాధ్యత అక్కడి సిబ్బందిపై ఉంటుంది. అలాంటిది ఇటీవల కాలంలో తరచూ కొందరు ప్రజాప్రతినిధులు, బోర్డు సభ్యులు తమ ప్రాపకం కోసం మహద్వారం గేట్‌నుండి వెలుపలకు రావడానికి అక్కడి సిబ్బందితో గొడవకు దిగుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా గేట్‌తెరవలేమని, వెలుపలకెళ్ళే మార్గం నుండి వెళ్ళాలని మర్యాదపూర్వకంగా సూచించినా అందుకు తిరస్కరించి దూషణల పర్వం, బెదిరింపు చేయడం జరుగుతోంది. బుధవారం ఉదయం అధికారపార్టీకి చెందిన వెంకటగిరి ఎమ్మెల్యే కె.రామకృష్ణ తన అనుచరులతో కలసి విఐపి బ్రేక్‌లో ఆలయం నుండి వెలుపలకు వచ్చేందుకు మహద్వారం ముందు గేట్‌తీయాలని కోరాడు. అందుకు అక్కడి సిబ్బంది నిరాకరించడంతో ఆగ్రహం వెలిబుచ్చారు. ఇటీవలే జిడినెల్లూరు ఎమ్మెల్యే థామస్, గతంలో కర్నాటకకు చెందిన ఓ టిటిడి బోర్డు సభ్యుడు కూడా ఇదే రీతిలో టిటిడి ఉద్యోగులపై విరుచుకుపడ్డారు. తరచూ ఆలయం మహద్వారం ముందు గేట్ టిటిడి ఉద్యోగులకు అభద్రతను చేకూరుస్తోంది. టిటిడి ఉన్నతాధికారులు, విజిలెన్స్ ఉన్నతాధికారులు ఈ సున్నితమైన విషయంపై స్పష్టమైన ఆదేశాలిస్తే అటు ప్రజాప్రతినిధులు ఇటు ఉద్యోగులకు ఇబ్బందులు ఉండవనేది టిటిడి వర్గాల వాదన.

# విమానం గాల్లో ఉండగానే మహిళ ప్రసవం

**ముంబయి,జూలై 25:** విమానం ఏకంగా 35 వేల అడుగుల ఎత్తులో ప్రయాణిస్తోంది. సరిగ్గా అప్పుడే ఓ గర్భిణికి పురిటినొప్పులు మొదలయ్యాయి. ఫ్లైట్ సిబ్బంది అవసరమైన చర్యలు చేపడుతుండగానే ఆమె పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం మస్కట్ నుంచి ముంబై కి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. థాయ్‌లాండ్‌కు చెందిన ఓ 29ఏళ్ల మహిళ మస్కట్ నుంచి ముంబైకి బయదేరిన విమానం ఎక్కింది. విమానం ఏకంగా 35 వేల అడుగుల ఎత్తులో వెళ్తుండగా గర్భిణి అయిన ఆ థాయ్ మహిళకు పురిటి నొప్పులు మొదలయ్యాయి. దాంతో విమాన సిబ్బంది అప్రమత్తమయ్యారు. అదే విమానంలో ప్రయాణిస్తున్న ఓ నర్సు సాయంతో ప్రసవం చేయించారు. తల్లీబిడ్డ గోప్యతను కాపాడేందుకు ప్రయాణికులను సీట్లు మారుస్తుండగానే ప్రసవం జరిగింది.



# ధన్‌ఖడ్‌కు ప్రతిపక్షాల వీడ్కోలు విందు..

### స్పందించని కేంద్రం!

**న్యూఢిల్లీ, జులై25:** ఉపరాష్ట్రపతిగా ఇంకా రెండేళ్ల పదవీకాలం ఉన్నప్పటికీ రాజీనామా చేసి జగదీప్ ధన్‌ఖడ్ తీసుకున్న అనూహ్య నిర్ణయం దేశ రాజకీయాల్లో సంచలనం రేపింది. ఆయనకు అధికారికంగా వీడ్కోలు పలుకుదామని ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరినా ఎలాంటి స్పందన రాలేదని తెలుస్తోంది. దాంతో విపక్షాలే ఆయనకు వీడ్కోలు విందు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశాయని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఆ కార్యక్రమానికి ఆయన్ను ఆహ్వానించినట్లు సమాచారం. అనారోగ్య కారణాలతోనే రాజీనామా చేసినట్లు ధన్‌ఖడ్ పేర్కొన్నప్పటికీ విపక్షాలు మాత్రం అనుమానాలు వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. ఆ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. కేంద్ర హోంశాఖ కూడా గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. నూతన ఉపరాష్ట్రపతి ఎన్నిక కోసం అటు ఎన్నికల సంఘం కూడా ఏర్పాట్లు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో ఆయనకు వీడ్కోలు పలకాలని ఇప్పటికే కాంగ్రెస్ కోరిందని, కానీ కేంద్రం మాత్రం మౌనం వహించిందని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ధన్‌ఖడ్‌కు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించాలని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ డిమాండ్ చేశారు. అయితే కేంద్రం దీనిపై స్పందించలేదు. కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, జెపి నడ్డా కూడా ఈ విషయంపై ఏం మాట్లాడలేదని అధికార వర్గాలు తెలిపాయి. కేంద్రం అనుసరిస్తోన్న ఈ తీరు కూడా విపక్షాల అనుమానాలకు మరింత ఆజ్యంపోస్తోంది. ఇక విపక్షాల ఆహ్వానాన్ని ధన్‌ఖడ్ అంగీకరించకపోవచ్చని తెలుస్తోంది.




శుక్రవారం న్యూఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో బీహార్ ఓటర్ల సవరణకు వ్యతిరేకంగా ఇండియా కూటమి ఎంపీల నిరసనలో పాల్గొన్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

# దుష్ప్రచారాలు నమ్మొద్దు

>> వివరాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు.ఆ తర్వాత నేలపాడులో మీడియాతో మాటాడుతూ గత ప్రభుత్వం అమరావతిపై కక్షతో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసింది.ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసింది.అమరావతి విషయంలో తీసుకున్న నిర్ణయాలతో వాటిని సరిదిద్దేందుకు ఏడాది పట్టింది...పాత టెండర్లు రద్దు చేయలేదు.కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించలేదు. న్యాయపరమైన సమస్యలు రాకుండా ఉండేందుకు కమిటీలు వేసి అన్నీ పరిష్కరించాల్సి వచ్చింది. ఆ తర్వాత గతంలో మధ్యలో నిలిచిపోయిన నిర్మాణాల పటిష్టత విషయంలో ఐఐటీ చెన్నై,ఐఐటీ హైదరాబాద్ నిపుణులతో కమిటీలు వేసాం. ఎట్టకేలకు అన్ని నివేదికల ఆధారంగా తిరిగి కొత్తగా టెండర్లు పిలిచి పనులు ప్రారంభించామన్నారు. .ప్రస్తుతం అమరావతిలో సుమారు పదివేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. అవసరమైన యంత్రాలు కూడా ఇప్పటికే పనుల్లో ఉన్నాయి.నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కోసం మొత్తం 21 టవర్లలో 1995 ఫ్లాట్లు నిర్మిస్తున్నాం.వీటిలో 9 టవర్ల నిర్మాణం పూర్తయింది. మిగతా టవర్ల నిర్మాణం డిసెంబర్ నెలాఖరుకు పూర్తవుతుంది.ఇక గెజిటెడ్ ఆఫీసర్ల కోసం మొత్తం 14 టవర్లలో 1140 ఫ్లాట్లు నిర్మిస్తున్నాం.వీటిలో 11 టవర్ల నిర్మాణం పూర్తయింది. మరో 5 టవర్ల నిర్మాణం వేగంగా జరుగుతుంది. భవనాల నిర్మాణాలతో పాటు రోడ్లు,తాగునీరు,డ్రైనేజి నిర్మాణాలు కూడా సమాంతరంగా జరుగుతున్నాయి..మొత్తం 4000 ఫ్లాట్ల నిర్మాణంతో ఒక టౌన్ షిప్ తయారుకానుంది..

కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాకుండా ఇక్కడ నివాసం ఉండే వారికోసం అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నాం. ఎస్ ఆర్ ఎం,విట్ యూనివర్శిటీలు అమరావతిలో మెడికల్ కాలేజీలు నెలకొల్పుతున్నాయి.ముందుగా ఈ రెండు యూనివర్శిటీలు 50 చొప్పున పడకలతో రెండు హాస్పిటల్స్ వచ్చే మార్చి నాటికి అందుబాటులోకి తీసుకురానున్నాయి.ఈ రెండు యూనివర్శిటీలు రెండు సీబీఎస్ఈ స్కూల్స్ వచ్చే విద్యాసంవత్సరం నాటికి ఏర్పాటుచేయనున్నాయి.

**రైతుల ప్లాట్లలో త్వరలో అభివృద్ధి పనులు:** రాజధానికి భూములిచ్చిన రైతులకు తిరిగిచ్చిన ప్లాట్లలో అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభిస్తామని మంత్రి నారాయణ తెలిపారు. వర్షాల వల్ల కొంచెం ఇబ్బంది ఉందని....ఆయా పనులకు ఇప్పటికే టెండర్లు కూడా పూర్తి చేసామని అన్నారు. 360 కిమీ మేర ట్రంక్ రోడ్లు,1500 కిలోమీటర్ల మేర లేఅవుట్ రోడ్లకు టెండర్లు పూర్తయ్యాయి...కొండవీటి వాగు, పాలవాగు,గ్రావిటీ కెనాల్ పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి నారాయణ అన్నారు. 2014-19 మధ్య సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాం..ఆ దేశ ప్రధాని,ఇతర అధికారులతో చర్చించి కమిటీలు వేసి అమరావతి అభివృద్ధి కోసం ముందుకెళ్లాం...రాజధానిలో 1450 ఎకరాలు భూమిని స్విస్ ఛాలెంజ్ విధానంలో 42:58 నిష్పత్తిలో కేటాయించాం..దీనివల్ల అమరావతికి పెద్ద కంపెనీలు,బ్యాంకులు వస్తే పెద్ద ఎత్తున ఉద్యోగాలు వచ్చేవి.అయితే గత వైసీపీ ప్రభుత్వం సింగపూర్ అధికారులపై కేసులు పెట్టారు. అక్కడికి వెళ్లి మరీ వారిని వేధించారు...దీంతో సింగపూర్ ప్రభుత్వానికి ఏపీ సర్కార్‌కు మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. సింగపూర్ పర్యటనలో ఏపీ ప్రభుత్వంపై ఉన్న ముద్ర పోగొట్టుకునేలా సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో సమావేశాలు జరుగుతాయన్నారు.

# హాస్టళ్ల నిర్వహణకు సహకారమందించాలి

>> 4 కార్యక్రమం రూపొందించారన్నారు. మార్గదర్శులు, బంగారు కుటుంబాల పేరుతో ఎంతో సదుద్దేశంతో రూపొందించిన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, బీసీ హాస్టళ్ల అభివృద్ధికి సహకారమందించాలని ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం విద్యార్థులకు మంత్రి సవిత పిలుపునిచ్చారు. 2016-19 మధ్య కాలంలో ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం కింద లబ్ధి పొందిన ఎందరో విద్యార్థులు నేడు అత్యున్నత స్థానాల్లో ఉండడం ఎంతో ఆనందకరమన్నారు. ఇలా ప్రభుత్వ సహకారంతో ఆర్థికంగా ఉన్నత స్థానాలల్లో ఉన్న వారు తమకు తోచిన రీతిలో వెనుకబడిన తరగతుల హాస్టళ్లలో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు సాయమందించడానికి ముందుకు రావాలని కోరారు.

ప్రభుత్వపరంగా బీసీ హాస్టళ్ల మెరుగుకు సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని మంత్రి సవిత తెలిపారు. సకాలంలో డైట్ బిల్లులు, కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తోందన్నారు. విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యా మిత్ర కిట్లు పంపిణీ చేశామన్నారు. తల్లికి వందనం పథకం ఇంట్లో ఎందరు విద్యార్థులు ఉంటే అందరికీ రూ.13 వేల చొప్పున్న అందజేశామన్నారు. బీసీ హాస్టళ్లలో సీసీ కెమెరాలు, ఇన్వర్టర్లు, ఆర్వో ప్లాంట్లు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇలా బీసీ బిడ్డలకు నాణ్యమైన భోజనం పాటు భద్రతతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. అదే సమయంలో సామాజిక సేవపై ఆసక్తి కలిగే దాతల సాయంతో పేద విద్యార్థులకు స్వల్ప కాలంలో మెరుగైన సౌకర్యాలు అందించగలుగుతామన్నారు. పీ4 విధానంలో ప్రజల భాగస్వామ్యంతో హాస్టళ్ల నిర్వహణ మరింత సులభంగా మారుతుందని మంత్రి తెలిపారు.

**ఈ మెయిళ్లతో సంప్రదింపులు:** కార్పొరేట్ కు ధీటుగా బీసీ హాస్టళ్లలో విద్య అందించడంతో పాటు సౌకర్యాలు కల్పించాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం విద్యార్థులు తమకు తోచినరీతిలో బీసీ హాస్టళ్లకు అండగా ఉండాలని కోరుతున్నామన్నారు. ఈ మేరకు వారందరికీ ఈ మెయిళ్ల ద్వారా సంప్రదించినట్లు మంత్రి వెల్లడించారు. ఏదైనా హాస్టల్ ను దత్తత తీసుకోవొచ్చునన్నారు. ఒకరిద్దరు విద్యార్థులను దత్తత తీసుకుని, వారి ఉన్నత విద్యకు తోడ్పాటు అందించాలని సూచించారు. తమ స్థాయికి తగిన రీతిలో మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మించడం, మరమ్మతులు చేయడం, తాగునీటి కల్పనకు ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయడం వంటి పనులకు ఆర్థిక సాయమందించొచ్చునన్నారు. విద్యుత్ సదుపాయం కోసం సోలార్ విద్యుత్ ప్యానెళ్లు కూడా ఏర్పాటు చేయొచ్చునన్నారు. సామాజిక సేవ పట్ల ఆసక్తి కలిగి, పేద బీసీ విద్యార్థులకు అండగా నిలవాలనుకున్నవారు మెయిల్ కు గాని, 6300876401, 7989344521 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం విద్యార్థులకు మంత్రి సవిత పిలుపునిచ్చారు.

# ఆల్కహాల్ దుర్వినియోగంపై ఉక్కుపాదం

>> ఎథనాల్ దుర్వినియోగాన్ని అడ్డుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్‌శాఖ ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా నేతృత్వంలో కఠిన చర్యలు ప్రారంభించింది. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని డిస్టిల్లరీల అధికారులతో ప్రత్యేక హైబ్రీడ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ కమీషనరేట్ నుండి నేతృత్వం వహించారు. పరిశ్రమలు, ఇతర అవసరాల కోసం ఉత్పత్తి అవుతున్న ఆల్కహాల్ పక్కదారి పట్టకుండా అన్ని డిస్టిల్లరీల వద్ద కఠిన నిఘా పర్యవేక్షణను అమలు చేయాలని జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు. డిస్టిల్లరీల ప్రాంగణాల్లో పూర్తిస్థాయి భద్రత, నిఘా చర్యలు ఉండాలనీ, సీసీటీవీ కెమెరాలు నిరంతరంగా పనిచేసేలా చూసుకోవాలని సూచించారు. ఎటువంటి "షాడో ఏరియాలు ఉండకూడదని,బయటకు వెళ్లే ఉద్యోగులను భద్రతా సిబ్బంది పూర్తిగా తనిఖీలు చేయాలనీ సూచించారు. ఈఎన్ఏ నాణ్యత నిర్ధారణ కోసం నియమిత నమూనా సేకరణ చేయాలనీ, పరిశ్రమల కోసం పంపే ఎథనాల్ డెనేచర్ ప్రక్రియను అధికారులు స్వయంగా పరిశీలించాల్సిందిగా ఆదేశించారు. అలాగే ఆల్కహాల్ తీసుకునే పరిశ్రమల యూనిట్లను ప్రత్యక్షంగా సందర్శించి, వినియోగానికి సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని స్పష్టం చేశారు. శాఖల మధ్య సమన్వయం, మౌలిక సదుపాయాల్లో మెరుగుదల, వ్యవస్థలో ఉన్న లోపాలను తొలగించే చర్యలను ప్రభుత్వ పరంగా చేపడతామన్నారు ఏపీ చర్యలకు దేశవ్యాప్తంగా స్పందన లభిస్తుంది. ఇటీవల జరిగిన పాలకొల్లు నకిలీ మద్యం కేసు నేపథ్యంలో ఈ చర్యలు మరింత వేగం పుంజుకున్నాయి. ఇందులో 36 మంది అరెస్టు కాగా, 2,200 లీటర్లకు పైగా మళ్లించిన స్పిరిట్, నకిలీ మద్యం బాటిళ్లు, లేబుల్లు, ప్యాకేజింగ్ సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. విచారణలో పరిశ్రమల వినియోగం పేరుతో పొందిన స్పిరిట్‌ను కల్తీ మద్యం తయారీకి దారి మళ్లించిన ఘటనలు బయటపడ్డాయి. ముఖ్యంగా తెలంగాణా లోని ఒక ఫార్మా సంస్థ కోవిడ్ సమయంలో పొందిన అనుమతులను దుర్వినియోగం చేసినట్లు గుర్తించారు. ముంబయిలోని సరఫరాదారుల నుంచి ఖాళీ బాటిళ్లు, బ్రాండెడ్ లేబుల్స్, క్యాప్స్ లాంటి వస్తువులు తెచ్చుకోవడం ద్వారా ఈ నెట్‌వర్క్ అంతర్రాష్ట్ర స్థాయిలో విస్తరించి ఉన్నట్లు తేలింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న కఠిన చర్యలు దేశవ్యాప్తంగా చర్చకు దారి తీశాయి. ఇతర రాష్ట్రాలు సైతం ఏపీను ఆదర్శంగా తీసుకుంటూ సలహాల కోసం సంప్రదిస్తున్నాయి. పరిశ్రమల ఆల్కహాల్ వినియోగంపై సామర్థ్యవంతమైన నియంత్రణకు ఆంధ్రప్రదేశ్ చేస్తున్న ఏర్పాట్లు ఒక మోడల్‌గా నిలిచాయి. ఫలితంగా ముకేష్ కుమార్ మీనా నేతృత్వంలో పరిశ్రమల ఆల్కహాల్ నియంత్రణ పరంగా ఆంధ్రప్రదేశ్ దేశానికి మార్గదర్శకంగా నిలవనుంది. పరిశ్రమల ఆల్కహాల్‌పై రాష్ట్రాలకు హక్కులున్నాయి సుప్రీంకోర్టు తీర్పును ఇచ్చింది.జీఎస్టీ తర్వాత పరిశ్రమల ఆల్కహాల్‌పై నియంత్రణ, పన్ను విధింపు, శిక్ష విధించే హక్కులు తమకే ఉన్నాయని కేంద్రం భావించింది. అయితే 2024లో ఉత్తరప్రదేశ్ వర్సెస్ లలితా ప్రసాద్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఈ విషయంలో అందుకు భిన్నమైన స్పష్టత నిచ్చింది. తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన ఈ తీర్పులో పరిశ్రమలు ఇతర అవసరాల వినియోగానికి అవసరమైన ఆల్కహాల్ సరఫరా, నియంత్రణపై రాష్ట్రాలకు పూర్తి అధికారం ఉంటుందని స్పష్టం చేసింది.

# నేను సైతం దత్తత

>> పై ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి. ప్రతీ మార్గదర్శికి అధికారులు నమ్మకాన్ని కలి గించాలి. గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో బంగారు కుటుం బాలు, మార్గదర్శుల వివరాలు సరిగ్గా నమోదు చేసినప్పుడే ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుంది. పీ4 నిర్వాహకులు, బంగారు కుటుంబాలకు ఆన్‌లైన్ ద్వారా అవగాహన కల్పించాలి, అని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు.

ఆగస్ట్ 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకునేలా చూడాలని మరోసారి అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అయితే ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోగా, 57,503 మార్గదర్శులుగా నమోదు చేసుకున్నారని మొత్తం లక్ష్యం నెరవేరాలంటే మరో 2 లక్షల మంది మార్గదర్శుల అవసరం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. పల్నాడు జిల్లా నుంచి అత్యధికంగా బంగారు కుటుంబాల దత్తత జరిగిందని..విశాఖపట్నం జిల్లా ఈ విషయంలో చివరిన ఉందని వెల్లడించారు. దత్తత తీసుకున్న కుటుంబాలకు ఆటోమేటెడ్ మెసేజ్ రూపంలో సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తున్నామని చెప్పారు. సోషల్ మీడియా, ఇతర ప్లాట్ ఫామ్‌ల ద్వారా పీ4 కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తలపెట్టిన డిజిటల్ ప్రమోషన్ కార్యకలాపాల గురించి అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

**మూడు విధానాల్లో జీరో పావర్టీ పీ4 అమలు :** మూడు విధానాల్లో జీరో పావర్టీ పీ4ను అమలు జరుగుతోంది. బంగారు కుటుంబాన్ని మార్గదర్శి దత్తత తీసుకోవడం, వారికి ఆర్థికేతర సాయాన్ని అందించటం మొదటి విధానం. దీనికి కాలపరిమితి అంటూ ఏమీ ఉండదు. రెండో విధానంలో "ఫండ్ ఏ నీడ్", దీని కింద ఎవరికైతే ఆర్థిక అవసరాలు ఉంటాయో వారికి నగదు సాయం అందించేలా కార్యాచరణ రూపొందించారు. అయితే దీనికి కాలపరిమితి ఉంటుంది. మూడో విధానంలో గ్రామాలను, మండలాలను దత్తత తీసుకోవడం...ఒక ప్రాంతంలో, ఒక ఊరిలో కమ్యూనిటీ అవసరాలు తీర్చడం, అక్కడ వివిధ అభివృద్ధిసంక్షేమ కార్యక్రమాలు నిర్వహించేలా తీర్చిదిద్దారు. కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యతని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకించి ఈ మూడో విధానం అమలు చేయాలని నిర్ణయించారు. మరోవైపు...పీ4కి భాగస్వాములుగా వ్యవహరిస్తున్న కేపీఎంజీ, మిలాప్, తమ్మడ, భవ్య, భార్గో, ప్రాజెక్ట్ డీప్ సంస్థలు మరింత కీలకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఒక బంగారు కుటుంబానికి అవసరమైతే ఒకరికి మించి మార్గదర్శులు సాయం అందించేలా చూడాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# వాయుగుండంగా అల్పపీడనం

>> కృష్ణా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ ప్రకటించారు. అదే విధంగా ఉత్తర కోస్తా పోర్టులకు మూడో నెంబర్ ప్రమాద హెచ్చరిక, దక్షిణ కోస్తా పోర్టులకు ఒకటో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. రాబోయే 48 గంటల్లో, ఉత్తరాంధ్ర జిల్లాల్లో మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని, కోస్తాంధ్రలో మోస్తరు వర్షాలు కురిసే ఆస్కారం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు పేర్కొన్నారు.అదే విధంగా తీరం వెంబడి 4555 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు ఐఎండీ తెలిపింది. శుక్రవారం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. విశాఖపట్నం, కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, ఎన్టీఆర్ జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశముందని అధికారులు వివరించారు. సోమవారం వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. శనివారం ఉత్తరాంధ్రలో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి వానలు పడతాయని వాతావరణ విభాగం అంచనా వేసింది. అల్పపీడనం ప్రభావంతో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, పల్నాడు, కాకినాడ, కృష్ణా తదితర జిల్లాల్లో వర్షాలు పడతాయని తెలిపింది.ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా శ్రీశైలం జలాశయంకి వరద కొనసాగుతోంది. శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి శ్రీశైలంలో 1,11,651 క్యూసెక్కులు చేరుతోంది. శ్రీశైలం నుంచి ఔట్ ఫ్లో 1,40,773 క్యూసెక్కులు. రెండు స్పిల్‌వే గేట్ల ద్వారా 54,130 క్యూసెక్కులు నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 20,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 31,328 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.80 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 203.42 టీఎంసీలుగా కొనసాగుతోంది. వర్షానికి కొట్టుకుపోయిన రోడ్డు: మరోవైపు వర్షానికి రోడ్డు కొట్టుకుపోయి రాకపోకలు నిలిచిపోవడంతో సకాలంలో వైద్యం అందక అల్లూరి జిల్లాలో ఓ గిరిజనుడు మృతి చెందాడు. అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం జర్రెల పంచాయతీ జె.కొత్తూరు గ్రామానికి వెళ్లే మార్గంలో వాగుపై ఉన్న రోడ్డు వర్షానికి కొట్టుకుపోయింది. దీంతో గ్రామం నుంచి బయటకి వెళ్లలేని పరిస్థితి నెలకొంది.

# ముందస్తు చర్యలు చేపట్టాలి

>> రు.సముద్రం అలజడిగా ఉంటుందని, తీరం వెంబడి గంటకు 4060 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం తీరాల్లో అలలు 2.9 నుంచి 3.6 మీటర్ల ఎత్తులో ఎగసిపడే అవకాశం ఉందని చెబుతున్నారు. సోమవారం వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేశారు.వర్షాలు, ఫ్లాష్ ఫ్లడ్ ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రమాద హాట్ స్పాట్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్లకుసూచించారు. ఇరిగేషన్, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ శాఖలతో సమన్వయంతో గండ్లు గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాల న్నారు. ఏపీ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ నుంచి మంత్రి స్వయంగా పరిస్థితిని సమీక్షించారు. ప్రజలు అత్యవసర సహాయం కోసం టోల్ ఫ్రీ 112, 1070, 1800 425 0101 నంబర్లకు కాల్ చేయవచ్చని తెలిపారు.

# మాల్దీవులకు రూ.4850 కోట్ల సాయం

>> 'ఇండియా ఔట్' నినాదంతో రెండు దేశాల మధ్య సంబంధాలు ఒడిదొడుకులకు గురైన నేపథ్యంలో తాజా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. మాల్దీవులు అధ్యక్షుడుగా మహ్మద్ ముయిజ్జు ఎన్నికైన మొదట్లో చైనా అనుకూల విధానాలు అవలంబిస్తూ.. 'ఇండియా ఔట్' నినాదాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మాల్దీవులకు భారత్ అందిస్తున్న సైనిక సాయాన్ని వెనక్కి తీసుకోవాల్సిన పరిస్థితులు తలెత్తాయి. ఈ నేపథ్యంలోనే విడతల వారీగా గత మే నాటికి మాల్దీవుల్లోని భారత్ సైన్యం వెనక్కి వచ్చేసింది. అంతేకాకుండా భారత్‌తో కలిసి నిర్వహిస్తున్న ప్రాజెక్టులను కూడా నిలిపివేయాలని మాల్దీవులు నిర్ణయించింది. ముయిజ్జు 'చైనా ఫస్ట్' విధానాన్ని అనుసరించారు. తర్వాత తన నిర్ణయాల ప్రభావం ముయిజ్జుకు త్వరగానే అర్థమైంది. దాంతో మనతో సంబంధాలు మెరుగుపర్చుకోవడానికి మొగ్గు చూపారు. గత యేడాది మన దేశ పర్యటనకు వచ్చిన ఆయనమోడీని మాల్దీవులకు ఆహ్వానించారు. దీనికి ముందు బ్రిటన్ పర్యటనను విజయవంతంగా ముగించారు. రెండు దేశాల మధ్య గురువారం చరిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఎ) లాంఛనప్రాయంగా కుదిరింది. ఈ ఎఫ్‌టిఎకు అధికారికంగా 'సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం (సెటా)' నామకరణం చేశారు. దీనిపై మోడీ స్పందిస్తూ.. 'భారత్, బ్రిటన్ సంబంధాల్లో ఇదొక చరిత్రాత్మక రోజు. యేళ్ల తరబడి చేసిన శ్రమ ఫలితంగా ఇరు దేశాల మధ్య సెటా కుదిరింది' అని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడిని ఖండించినందుకు బ్రిటన్‌కు మోడీ కృతజ్ఞతలు తెలిపారు. ఉగ్రవాదంపై పోరులో ద్వంద్వ ప్రమాణాలకు తావు లేదని స్పష్టం చేశారు.

# పునర్విభజనపై పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీంకోర్టు

**విజయవాడ,జులై 25,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్,తెలంగాణలో నియోజక వర్గాల పునర్విభజనపై దాఖలైన పిటీషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. 2022లో ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి దాఖలు చేసిన పిటీషన్‌పై జస్టిస్ సూర్యకాంత్,జస్టిస్ కోటేశ్వర్‌సింగ్ ధర్మాసనం తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ పునర్వవస్థీకరణ చట్టం లోని సెక్షన్ 26 ప్రకారం నియోజక వర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని పిటీషనర్ కోరారు. జమ్మూకాశ్మీర్‌లో పునర్విభజన చేసే సమంయలో ఏపీ విభజన చట్టాన్ని పక్కన పెట్టి రాజ్యాంగ విరుద్దంగా వ్యవహరించారని పేర్కొన్నారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ 170(3) అధికరణం ప్రకారం ఏపీ విభజన చట్టంలో సెక్షన్ 26కి పరిమితి ఉందని తెలిపింది.

2028లో మొదటి సనగణన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా చెప్పారని పేర్కొంది. ఇలాంటి వ్యాజ్యాన్ని అనుమతించడం వల్ల ఇతర రాష్ట్రాల్లో కూడ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలన్న వ్యాజ్యాలు వరదల్లా వస్తాయని గేట్లు తెరిచినట్లు అవుతుందని ధర్మాసనం అభిప్రాయపడింది. కేంద్ర పాలిక ప్రాంతాలతో పోల్చినప్పుడు రాష్ట్రాల్లో డీలిమిటేషన్‌కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉంటాయని సర్వోన్నతన్యాయస్థానం వ్యాఖ్యానించింది.జమ్మూకాశ్మీర్‌పై ప్రత్యేక దృష్టి సారించారన్న పిటీషనర్ వాదనను న్యాయస్థానం తిరస్కరించింది. జమ్మూకాశ్మీర్ కోసం జారీ చేసిన నిజెజకవర్గాల పునర్విభజన నోటిఫికేషన్ నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణను మినహాయించడం, ఏకపక్షం,వివిక్ష కాదని స్పష్టం చేస్తూ పురుషోత్తంరెడ్డి పిటీషన్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది.




తైక్వాండో పోటీల్లో పాల్గొంటున్న వారితో క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

# మార్షల్ ఆర్ట్స్ పోటీలతో క్రీడా స్ఫూర్తి

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**విజయవాడ,జూలై25,ప్రభాతవార్తప్రతినిధి:** మార్షల్ ఆర్ట్స్ పోటీలు క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు యువతకు మార్గనిర్దేశం చేస్తాయని క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో నేటి నుండి 27 వరకు 3 రోజుల పాటు జరగనున్న 10వ జాతీయ ఓపెన్ తైక్వాండో ఛాంపియన్షిప్ 2025 పోటీలను రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,తైక్వాండో వంటి పోటీలు క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు యువతకు అనుకూల దిశలో మార్గనిర్దేశం చేస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాభివృద్ధికి అన్ని విధాల మద్దతు ఇస్తుంది" అని తెలిపారు.కృష్ణా జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక పోటీలకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి క్రీడాకారులు హాజరయ్యారు. ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

# మద్యం కేసులో కెపిఎంజి ప్రతినిధులకు సిట్ నోటీసులు

**విజయవాడ,జూలై25,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో ప్రముఖ కన్సల్టెన్సీ సంస్థ కేపీఎంజీ ప్రతినిధులకు సిట్ అధికారులు గురువారం నోటీసులిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో మద్యం ఇండెంట్,ఎకౌంటింగ్,ఆడిటింగ్‌పై సలహాలు,సూచనల కోసం ఏపీఎస్‌బీసీఎల్ కేపీఎంజీని కన్సల్టెన్సీగా నియమించుకుంది. వైసీపీ మద్యం ముఠా ఆదేశాల మేరకు,ముడుపులు చెల్లించిన సరఫరా కంపెనీలు, డిస్టరీలకే అత్యధికంగా మద్యం సరఫరా ఆర్డర్లు ఇచ్చేందుకు వీలుగా నిబంధనలు మార్చేసిని ఏపీఎస్‌బీసీఎల్ అంతా చట్టప్రకారమే చేశామనే భావన కల్పించేందుకు కేపీఎంజీ నివేదికను అడ్డం పెట్టుకుంది. ఆ సంస్థ 2019 చివరోల పలు సిఫార్సులు చేయగా...వాటిల్లో దోపిడీకి అనుకూలంగా ఉన్న మద్యం డిస్టలరీలు,సరఫరాదారులకు పీడీ ఖాతా నుంచి గ్రీన్ ఛానల్‌లో చెల్లించాలన్న సిఫార్సును మాత్రమే ఏపీఎస్‌బీసీఎల అమలు చేసింది. మద్యం కుంభకోణానికి బీజం ఇక్కడే పడింది.2019 నవంబరు 4నకేపీఎంజీ సంస్థ ప్రతినిధి సందీప్ పైడి ఏపీఎస్‌బీసీఎల్‌కు నివేదిక అందచేయగా...2019 డిసెంబరు 8న మరో నివేదిక ఇచ్చినట్లు ఏపీఎస్‌బీసీఎల్ అధికారులు పత్రాన్ని తెరపైకి తెచ్చారు. అందులోని సిఫార్సులు అంతకుముందు ఇచ్చిన నివేదిక లోని వాటికి భిన్నంగా ఉన్నట్లు సిట్ దర్యాప్తులో తేలింది. ఆ రెండో నివేదిక అనుమానాస్పదంగా ఉందని సిట్ వెల్లడించింది. మరోవైపు కేపీఎంజీ నివేదిక లోని సిఫార్సులను పరిశీలించి సూచనలు చేసేందుకు నలుగురు అధికారులతో బేవరేజెస్ కార్పొరేషన్ కమిటీని నియమించింది. ఆ కమిటీ అనుమానాస్పదంగా ఉన్న రెండో నివేదికనే పరిగణనలోకి తీసుకుంది. ఈ నేపథ్యంలో అప్పట్లో అసలు ఏం జరిగింది అనేది తేల్చేందుకు సిట్ అధికారులు...కేపీఎంజీ ప్రతినిధి సందీప్ పైడితో పాటు మరికొందరికి నోటీసులిచ్చినట్లు సమాచారం.

# పార్లమెంట్ సమావేశాలకు సహకరిస్తాం

## స్పీకర్ అఖిలపక్ష సమావేశంలో విపక్ష ఎంపిలు

**న్యూఢిల్లీ,జూలై 25:** బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల ముందు ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితాకు ప్రత్యేక నిశిత సవరణ (సర్) చేపట్టడం, పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి తానే మధ్యవర్తిత్వం వహించానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే ప్రకటించడం వంటి అంశాలు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను కుదిపేస్తున్నాయి. ఆయా అంశాలపై చర్చకు విపక్ష ఇండియా కూటమి ఎంపీలు పట్టుబడుతున్నాయి. వాయిదా తీర్మానాలపై చర్చించాలంటూ డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో సభలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నారు. వారి ఆందోళనలతో గత నాలుగు రోజులుగా సబా కార్యకలాపాలు ముందుకు సాగడం లేదు. ఉభయసభలు ప్రారంభమైన నిమిషాల్లోనే వాయిదా పడుతున్నాయి. దీంతో సభలో నిరసనలకు బ్రేక్ వేసేందుకు లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా శుక్రవారం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రశ్నోత్తరాల సమయంలో అర్థవంతమైన చర్చలు జరిపేందుకు సహకరించాలని ప్రతిపక్ష నాయకులను స్పీకర్ కోరినట్లు తెలిసింది. దీంతో సభా కార్యకలాపాలు సజావుగా సాగేందుకు సహకరిస్తామని ప్రతిపక్ష ఎంపీలు చెప్పినట్లు సమాచారం. దీంతో సోమవారం నుంచి లోక్‌సభ కార్యకలాపాలూ సజావుగా సాగనున్నాయని సమాచారం. జూలై 28 నుంచి ఆపరేషన్ సింధూర్‌పై పార్లమెంట్‌లో చర్చ పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారతీయ సైనిక దళాలు పాకిస్థాన్‌పై ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. పాక్‌లో ఉన్న 9 ఉగ్రస్థావరాలను ఆ ఆపరేషన్ సమయంలో నేలమట్టం చేశారు. అయితే పార్లమెంట్‌లో ఆ అంశంపై చర్చించేందుకు కేంద్రం డేట్ ఫిక్స్ చేసిన విషయం తెలిసిందే. జూలై 28వ తేదీన దీనిపై చర్చ చేపట్టనున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. ఇందు కోసం లోక్‌సభ, రాజ్యసభలో 16 గంటల పాటు చర్చించేందుకు సమయాన్ని కేటాయించింది.

# ఒబిసిల చరిత్రను చెరిపేసిన బిజెపి

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ, జులై 25:** భారత ఉత్పాదక శక్తికి ఒబిసిలు ప్రతీకలని కాంగ్రెస్ ఎంపి, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ అన్నారు. అలాంటి వారికి అన్ని రంగాల్లో వివక్ష ఎదురవుతోందని ఆరోపించారు. ఢిల్లీలో జరిగిన బాగిదారి న్యాయ మహా సమ్మేళనం కార్యక్రమంలో రాహుల్‌గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి, ఆరెస్సెస్‌పై విమర్శలు గుప్పించారు. ఒబిసిల చరిత్రను ఉద్దేశపూర్వకంగా చెరిపేశారని దుయ్యబట్టారు. '2004 నుంచి నేను రాజకీయాల్లో ఉన్నాను. ఈ రెండు దశాబ్దాల కాలం వెనుదిరిగి చూసుకుంటే ఒబిసిల ప్రయోజనాలను కాపాడటం కోసం నేను చేయగలిగినంత చేయలేకపోయాయనని అనిపిస్తోంది. ఆ పొరపాటును ఇప్పుడు సరిదిద్దుకోవాలని అనుకుంటున్నా. సమస్యలు సరిగా అర్థం చేసుకుంటేనే పరిష్కారం సాధించగలం. అందుకోసం చరిత్ర తెలుసుకోవాలి. దేశంలో దళితుల చరిత్రను అంబేద్కర్ అర్థం చేసుకున్నారు. ఒబిసిల చరిత్ర ఎక్కడుంది. బిజెపి, ఆరెస్సెస్ ఉద్దేశపూర్వకంగా ఆ చరిత్రను చెరిపేశాయి' అని రాహుల్‌గాంధీ మండిపడ్డారు. 'ఒబిసిలు ఉత్పాదకశక్తికి ప్రతీకలు. కానీ వారి శ్రమకు తగిన ఫలితాలను అందుకోలేకపోతున్నారు. అన్ని రంగాల్లో వివక్ష ఎదుర్కొంటున్నారు. కార్పొరేట్ ఇండియాలో ఒబిసిలు ఎక్కడున్నారు? మీడియా రంగంలో వారికి స్థానం ఎక్కడుంది? కుల గణన కూడా ఎప్పుడో చేయాల్సింది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మేం తప్పకుండా కులగణన పూర్తి చేస్తాం అని కాంగ్రెస్ ఎంపి తెలిపారు. ఈ సందర్భంగా భాషా వివాదంపైనా రాహుల్ స్పందించారు. 'అభివృద్ధిలో విద్యే ప్రాధాన్యం. ఇంగ్లిష్ నేర్చుకుంటే అవకాశాలు రెట్టింపు అవుతాయి. బిజెపి నేతలు మాత్రం ఇంగ్లీష్‌ను వ్యతిరేకిస్తున్నారు. ప్రాంతీయ భాషలూ ముఖ్యమే. దీనితో పాటు ఆంగ్ల ప్రాధాన్యాన్ని అర్థం చేసుకోవాలి' అని రాహుల్ వ్యాఖ్యానించారు.

## వారం - వర్జ్యం

26-07-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
విదియ రా.10.46
ఆశ్లేష ప.3.57
వర్జ్యం : తె.4.12-5.50
దు.తె.5.47-7.27
శుభసమయం : సా.6.45-7.15
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** జీవిత భాగస్వామి నుండి ఆస్తి, వస్తులాభాలు పొందుతారు. అతిథుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**వృషభం :** ఆర్థిక పరిస్థితి సంతృప్తి కరంగా ఉండును. ఇంటా బయటా ప్రోత్సాహ కరంగా వుండును.

**మిథునం:** ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా వుండటం మంచిది.

**కర్కాటకం :** ప్రత్యర్థులు మిత్రులుగా మారి సాయం అందిస్తారు. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి సన్మానాలు పొందుతారు.

**సింహం:** ఉద్యోగాలలో నూతన అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి.

**కన్య :** కొత్త పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. సోదరుల నుండి విలువైన సమాచారం అందుతుంది.

**తుల :** అనుకోని అవకాశాలు పొందుతారు. సంతానం నాకు అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. వస్తులాభం.

**వృశ్చికం:** రాజకీయ, పారిశ్రామిక, కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు వుంటాయి. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**ధనుస్సు:** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. షేర్లు, భూములు క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**మకరం:** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. దీర్ఘకాలిక రుణాలు తీరి ఊరట చెందుతారు. ప్రయాణాలు.

**కుంభం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. కష్టానికి తగిన ఫలితం దక్కుతుంది.

**మీనం :** ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. అకారణంగా వివాదాలు ఏర్పడవచ్చు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రాష్ట్రంలోని 9,098 ఆలయాలు రూ.772 కోట్లతో పునర్నిర్మాణం: మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**శ్రీకాకుళం, జూలై, 25 (ప్రభాతవార్త ప్రతినిధి) :** రాష్ట్రంలో ఆలయాల పుణర్నిర్మాణం చేపడుతున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి వెల్లడించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనడానికి జిల్లాకు వచ్చిన ఆయన ముందుగా అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని, శ్రీకూర్మంలో ఉన్న శ్రీకూర్మనాథ స్వామి వారిని దర్శించి అనంతరం వేదపండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క సంవత్సరంలోనే రాష్ట్రంలోని 9,098 ఆలయాలకు రూ.772 కోట్లతో పునర్నిర్మాణం చేయనున్నట్లు చెప్పారు. 5,523 ఆలయాల్లో ధూప దీప నైవేద్యాలకు పది వేల రూపాయలు చొప్పున ఇస్తున్నట్లు తెలిపారు. ఇందుకు రూ.66.27 కోట్లు ఖర్చు అవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.శ్రీకాకుళం జిల్లాతో పాటు నియోజక వర్గంలో ధూప దీప నైవేద్యాల కోసం కొత్తగా ఐదు ఇచ్చినట్లు చెప్పారు. పునర్నిర్మాణం కింద మూడు ఆలయాలు ఉన్నాయని, వీటికి 5 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు ప్రతిపాదనలు రూపొందించామని పేర్కొన్నారు. ఆధ్యాత్మికంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. జిల్లాలో పునర్నిర్మాణానికి ఇప్పటికే కోటి 96 లక్షలు ఇచ్చి ప్రారంభినట్లు చెప్పారు. 20 కొత్త పనులకు రూ.12.75 కోట్లు మంజూరు చేయడమైనదని, ధూప దీప నైవేద్యాలకు 157 ఆలయాల్లో 10 వేలు చొప్పున ఇస్తామని తెలిపారు.

శ్రీకాకుళం నియోజకవర్గం లో వృద్దాప్య ఫించన్లు 16వేల 151, వితంతు, వికలాంగ, చేనేత, మత్స్య కార, గీత కార్మికులు, అభయ హస్తం, ఒంటరి మహిళా, తదితరమైనవి కలిపి 33,703 పంపిణీ చేసినట్లు వివరించారు. శ్రీ సూర్యనారాయణ స్వామి వారి ఆలయంలో కొన్ని పుణర్నిర్మాణ పనులు చేయాల్సి ఉందన్నారు. ముఖ్యమంత్రి వచ్చినపుడు పుష్కరిణి ఖాళీ చేయించి భక్తులకు వెసులుబాటు కల్పించాలనే ఆదేశాల మేరకు పుష్కరిణిని ఖాళీ చేసినట్లు చెప్పారు.

శ్రీకూర్మం ఆలయం విషయమై ఆర్కిలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరక్టర్‌తో పునర్నిర్మాణంపై మాట్లాడామని, వారం పది రోజుల్లో వచ్చి పరిశీలిస్తామని చెప్పినట్లు చెప్పారు. అరసవల్లి, శ్రీకూర్మనాధుని ఆలయాలను భావితరాలకు అందించేందుకు ఇప్పటికే తగు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.

అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానం పండుగను రాష్ట్ర పండుగగా ఇప్పటికే నిర్వహించడమైనదని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించడం ఈ యేడాది ప్రారంభమైనదన్నారు.

రెండు ఆలయాల పుణర్నిర్మాణం విషయమై జిల్లాలో ఉన్న కేంద్ర, రాష్ట్ర మంత్రులతో చర్చించి తగు చర్యలు చేపడతామన్నారు.



## మిసైల్‌ను విజయవంతంగా ప్రయోగించడంపై సిఎం చంద్రబాబు హర్షం

**విజయవాడ,జూలై25,ప్రభాతవార్తప్రతినిధి:** కర్నూలులోని టెస్టింగ్ రేంజ్‌లో డీఆర్‌డీఓ డ్రోన్ ద్వారా మిసైల్‌ను విజయవంతంగా ప్రయోగించడంపై ఏపీ సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. మన దేశ రక్షణ పర్యావరణ వ్యవస్థ వృద్ధికి దోహదపడటం ఆంధ్రప్రదేశ్ కు గర్వంగా ఉందని చంద్రబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు నేషనల్ ఓపెన్ ఏరియా రేంజ్ (ఎన్‌ఓఏఆర్)లో వివవిలాంచ్డ్ ప్రెసిషన్ గైడెడ్ క్షిపణి (యుఎల్‌పిజీఎమ్- వి3 ) పరీక్ష విజయవంతం చేసిన శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలకు అభినందనలు తెలిపారు. మన దేశ రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని చంద్రబాబు అభివర్ణించారు. గేలిశిబిలీజు3 విజయం ఆత్మనిర్భర్ భారత్ నిజమైన స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని చంద్రబాబు అన్నారు. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేసిన ట్వీట్ కు ప్రతిస్పందనగా చంద్రబాబు ఈ సందేశమిచ్చారు. భారత రక్షణ రంగ పరిశోధన సంస్థ (డీఆర్‌డీఓ) మరో విజయాన్ని అందుకుంది. డ్రోన్ ద్వారా ప్రిసిషన్ గైడెడ్ మిసైల్‌వీ3ని (యూఎల్‌పీజీఎమ్) విజయవంతంగా ప్రయోగించింది. కర్నూల్‌లోని నేషనల్ ఓపెన్ ఏరియా రేంజ్‌లో ఈ ప్రయోగాన్ని నిర్వహించారు. ఈ ప్రయోగంలో డీఆర్‌డీఓతో పాటు రక్షణ రంగానికి చెందిన పలు సంస్థలు పాల్గొన్నాయి.

# తిరుమల సమాచారం

## శ్రావణమాసం అష్టలక్ష్మీవైభోగవ్రతం



**తిరుపతి,జూలై 25ప్రభాతవార్తప్రతినిధి:** సిరులొసంగే మహాలక్ష్మీదేవిని వేడు కుంటూ శ్రావణ మాసం తొలి శుక్రవారం టిటిడి, హిందూ ధర్మ ప్రచారపరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతిలో అష్టలక్ష్మీవైభోగవ్రతం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 8గంటలకు ప్రారంభమైన ఈ వ్రతంలో 600మంది మహిళలు పాల్గొన్నారు. సత్యనారాయణస్వామి ఆధ్వర్యంలో జరిపించిన వైభోగవ్రతంలో విశ్వహిందూపరిషత్ రాష్ట్రఉపాధ్యక్షురాలు మురళమ్మ, వసుందర, ప్రసన్నలక్ష్మి, గీతాంజలి,చంద్రమౌళి ,రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాధరెడ్డి, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, కస్పా పద్మనాభం,వాసు,మురళి పాల్గొని ఎంతో వేడుకగా వేదమంత్రాల నడుమ ఈ వ్రతం నిర్వహిం పజేశారు. మహిళలకు పసుపుదారాలు, గాజులు,పూలు,కుంకుమ ప్రసాదం వితరణ చేశారు.

## 28న టిటిడి సద్గమయ

**తిరుమల,జూలై 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం,హిందూ ధర్మప్రచారపరిషత్ సంయుక్తంగా 28వతేదీ సోమవారం టిటిడి పాఠశాలల్లో సద్గమయ కార్యక్రమం చేపడుతున్నారు. టిటిడి పాఠశాలల్లోని విద్యార్థులకు మానవీయ,నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ ఇచ్చేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది. తిరుపతిలోని ఎస్‌జిఎస్ ఉన్నతపాఠశాల,ఎస్వీ ఉన్నతపాఠశాల, కోదండరామస్వామి ఉన్నతపాఠశాల, ఎస్వీ ఓరియంటల్ ఉన్నతపాఠశాల, పద్మావతి బాలికల ఉన్నతపాఠశాల, ఎస్‌కెఎస్ ఉన్నతపాఠశాల, తిరుమలలోని ఎస్వీ ఉన్నతపాఠశాలలో 8,9,10తరగతుల విద్యార్థులకు ఎంపికచేయబడిన శిక్షకులచే శిక్షణ ఇవ్వనున్నారు. రోజుకు గంటసమయం నాలుగురోజులపాటు సద్గమయ శిక్షణ ఉంటుంది.

## టిటిడి ట్రస్ట్‌లకు ఇద్దరు దాతలు రూ.20లక్షలు విరాళం



**తిరుమల,జూలై 25ప్రభాత వార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లు, పథకాలకు భక్తులైన దాతలు తమవంతుగా విరాళాలందించి అవసరమైన వారికి సేవలందించేందుకు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా తిరుమలకు వచ్చిన భక్తులు ఆకలిఅనేది తెలియకుండా రుచిగా శుచిగా అన్నప్రసాదాలు అందిస్తున్న ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు తిరుపతికి చెందిన ఎల్‌వి లాజిస్టిక్స్‌ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఛైర్మన్ పిసి రాయల్ గురువారం 10లక్షలు చెక్కును. అలాగే బెంగుళూరుకు చెందిన సుకు మార్ బాలాజీ ఆరోగ్యవరప్రసాదిని ట్రస్ట్‌కు 10లక్షలు రూపాయలు చెక్కులను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అంద జేశారు. పిసిరా యల్ తన పుట్టిన రోజు సందర్భరగా ఈ వి ం ా ళ ా ని ్న అందించారు.

## తిరుపతి-షిర్డీ మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జూలై 25,ప్రభాతవార్త** యాత్రికుల సౌకర్యార్థం ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన తిరుపతి-షిర్డీ-తిరుపతి మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపారు. తిరుపతి నుంచి సాయినగర్ షిర్డీ వెళ్లే నెంబర్ 07637ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఆగస్టు 3నుంచి సెప్టెంబరు 28వరకు ప్రతి ఆదివారం తెల్లవారుజామున 4గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి సోమవారం ఉదయం 10.45గంటలకు సాయినగర్ షిర్డీ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సాయినగర్ షిర్డీ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07638ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఆగస్టు 4నుంచి సెప్టెంబరు 29వరకు ప్రతి సోమవారం సాయంత్రం 7.35గంటలకు సాయినగర్ షిర్డీ నుంచి బయలుదేరి మంగళవారం అర్ధరాత్రి 1.30(బుధవారం తెల్లవారుజామున) తిరుపతి చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో రేణిగుంట,గూడూరు,నెల్లూరు,ఒంగోలు,చీరాల, తెనాలి,గుంటూరు,సత్తెనపల్లి,పిడుగురాళ్ల,నడికూడి, మిర్యాలగూడ, నల్గొండ,సికింద్రాబాద్, లింగంపల్లి,వికారాబాద్,జహీరాబాద్,బీదర్,భల్కీ ,ఉద్గీర్,లాతూర్,పర్లీ,గంగాఖేర్,పర్బని,సేలు,జాల్నా,ఔరంగాబాద్,నాగర్‌సోల్,మన్మాడ్,కోపర్‌గావ్ స్టేషన్లలో నిలుస్తాయి.

## ప్రజల తలరాతలను మార్చే నాయకుడు చంద్రబాబు

**- తిరుపతి సుపరిపాలనలో మంత్రి నిమ్మల**



**తిరుపతి,జూలై 25ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రజల తలరాతలు మార్చే నాయకుడు ,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని రాష్ట్రమంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. అయితే ప్రాణాలు తీసే వ్యక్తి జగన్‌అని ఆయన విమర్శించారు. నాయకుడు అంటే అన్ని విధాలుగా ఆదుకుని ప్రజలకు కష్టమొచ్చినా రక్షించేలా ఉండాలిగానీ జగన్‌లో ఇబ్బందులు పెట్టి చంపే విధంగా ఉండకూడదని ఆయన ఘాటుగా స్పందించారు. రాష్ట్రంలో నేడు ఏ నియోజకవర్గం, ఏ పట్టణం, గ్రామానికి వెళ్ళి ఏ గడపతొక్కినా ప్రజలు పరిపాలన బాగుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో తిరుపతి నియోజకవర్గంలో శుక్రవారం ఉదయం ఇన్‌ఛార్జి ఎం.సుగుణమ్మతో కలసి మంత్రి రామానాయుడు చింతలచేను వద్ద పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజలతో మమేకమై వారినుండి సమస్యలు తెలుసుకున్నారు. ఈ రాష్ట్రప్రభుత్వం నుండి ఏమి ఆశిస్తున్నారు, ఎంతవరకు లబ్ధిపొందారు, మంచి జరిగిందని సమాధానాలు రాబట్టారు. ప్రజలందరూ అనేక పథకాలతో లబ్ధిపొంది ఆనందంగా ఉన్నామని తెలిపారు. గత ఐదు సంవత్సరాల వైసిపిపాలన అంతా కష్టలు,కేసులు ,వేధింపులతో జరిగిపోయిందన్నారు. మాకు ఆనందం కలిగితే నవ్వుకోలేని పరిస్థితి, కష్టం వస్తే కన్నీళ్ళు పెట్టుకోవడానికి కూడా అనుమతి తీసుకోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. అటువంటి పాలననుండి విముక్తి కలిగిందన్నారు. అనేక పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు వెళ్ళిపోయాయన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఫెన్షన్లు, ఇళ్ళుపట్టాలు, ఉపాధి అవకాశాలు, మహిళలకు ఇచ్చిన హామీలు అన్నీ నెరవేర్చుతున్నామన్నారు.

ఏడాదిలో సుపరిపాలన ప్రభుత్వం చేసిన మంచిపనులను ఆయన ఇంటింటికి ప్రజలకు వివరించారు. ప్రజలందరూ కూడా సంవత్సరం పాలనపై ఆశీర్వాదాలందిస్తున్నారన్నారు. తిరుపతికి కూడా పరిశ్రమలు వస్తున్నాయన్నారు.నరసింహయాదవ్, పుష్పావతియాదవ్, సూరాసుధాకర్‌రెడ్డి, శ్రీధర్‌వర్మ, ఆర్‌సి మునికృష్ణ, విజయకుమార్, వట్టికుంట చిన్నబాబు, కంకణాల రజినీకాంత్‌నాయుడు, మన్నెం శ్రీనివాసులు, బుల్లెట్‌రమణ, దంపూరి భాస్కర్‌యాదవ్, సదాశివం, ఊకా విజయకుమార్ బివి కీర్తి ,పాతకం వెంకటేశ్, హేమంత్‌రాయల్, పాల్గొన్నారు.

## రాష్ట్ర పర్యాటకానికి ప్రతిష్టాత్మక ఎమర్జింగ్ కోస్టల్ అండ్ హెరిటేజ్ అవార్డు

**విజయవాడ,జూలై25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ పర్యాటకాన్ని ప్రతిష్టాత్మక ఎమర్జింగ్ కోస్టల్ అండ్ హెరిటేజ్ అవార్డు వరించిందని ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట తెలిపారు. ఏడాది కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక రంగంలో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన వినూత్న విధానాలు, కొత్త పాలసీలు, విప్లవాత్మక సంస్కరణలు ఈ అవార్డును సాధించి పెట్టాయని వివరించారు. ఈ అవార్డు రావడం రాష్ట్ర పర్యాటక రంగ ప్రతిష్టను మరింత పెంచిందన్నారు. 10వ ఇంటర్నేషనల్ టూరిజం కాన్ క్లేవ్ అండ్ ట్రావెల్ అవార్డ్ (ఐటీసీటీఏ) ఈ పురస్కారాన్ని ప్రకటించిందని, జులై 26న న్యూఢిల్లీలోని లె మెరిడియన్ లో సాయంత్రం 7 గంటలకు ఈ అవార్డు అందించనున్నట్లు ఐసీఎం గ్రూప్ ఎండీ, ఛైర్మన్ అజయ్ గుప్తా మరియు ఐటీసీటీఏ జ్యూరీ సభ్యులు తెలిపారని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆమ్రపాలి కాట ప్రకటనలో పేర్కొన్నారు. పర్యాటక పరిశ్రమ అభివృద్ధికి చేస్తున్న కృషికి నిదర్శనంగా అవార్డు రావడం సంతోషంగా ఉందని ఆమ్రపాలి అన్నారు. ఢిల్లీలో అవార్డు అందుకోవడానికి తాను వెళ్లనున్నట్లు తెలిపారు. ఈ అవార్డు ఇచ్చిన ప్రోత్సాహంతో రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధిని మరింత అభివృద్ధి చేసి పర్యాటకాంధ్రప్రదేశ్ కు బాటలు వేస్తామన్నారు. ఈ సందర్భంగా పర్యాటక రంగ అభివృద్ధికి పెద్దపీట వేసి అభివృద్ధిలో భాగస్వామ్యులైన రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబునాయుడుకు, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కు, ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీకి, ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్ కు, పర్యాటక శాఖ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు చెబుతూ వారి కృషిని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాటకు ఐటీసీటీఏ సంస్థ శుభాకాంక్షలు తెలిపింది.

## పదవులకోసం కాదు ప్రజలకోసం పోరాడే వ్యక్తి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

**నెల్లూరు రూరల్, జూలై 25, ప్రభాతవార్త :** రాష్ట్రంలోనే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మొట్టమొదటిగా పూర్తిచేసిన నియోజకవర్గం నెల్లూరు రూరల్ నియోజకవర్గం నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, యువ నాయకుడు నారా లోకేష్‌కి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అంటే చాలా ఇష్టం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్, ఐపిఆర్ శాఖా మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 17వ డివిజన్, వడ్డిపాలెంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం, 85 లక్షల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్, ఐ పి.ఆర్. శాఖా మంత్రి కొలుసు పార్థసారధి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్‌లు శంకుస్థాపన చేసారు.

# టైమ్‌స్లాట్ టోకెన్ భక్తులకు గదులు ఇవ్వరు!

**- రూ.300 ఆన్‌లైన్ టిక్కెట్‌ల వారికీ ఇదే సమస్య**

**తిరుమల,జూలై 25ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు ...ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు పలు రకాల దర్శన టిక్కెట్లు,టోకెన్లతో వస్తున్న భక్తులకు పూర్తిగా గదులు ఇవ్వడం నిలుపుదలచేశారు. ఆయా భక్తులు సమయానికి కొండకు చేరుకుని వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ క్యూలైన్లలో వెళ్ళి దేవదేవుడ్ని దర్శనం చేసుకోవాలని టిటిడి అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుతం తిరుపతిలో శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్ సముదాయాల్లో ఆఫ్‌లైన్‌లో జారీచేస్తున్న ఉచిత సర్వదర్శనమ్ టైమ్‌స్లాట్ టోకెన్లు పొందిన భక్తులు ముందుగానే తిరుమలకు చేరుకుని సిఫార్సులేఖలపై గదులు పొందేవారు. ఇలా వస్తున్న వారి సంఖ్య పెరగడంతో గదుల కొరత తీవ్రంగా ఉంది. అంతేగాక ఈ టైమ్‌స్లాట్ భక్తులు టోకెన్‌పై నిర్ధేశించిన రోజు ఆ సమయానికి మాత్రమే కొండకు చేరుకోవాలి. టైమ్‌స్లాట్ టోకెన్ భక్తులకు తిరుమలలో సిఫార్సులేఖలపై గదులు కేటాయింపు పూర్తిగా రద్దుచేశారు. ఇక ఆన్‌లైన్‌లో 300 రూపాయలు టిక్కెట్లు (మూడునెలల ముందుగానే)బుక్‌చేసుకుని తిరుమలకు చేరుకునే భక్తులకు కూడా ప్రత్యేకంగా గదులు కేటాయించరు. ఈ విధానాన్ని టిటిడి పూర్తిగా రద్దుచేసింది. సుదూర ప్రాంతాల భక్తులకు మాత్రమో సిఫార్సులపై గదులు ఇచ్చేందుకు వసతికల్పన విభాగం సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేశారు. ఆఫ్‌లైన్‌లో రోజువారీగా 20వేల వరకు టైమ్‌స్లాట్ టోకెన్లు జారీఅవుతున్నాయి. ఆన్‌లైన్‌లో 300 రూపాయలు టిక్కెట్లు 25వేల వరకు విడుదల చేసినా ఈ ఆన్‌లైన్ భక్తులు అధికంగా తమిళనాడు, కర్నాటక,తెలుగురాష్ట్రాల నుండి ఆయారోజుల్లో తిరుమలకు చేరుకుని నేరుగా ఇష్టదైవమ్ దర్శనం చేసుకుని తిరుగుప్రయాణమవుతూన్నారు. వీలైనంత వరకు దర్శన టిక్కెట్లు, టోకెన్లు కలిగిన భక్తులు తిరుపతిలోనూ వసతి పొంది దర్శన సమయానికి రెండు గంటల ముందు తిరుమలకు చేరుకోవాలని టిటిడి సూచన. తిరుమలలో ప్రస్తుతం 7.200వరకు గదులు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో 2వేల వరకు గదులు ఆన్‌లైన్‌లోనే కేటాయిస్తారు. మిగిలిన గదుల్లో సామాన్యభక్తులకు 1,500వరకు గదులు కేటాయింపు జరుగుతుంది. ఇక పద్మావతి విచారణ కార్యాలయం పరిధిలో అతిదిగృహాలు. విశ్రాంతి గృహాలను రాజ్యాంగపరిధిలోని న్యాయమూర్తులు, మంత్రులు,ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సిలు, బ్యూరోక్రాట్స్ అధికారులు ఇలా సిఫార్సులేఖలపై గదులు కేటాయింపు జరుగుతుంది. ఎంబిసి ప్రాంతంలో టిటిడి ఉద్యోగులు,వారి సిఫార్సులేఖలు, బోర్డు సభ్యుల సిఫార్సులేఖలకు గదులు కేటాయింపు జరుగుతుంది. ఇప్పటికే తిరుమలలో ఉన్న గదులు కేటాయింపులో సిఫార్సులేఖల తలనోప్పులు టిటిడి అధికారులకు భారంగా మారింది. ఈ నేపథ్యంలో ఆఫ్‌లైన్‌లో జారీచేస్తున్న ఎస్‌ఎస్‌డి టైమ్‌స్లాట్ భక్తులకు పూర్తిగా గదులు కేటాయించడానికి లేదు. 10,500 రూపాయలు దర్శన టిక్కెట్ కొనుగోలుచేస్తున్న శ్రీవాణి భక్తులకు కూడా తప్పనిసరి పరిస్థితుల్లో 100రూపాయలు, వెయ్యిరూపాయలు అద్దె గదులను కేటాయిస్తున్నారు.

# స్కూలు నుండి చెప్పాపెట్టకుండా వెళ్లిపోయిన నలుగురు విద్యార్థులు

**- తిరుమలలో పిల్లల ఆచూకీ కనుగొన్న పోలీసులు**



**అనంతపురం, జూలై 25, (ప్రభాతవార్త బ్యూరో)** స్థానిక ఒకటవ రోడ్ లోని పొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో చదివే నలుగురు విద్యార్థులు పారిపోయి మళ్లీ తిరుమలలో పోలీసులు దొరకడంతో సస్పెన్స్ వీడింది. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులు ఊపిరి పీల్చుకుంటున్నారు. బాగా చదువుకోవాలని టీచర్లు చెప్పడంతో పారిపోయి తిరుమలలో ఉన్న నలుగురు విద్యార్థులను శుక్రవారం అనంతపురం మూడవ పట్టణ పోలీసులు పట్టుకొని అనంతపురం తీసుకొస్తున్నారు.. పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వాని పట్టుకోవడంతో అందరిలో ఆందోళన విడింది..కూడేరు, నార్పల, గార్లదిన్నె, గోరంట్ల మండలాలకు చెందిన నలుగురు విద్యార్థులు స్థానిక ఒకటో రోడ్డులోని పొట్టిశ్రీరాములు పాఠశాలలో 8, 9, 10 తరగతులు చదువుతూ మూడవ రోడ్డులోని బి.సి హాస్టల్ లో ఉంటున్నారు.బాగా చదువుకోవాలని లేదంటే చర్యలు తీసుకుంటామని స్కూలు టీచర్లు సూచించడంతో నలుగురు ఏకమై గురువారం సాయంత్రం చెప్పాపెట్టకుండా స్కూలు నుండి వెళ్లిపోయారు.

ఆ నలుగురు పిల్లల మిస్సింగ్ పై అనంతపురం మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ లో మూడవ పట్టణ సి.ఐ శాంతిలాల్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తును వేగవంతం చేశారు. ఇందులో భాగంగా రంగంలోకి రెండు ప్రత్యేక బృందాలను పంపి బెంగుళూరు, తిరుపతి నగరాలలో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. టెక్నాలజీ సహాయంతో తిరుమలలో ఉన్నట్లు గుర్తించి అక్కడి పోలీసుల సహకారంతో సదరు నలుగురు విద్యార్థులను మూడవ పట్టణ పోలీసులు సురక్షితంగా హ్యాండోవర్ చేసుకుని అనంతపురం తీసుకొస్తున్నారు.

## ఐఎఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి హైకోర్టులో చుక్కెదురు ఓఎంసి కేసులో రివిజన్ పిటిషన్ డిస్మిస్

**హైదరాబాద్, జూలై 25, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపిలో సంచలనం రేపిన ఓబుళాపురం మైనింగ్ కేసులో ఎపికి చెందిన సీనియర్ ఐఎఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురయ్యింది. ఓబుళాపురం గనుల కేసులో నిందితుల జాబితా నుంచి తన పేరును తొలగించాలని ఆమె దాఖ లు చేసిన రివిజన్ పిటిషన్‌ను హైకోర్టు శుక్రవారం నాడు డిస్మిస్ చేసింది. ఈ కేసులో ఆమె పేరును నిందితుల జాబితాలో వుండాల్సిందేనని సిబి ఐ దాఖలు చేసిన పిటిషన్‌తో హైకోర్టు ఏకీభవించింది. దీంతో ఓబుళాపురం మైనింగ్ కేసులో ఆమె కోర్టు విచారణను చవిచూడాల్సి వుంటుందని ప బ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ కపాడియా మీడియాకు తెలిపారు. ఉమ్మడి ఎపి హయాంలో ఓఎంసి కేసుగా పేరొందిన ఓబుళాపురం గనుల అక్రమ తవ్వకాలకు సంబంధించి అప్పట్లో గనుల శాఖ కార్యదర్శిగా వు న్న సీనియర్ ఐఎఎస్ అధికారిణి శ్రీలక్ష్మిపై సిబిఐ కేసు నమోదు చేయడం తెలిసిందే. ఈ కేసులో ఓఎంసి ఎండిగా వున్న గాలి జనార్ధన్ రెడ్డితో పా టు ఆయన సోదరుడు శ్రీనివాస్ రెడ్డి నాటి గనుల శాఖ డైరక్టర్ రాజగోపాల్ సహా మరికొందరిని దోషులుగా సిబిఐ కోర్టు రెండు నెలల క్రితం తీర్పు చెప్పడం విదితమే. ఈ కేసుకు సంబంధించి 2011లో గాలి జనార్ధన్ రెడ్డి సహా నిందితులందరు రెండేళ్లకు పైగా చంచల్‌గూడ జైల్లో రిమాండులో వుండగా వీరితో పాటు శ్రీలక్ష్మి కూడా ఏడాది పాటు జైలు జీవితం గడిపారు. ఈ కేసులో ఆమె బెయిలుపై వున్నారు. అయితే ఓఎంసి కేసులో శ్రీ లక్ష్మిని నిందితుల జాబితా నుంచి తొలగిస్తూ సర్కారు ఆదేశాలు జారీ చేయగా దీనిని సిబిఐ తప్పుపట్టింది. ఇదే సమయంలో శ్రీలక్ష్మి కూడా తన పే రును ఓఎంసి నిందితుల జాబితా నుంచి తొలగించాలని హైకోర్టును కోరారు. ఆమె పేరును తొలగించేందుకు వీల్లేదని హైకోర్టులో సిబిఐ ప్రత్యేకంగా పిటిషన్ దాఖలు చేసింది. శ్రీలక్ష్మి దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌పై శుక్రవారం ఉదయం హైకోర్టులో విచారణ జరిగింది. శ్రీలక్ష్మి దాఖలు చేసిన రి విజన్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఈ విషయంలో సిబిఐ వాదనలతో ధర్మాసనం ఏకీభవించింది. ఈ కేసులో శ్రీలక్ష్మి అక్రమాలకు పాల్పడ్డార నడానికి పక్కా ఆధారాలు వున్నాయని హైకోర్టు అభిప్రాయపడింది. ఇదే కేసులో నాటి గనుల శాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డితో పాటు ఐఎఎస్ అ ధికారి కృపానందంలకు ఊరట కలిగించినట్లు తనకు మినహాయింపు ఇవ్వాలని శ్రీలక్ష్మి కోరడం సరికాదని హైకోర్టు ధర్మాసనం పేర్కొంది. ఈ కేసు లో సిబిఐ తరపున ప బ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ కపాడియా తన వాదనలు వినిపించారు.

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.17/VMC/CDB/2025-26, Dt.25-07-2025
Roads, Drain, Culvert, Water supply, Lights, repairs
(Total 137 works)-Est. Amount Rs.2811.82 Lakhs
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without aasigning any reasons there of
Further details and any corrigendum can be seen@ www.tender. apeprocurement.gov.in.
S/d-
For COMMISSIONER

దక్షిణ మధ్య రైల్వే
Follow us on X@SCRailwayindia మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.
నం. GNT/C.79/కేటరింగ్/ఇ-వేలం/9/2025
తేది: 25.07.2025
PUB/0907
ఇ-వేలం లీజింగ్ ద్వారా కమర్షియల్ ఎర్నింగ్ కాంట్రాక్ట్‌లు ఇవ్వటానికి గుంటూరు డివిజన్ యొక్క కంబైన్డ్ నెలవారీ కేటలాగ్
భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే, గుంటూరు డివిజన్ గుంటూరు వారు IREPS వెబ్ పోర్టల్ యొక్క ఇ-వేలం లీజింగ్ పద్ధతి ద్వారా ఇ-బిడ్స్ కోరుతున్నారు. కేటరింగ్ యొక్క వివరాలు, వివిధ రకాల స్టాటిక్ సర్వీస్ మరియు కమర్షియల్ పబ్లిసిటీ కేటలాగ్‌లు ఈ క్రింది విధంగా.

కేటరింగ్ స్టాల్స్ ఇ-వేలం 11.08.2025న

| క్ర. సం | కాంట్రాక్ట్ రకం | స్టేషన్/ కేటగిరీ/ లొకేషన్ | కాంట్రాక్ట్ కాలపరిమితి | బయానా విలువ | వేలం ప్రారంభించు తేదీ, సమయం |
|---|---|---|---|---|---|
| 1 | జ్యూస్ బార్ | సత్తెనపల్లి-D (PF No.1) | 5 సంవత్సరాలు | బిడ్ విలువ యొక్క 10% | 11.00 గం.లు 11.08.2025 |
| 2 | జ్యూస్ బార్ | నడికుడి-D (PF No.1) | 5 సంవత్సరాలు | బిడ్ విలువ యొక్క 10% | 11.00 గం.లు 11.08.2025 |
| 3 | టీ స్టాల్ | మాచెర్ల-D (PF No.1) | 5 సంవత్సరాలు | బిడ్ విలువ యొక్క 10% | 11.00 గం.లు 11.08.2025 |
| 4 | టీ స్టాల్ | రేపల్లె-D (PF No.1) | 5 సంవత్సరాలు | బిడ్ విలువ యొక్క 10% | 11.00 గం.లు 11.08.2025 |
| 5 | టీ స్టాల్ | దొనకొండ-D (PF No.1) | 5 సంవత్సరాలు | బిడ్ విలువ యొక్క 10% | 11.00 గం.లు 11.08.2025 |
| 6 | టీ స్టాల్ | దొనకొండ-D (PF No.2 & 3) | 5 సంవత్సరాలు | బిడ్ విలువ యొక్క 10% | 11.00 గం.లు 11.08.2025 |
| 7 | టీ స్టాల్ | నల్గొండ-B (PF No.2) | 5 సంవత్సరాలు | బిడ్ విలువ యొక్క 10% | 11.00 గం.లు 11.08.2025 |
| 8 | టీ స్టాల్ | వినుకొండ-D (PF No.1) | 5 సంవత్సరాలు | బిడ్ విలువ యొక్క 10% | 11.00 గం.లు 11.08.2025 |

వివిధ రకాల స్టాటిక్ సర్వీస్‌లు ఇ-వేలం 12.08.2025న

| క్ర. సం | కాంట్రాక్ట్ రకం | స్టేషన్/ లొకేషన్/ రేక్ లింక్ | కాంట్రాక్ట్ కాలపరిమితి | బయానా ₹ | వేలం ప్రారంభించు తేదీ & సమయం |
|---|---|---|---|---|---|
| 1 | గుంటూరు డివిజన్‌లో రైల్వేస్టేషన్‌ల వద్ద ప్రధానమంత్రి భారతీయ జనఔషధి కేంద్రాల నిర్వహణ | నల్గొండ | 3 సంవత్సరాలు | 50,000 | 11.00 గం.లు 12.08.2025 |
| 2 | మసాజ్ చైర్‌లు మరియు ఫుట్ మసాజ్ చేసేవారిని నెలకొల్పుట | గుంటూరు | 3 సంవత్సరాలు | బిడ్ విలువ యొక్క 10% | |

కమర్షియల్ పబ్లిసిటీ ఇ-వేలం 12.08.2025న

| క్ర. సం | కాంట్రాక్ట్ రకం | స్టేషన్/ లొకేషన్/ రేక్ లింక్ | ఆఫర్ చేసిన ఏరియా | కాంట్రాక్ట్ కాలపరిమితి | బయానా | వేలం ప్రారంభించు తేదీ & సమయం |
|---|---|---|---|---|---|---|
| 1 | గుర్తింపబడిన OOH లొకేషన్స్ వద్ద హోర్డింగ్‌లు మరియు లాలీపప్ బోర్డ్‌లు ద్వారా ప్రకటన | మార్కాపూర్ రోడ్‌లో స్టేషన్‌ల వద్ద-నంద్యాల సెక్షన్ | 4050 చ.అ. | 5 సంవత్సరాలు | బిడ్ విలువ యొక్క 110% | 11.00 గం.లు 12.08.2025 |
| 2 | | మంగళగిరి-రేపల్లె సెక్షన్‌లో (క్లస్టర్ నం.3) | 5450 చ.అ. | | | |
| 3 | రైళ్ళ యొక్క బయట వినైల్ రాపింగ్ ద్వారా మరియు అంతర్గతంగా లామినేటెడ్ బోర్డ్‌ల ద్వారా ప్రకటన హక్కులు | రైల్ నం.లు 17253/17254 (రేక్స్ యొక్క నం.3 కోచ్‌ల యొక్క నం.54) | 2242.09 చ.మీ. | | | |
| 4 | RDN లొకేషన్స్ వద్ద బోర్డ్‌ల ద్వారా ప్రకటనలు | మార్కాపూర్ రోడ్‌లో స్టేషన్‌ల వద్ద-నంద్యాల సెక్షన్ | 2,140 చ.అ. | | | |

ఇ-టెండర్‌లలో పాల్గొనటానికి IREPS ఇ-వేలం లీజింగ్‌లో వారంతటవారు రిజిస్టర్ మరియు డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ పొందటం టెండర్‌దారుని బాధ్యత అయివున్నది. www.ireps.gov.in పోర్టల్ యొక్క మార్గదర్శకాలు మరియు మేన్యువల్ క్రింద IREPS పోర్టల్‌లో అందుబాటు ద్వారా ఇ-వేలం లీజింగ్‌లో పాల్గొనటానికి మరియు రిజిస్ట్రేషన్‌కు ప్రిరిక్విసైట్స్ అందుబాటులో ఉన్నాయి. టెండర్‌దారుడు అడిగినప్పుడు దిగువ సంతకందారుని యొక్క ఆఫీస్‌లో అవసరమైన డాక్యుమెంట్లు దాఖలు చేయవలెను. టెండర్‌కు సంబంధించిన అవసరమైన డాక్యుమెంట్‌ల అప్‌లోడింగ్ లేదా చెల్లింపు సమయంలో IREPS పోర్టల్‌లో సంభవించే అవరోధాలకు రైల్వే అడ్మినిస్ట్రేషన్ బాధ్యత వహించదు. టెండర్ ఫారంలోని నిర్దేశిత అన్ని నిబంధనలను పూర్తిచేయని టెండర్లు మొత్తానికి తిరస్కరించబడతాయి. పై టెండర్ యొక్క పూర్తి వివరాలు www.ireps.gov.in పోర్టల్ యొక్క ఇ-వేలం లీజింగ్ మాడ్యూల్‌పై అందుబాటులో ఉన్నాయి.
A1114 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, గుంటూరు


వార్త

ప్రతిభావంతుడు సముద్రపు గట్టులాంటి వాడు,
అలల వంటి సమస్యలకు వెనుతిరిగి పోడు.

-టి. ఎడిసన్

# ఉభయ తారక ఒప్పందం

ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించాలన్న భారత్ కల సాకారమయ్యే దిశగా అడుగులు పడుతున్నాయి. అంతర్జాతీయ స్వేచ్ఛా వాణిజ్యంలో ఆటంకాలన్నిటినీసరిద్దుకుంటూ, సరిచేసుకుంటూ సౌహార్ద్ర సంబంధాలతో భారత్ ముందడుగు వేస్తోంది. తాజాగా ప్రధాని నరేంద్రమోడీ భారత్ యునైటెడ్ కింగ్‌డమ్‌ల మధ్య స్వేచ్ఛా వాణిజ్యాన్ని సుగమం చేసే దిశగా స్వయంగా రంగంలోకి దిగారు. దాంతో సుంకాల రహిత స్వేచ్ఛా వాణిజ్యానికి ఆ దేశంలో అంకురార్పణ చేశారు. ఇన్నాళ్లు ఇచ్చిపుచ్చుకునే ధోరణికి కొన్ని దేశాలు విభిన్నపోకడలను అనుసరించాయి. భారత ప్రధాని సౌహార్ద్రతకు ఎక్కువ ప్రాముఖ్యమిస్తూ భారత్ బ్రిటన్‌ల మధ్య చేసుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చరిత్రాత్మకంగా చెప్పుకోదగినది. ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 2030 నాటికి రెట్టింపు చేసుకోవాలన్నది వారి సంకల్పం. ఐరోపా యూనియన్ నుంచి బయటకు వచ్చిన తర్వాత బ్రిటన్ భారత్‌తో కుదుర్చుకున్న ఏకైక అతిపెద్ద అత్యంత కీలక వాణిజ్య ఒప్పందంగా బ్రిటన్ ప్రధాని స్టార్మర్ పేర్కొనగా, అభివృద్ధి వాద యుగంలో తొలివికాస వాణిజ్య ఒప్పందంగా ప్రధాని మోడీ అభివర్ణించారు. ఈ ఎఫ్‌టిఎను 'సమగ్ర ఆర్థిక వాణిజ్య ఒప్పందం'గా ఉభయ దేశాల ప్రధానులు పేర్కొనడం విశేషం. భారత్ ఎగుమతులకు సుంకం తగ్గడం ఒక ఎత్తయితే భారతీయ వ్యవసాయ ఉత్పత్తులకు బ్రిటన్ స్వాగతించడం ఒక ఎత్తు. ఇలా 'ఫ్రీ ట్రేడ్ డీల్' కారణంగా ఇరుదేశాల మధ్య సత్సంబంధాలు ఏర్పడడం విశేషం. భారతీయ రైతులకు ఎంఎస్‌ఎంఈలకు ప్రయోజనం చేకూరుతుంది. వాణిజ్య బంధాలు బలోపేతమౌతాయి. ఈ ద్వైపాక్షిక ఒప్పందాన్ని బ్రిటన్ పార్లమెంట్ ధృవీకరించాక వాణిజ్యం మొదలవుతుంది. అయితే దాదాపు ఆ ప్రక్రియకు ఏడాది కాలం పడ్తుందని అంచానా. ఇది ప్రారంభమైన తర్వాత నాలుగైదేళ్లలో12వేల కోట్ల డాలర్ల వాణిజ్యానికి ప్రణాళికలు రూపకల్పన చేసుకుంటారు. బ్రిటన్‌లో కన్సర్వేటివ్ పార్టీ అధికారంలో ఉండగా భారత్ బ్రిటన్‌లు ఒకరి వికాసం కోసం మరొకరు చేతులు కలపాలనే ప్రతిపాదనలకు అంకురార్పణ జరిగింది. ప్రస్తుతం లేబర్ పార్టీ అధికారంలో ఉంది. బ్రిటన్ కొద్దికాలంగా ఆర్థికంగా బలహీనమవుతూ వస్తోంది. ఎవరు అధికారంలో ఉన్నా ఆర్థిక పరిస్థితులేమీ మెరుగుపడలేదు. ఈ నేపథ్యంలో 'ఎఫ్‌టిఎ' ఒప్పందాన్ని పెద్దగా ఎవరూ అభ్యంతరపెట్టలేదు. ఎన్నికల హామీలో కూడా చేర్చాయి. భారత్‌కు అండదండలు పుష్కలంగా అందించేందుకు బ్రిటన్ అక్కున చేర్చుకుంటామని భారత్‌లు ఒకరిపై ఒకరు విశ్వాసం కల్పించుకున్న తర్వాతనే 'ఒప్పందం'పై ఇరు వర్గాలు అడుగు ముందుకేశాయి. ఉభయదేశాల మధ్యజరిగే వాణిజ్య ఒప్పందంలో ఫార్మా వంటి రంగాల భవిష్యత్‌పై కొన్ని సందేహాలున్నాయి. వాటి విషయం ఎఫ్‌టిఎ ఆచరణలోకి వచ్చినప్పుడుమాత్రమే ఆయా అంశాల్లో మిగిలి ఉన్న 'కొర్రీ'లపై పరిష్కారం జరగగలదని తెలుస్తోంది. భారత్ నుంచి బ్రిటన్‌కు వెళ్లే 99 శాతం ఎగుమతులపై సుంకాలు బాగా తగ్గిపోతాయి. బ్రిటన్‌నుంచి మనకు వచ్చే దిగుమతులు కూడా 15శాతంనుంచిమూడు శాతానికి తగ్గిపోతాయి. వ్యవసాయోత్పత్తుల ఎగుమతులు వలన భారత్ రైతాంగం సంతోషపడే రోజులు కనుచూపుమేరలోనే ఉన్నాయి. ఇవన్నీ అమల్లోకి వస్తే ఉభయదేశాల్లోనూ ఉపాధిఅవకాశాలు పెరుగుతాయి. ఇరుదేశాలపరస్పర ప్రయోజనాలు చేకూరే ఈ ఒప్పందాన్ని ఉభయ దేశాల ప్రధానుల సమక్షంలో భావోద్వేగాలమధ్య వాణిజ్యమంత్రులు అధికారులు 'ఎఫ్‌టిఎ'పై సంతకాలు చేశారు. యూకె నుంచి భారత్‌కు దిగుమతి అయ్యే 90శాతం ఉత్పత్తులపై దశలవారీగాసుంకాల తగ్గింపునకు ఆమోదించారు. ఒప్పందం అమలులోకి రాగానే 64శాతం సుంకాల కోత ఉంటుంది. ఐ.టి ఆర్థిక, వృత్తిపరమైన ఆర్కిటెక్చర్ ఇంజినీరింగ్, విద్యాసేవల సంబంధితమై సుంకాలు తగ్గుతాయి. తాత్కాలిక ప్రాతిపదికపై యూకెకు వెళ్లే భారతీయ కార్మికులకు, వారి యాజమాన్యానికి, సామాజిక భద్రత సహకారాలకు మూడేళ్ల కాలం మినహాయింపు ఉంటుంది. ఆటోమేటిక్ రంగంలో సుంకాలను టారిఫ్ రేటు కోటా వ్యవస్థ కింద 100 శాతంనుంచి పది శాతానికి తగ్గుతాయి. కానీ విదేశీ దిగుమతులు మేక్ ఇన్ ఇండియా లక్ష్యాన్ని నష్టపరుస్తాయనే విమర్శల మధ్య ఊగిసలాడుతోంది. సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం పెంపులో భాగంగానే భారత్, యూకెల మధ్య ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందం కూడా సానుకూలపడే పరిస్థితి ఉంది. ఇకపై భారతీయులకువిదేశీ మద్యం చౌకధరకు దొరికే వీలుంది. రానున్న మూడేళ్లలో బ్రిటన్‌కు భారతీయ వ్యవసాయ ఎగుమతుల్లో 20 శాతం వృద్ధి చూస్తాం. భారతీయ వస్త్రాలు, పాదరక్షలు, వజ్రవైడూర్యాలు, ఆభరణాలు సముద్ర ఆహార ఉత్పత్తులు, ఇంజినీరింగ్ వస్తువులకు యూకెలో ఎలాంటి సుంకాలు లేకుండా విక్రయించుకోవచ్చు. భారత్, బ్రిటన్ భాగస్వామ్యంలో"విజన్ 2035"లక్ష్యంగా సాగుతున్నందున వీలైనంతమేరకుప్రయోజనాలు పరస్పరం అనుభవించే వీలుంది. భారతవిమానయాన సంస్థలలో రూ.58వేల కోట్లఒప్పందం చేసుకున్నారు. బ్రిటన్‌కు చెందిన 26 సంస్థలు ఒప్పందాలలో భాగస్వాములయ్యాయి. ఈఒప్పందంతో భారత్‌కు విమానాలు ఇంజన్లు దక్కుతాయి. అనేక బ్రిటన్ సంస్థలు భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమయ్యాయి. ప్రపంచ దేశాల మధ్య శాంతిని నెలకొల్పే విషయంలో ఇరుదేశాలు కలిసి ముందుకు సాగుతాయన్న ఆశాభావం ప్రధానిమోడీనుంచి వ్యక్తమయింది. పహల్గాం ఉగ్రవాదం విషయంలో బ్రిటన్ వైఖరి భారత్‌ను సంతోషపరిచింది. అనంతరంనాలుగేళ్లుగా సాగినప్రతిపాదనలు ఇంతవేగిరంగా స్వేచ్ఛావాణిజ్యఒప్పందాలకు ఉభయదేశాలు వడివడిగా ముందుకొచ్చాయి.



కష్టాలను తప్పించుకునే వారికంటే, వాటిని అధిగమించే వారే విజయం సాధించగలరు.

మహాత్మా గాంధీ



నువ్వెంత కష్టపడి పని చేస్తున్నావో చెప్పొద్దు. ఏం పని పూర్తయిందో చెప్పు.

బెర్నార్డ్ షా

# ప్రజావాక్కు



### కుబేర తరహా కుంభకోణమా?

ఈ మధ్యనే వచ్చిన 'కుబేర' చిత్రంలో బిచ్చగాళ్లను మోసగించినట్టు చూపితే, ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు కేంద్రంగా నిరుపేదలను సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా చూపి బ్యాంకు నుంచి కోట్ల రూపాయలు కొల్లగొట్టిన తీరు చూస్తుంటే చాలా దిగ్భ్రాంతిని కలిగిస్తుంది. యాక్సిస్ బ్యాంకు కేంద్రంగా చోటు చేసుకున్న ఈ కుంభకోణంలో అమాయకులైన దళితులు, గిరిజనులకు రుణాలను ఇప్పిస్తామంటూ కొంత మంది వ్యక్తులు మోసగించి నట్టు ప్రాథమిక సమాచారం. తొలుత 56 మందిని మోసగించి, రూ. 20 కోట్ల నుంచి రూ.30 కోట్లు స్కామ్ చేశారని భావించినప్పటికీ, తాజా సమాచారం ప్రకారం వందల కోట్లు దాటిందనే పత్రికల కథనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. బ్యాంకులు, బ్యాంకింగేతర సంస్థల్లో లక్షలాది మోసపూరిత ఖాతాలు పెరగడంపై ఆర్.బి.ఐ. తరచూ ఆందోళన వ్యక్తం చేయడం మినహా కార్యాచరణ లేకపోవడం ప్రమాదకరం.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### పిల్లలపై డిజిటల్ దుష్ప్రభావం

ఇప్పటి డిజిటల్ యుగంలో మొబైల్స్, ట్యాబ్‌లు, టీవీలు వంటి గ్యాడ్జెట్ల వాడకం పిల్లలజీవితంలో భాగమైపోయింది. అయితే దీనివల్ల వారి ఆరోగ్యంపై, చదువుపై, ప్రవర్తనపై అనేక దుష్ప్రభావాలు కనిపిస్తున్నాయి. ఎక్కువ సమయం స్క్రీన్ ముందు గడపడం ద్వారా కంటిచూపు సమస్యలు, శారీరకజడత్వం పెరుగుతోంది. ఆన్‌లైన్ గేమ్స్, యూట్యూబ్ వీడియోలు వంటి వినోదాల వల్ల చదువుపై ఏకాగ్రత తగ్గుతోంది. అలాగే, సోషల్ మీడియా వల్ల పిల్లల్లో అసహనం, ఒత్తిడి ఏర్పడుతోంది. ఆత్మవిశ్వాసం తగ్గుతుంది కొన్నిసార్లు. డిజిటల్ ప్రపంచానికి పరిమితి ఉండాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### గుర్తింపు కార్డులు ఇవ్వాలి

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు, అటెండర్ స్థాయి నుండి జిల్లా కలెక్టర్‌స్థాయి వరకు అధికారులకు తెలంగాణ రాష్ట్రప్రభుత్వంతరపున గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి. గుర్తింపుకార్డులలో ఉద్యోగికి సంబంధించిన పూర్తివివరాలను స్పష్టంగా ఉండే విధంగా చూడాలి. ఐడి నంబరు, పేరు, ఫోన్ నెం. ఉండాలి.

-ఈదూనూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

### యూరియా కొరతతో అన్నదాత ఆగమాగం

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో యూరియా కొరత వల్ల రైతులు నానా యాతన పడుతూవున్నారు. సహకార సంఘాల వద్ద యూరియా కోసం రైతులు బారులు తీరుతున్నారు. ఉదయమే క్యూలైన్‌లో పాసుబుక్కులు పెట్టిన రైతులు వర్షాలతో రాళ్లను పెట్టి నిరీక్షిస్తున్నారు. యూరియా కొరత లేకుండా సరఫరా చేస్తున్నామనిప్రభుత్వం చెబుతున్నప్పటికీక్షేత్రస్థాయిలో మాత్రం అది కనబడటం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రైతులువరి, మొక్కజొన్న పంటలను ఎక్కువ మొత్తంలో సాగుచేశారు. యూరియా అవసరం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో బారులు తీరుతున్నారు. యూరియా బస్తాలు తక్కువగా ఉండటంతో రైతులంతా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు సరిపడా యూరియాను సరఫరా చేయాలి.

-కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా

### ఉచిత వైద్యం కల్పించాలి

కేంద్రప్రభుత్వం సుమారు ఏడాది క్రితం ఘనంగా ప్రారంభించిన ఆయుష్మాన్ భారత్ కార్డులు తెలంగాణా రాష్ట్రంలో అయితే ఇంతవరకు జారీకాలేదు. మీ సేవ వారికి కూడా ఏ విధమైన సమాచారంలేదు. ఆధార్‌కార్డు ద్వారా కె.వై.సి. తీసుకుంటే హాస్పిటల్ వాళ్లు దానిని వైద్యానికి ఒప్పుకుంటారని అంటున్నారు. ఇంతవరకు ఆ పత్రాలను చూపించి వైద్యం చేయించుకున్న వాళ్లెవరు తారసపడలేదు. మరొక విషయ మేమంటే ఈ ఆరోగ్య పథకం ఎమర్జెన్సీలో హాస్పిటల్‌లో చేర్చుకున్న వారికే వర్తింస్తుందట. అవుట్ పేషంట్లకు ఈ పథకం పనికిరాదట. ఆపైన ఈ5లక్షల పథకం ఏడాదికి భార్యా భర్తలకు కలిపి ఉంటుందట. కేవలం ఆధార్ కార్డు ద్వారా 70 ఏళ్లుదాటిన వారందరికి ఏఅడ్డంకులు లేకుండాసూచించిన వైద్య శాలల్లో ఉచిత వైద్యం కల్పిస్తే ఏ గందరగోళం ఉండదు కదా!

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### కల్తీ విత్తనాలను అరికట్టాలి

ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ ఫర్టిలైజర్ యాజమాన్యసంస్థలు రైతులకు అందించే విత్తనాలపైదృష్టిసారించి నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులు మోసపోకండా చూడాలి. అదేవిధంగా అధిక ధరలకు అమ్మకుండా చర్యలు తీసుకోవాలి. రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు సబ్సిడీకి ప్రభుత్వమే అందించే ప్రయత్నం చేయాలి.

-ఎం.సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# సంక్షోభంలో యువజనం!

**దేశ ప్రగతికి పట్టుకొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి మరింత దారుణంగా తయారవుతున్నది. చదివిన చదువుకు తగినట్టుగా ఉపాధి దొరక్కపోయినా, జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్, కొన్ని ప్రొఫెషనల్ కోర్సులు పూర్తి చేసి గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ పనులకు వెళ్లలేక ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో విధిలేక వెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక దేశవ్యాప్తంగా కోట్లాది మంది యువతీయువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. పనిచేసే శక్తి ఉంది. ఉన్నంతలో కొద్దోగొప్పో మేథాశక్తి ఉంది. కష్టపడి పనిచేయాలన్న ఉత్సాహం ఉంది. సంఘంలో తమకు ఒక స్థానం కల్పించుకోవాలన్న తపన ఉంది. కానీ ఏ ఆధారం లేక, నిరుత్సాహంగా అర్థాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు.**

దామెర్ల సాయిబాబ

చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడం వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడం నైపుణ్యం. పూర్తి చేయడం సామర్థ్యం. ఈ మూడింటిలోనూ సాఫల్యం చెందితేనే పరిపూర్ణత లభిస్తుంది, అనుకున్న లక్ష్యాన్ని సాధించగలుగుతాం. ఇది వ్యక్తులకైనా, సంస్థలకైనా, ప్రభుత్వాలకైనా వర్తిస్తుంది. దేశంలో కోట్లాది మంది యువతీ యువకులు నిరాశానిస్పృహలతో నీరసించిపోతున్నా రనేది పెద్దలకు తెలియంది కాదు. వారిలో నూతనోత్సాహం నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించి కార్యోన్ముఖులను చేసేందుకు తీసుకోవాల్సిన చర్యల గూర్చి కూడా పెద్దలకు క్షుణ్ణంగా తెలుసు. కానీ ఆ వైపు అడుగులు పడడం లేదు. రాజకీయ నాయకులు ఎప్పుడూ రాబోయే ఎన్నికల గురించే ఆలోచిస్తే రాజనీతిజ్ఞులు భావితరాల భవిష్యత్తు గురించి మదనపడతారు. అధునాతన ప్రపంచంలో కాలాన్ని మించిన వేగంతో శాస్త్రసాంకేతిక రంగాలు పురోగమిస్తున్నాయి. ఆధునిక మానవుడు అపూర్వమైన మేథాసంపత్తిని సంతరించుకొని శక్తియుక్తులు, ప్రతిభాసామర్థ్యాలతో విశ్వాంతరాలపై సాధిస్తున్న విజయాల వెనుక యువశక్తి పాత్ర అత్యంత కీలకమైనదని నేతలు వక్కాణిస్తుంటారు. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశ కీర్తిప్రతిష్టలను ఇనుమడింప చేయాల్సిన పవిత్ర బాధ్యత యువత భుజస్కంధాలపై ఉందని పెద్దలు పదేపదే సెలవిస్తుంటారు. కాగితాలపై కళా విన్యాసంతో ఈ లక్ష్యాన్ని సాధించడం సాధ్యం కాదని పల్లెపల్లెల్లో ప్రతి బస్తీలోనూ స్థితిగతులను చక్కదిద్ది ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా యువజనులందరినీ కలిపి ఐక్యంతో కృషిచేస్తే దేశానికి ఉజ్వల భవిష్యత్ సుసాధ్యమవుతుందని పాలకులందరికి తెలిసిందే. ఇందుకోసం అనేక పథకాలు కూడా ప్రవేశపెట్టారు. కానీ ఆ పథకాల అమల్లో అవినీతికి, అవతవకలు తావులేకుండా చేయలేకపోతున్నారు. మారిన కాలానుగుణంగా పరిస్థితుల దృష్ట్యా ముఖ్యంగా విద్యావిధానంలో మార్పు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టంగా తెలిసినా ఆ కోణంలో చర్యలు చేపట్టలేకపోతున్నారు. చాలా మంది విషయంలో చదివే చదువుకు జీవనోపాధికి సంబంధం లేకుండాపోతున్నది. ఇంజినీరింగ్ విద్యను అభ్యసించిన విద్యార్థులు ఎందరో హోంగార్డు, పోలీసు లాంటి ఉద్యోగాలకు వెళ్తున్నారు. ఏదో ఒకరిద్దరు కాదు. వందలసంఖ్యలో ఈ నియామక పరీక్షలకు హాజరవుతున్నారు. అంతేకాదు ఆ ఉద్యోగాల కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేసేందుకు కూడా సిద్ధపడుతున్నారు. దళారుల చేతుల్లో మోసపోయిన వారెందరో ఉన్నారు. ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగం అనేది ఒక బంగారు కొలువుగా మారిపోయింది. ఆ ఉద్యోగంలో చేరితే ఆ కుటుంబానికి ఆరోగ్య, ఆర్థిక సెక్యూరిటీ లభిస్తాయనే ఆశలు పెరిగిపోయాయి. అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్రాల పాలకులు ఉద్యోగ నియామకాలకు సంబంధించి ప్రకటనలు ఇస్తున్నారు. కొంతమేరకు నియామకాలు కూడా జరుగుతున్నాయి. ఈ ఉద్యోగాల కోసం గ్రామాల్లో ఉన్న యువత పట్టణాలకు చేరుకొని కోచింగ్ సెంటర్ల బాటపడుతున్నారు. వేలాది రూపాయలు వ్యయం చేస్తున్నారు. దీన్ని సొమ్ము చేసుకునేందుకు కొన్ని కోచింగ్ సెంటర్లు తమ శక్తి కొలదీ ప్రయత్నాలు చేస్తున్నాయి. పరీక్షలు ఆలస్యమయ్యే కొద్దీ ఈ కోచింగ్ సెంటర్లకు అంతగా లక్ష్మీప్రసన్నం ఉంటుంది. మరోకపక్క ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా దళారుల ప్రమేయానికిఆస్కారం లేకుండా ఈ ఉద్యోగాల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసేందుకు ప్రభుత్వాలు చేస్తున్నా, శతకోటి దారిద్ర్యాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఈ దళారులు ఏదో ఒక రూపంలో

## ఒక్క మాట

ఎక్కడో ఒక చోట చొచ్చుకుపోయేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత గతంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు సంబంధించి భారీ కుంభకోణమే జరిగింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో పనిచేస్తున్న కొందరు ఉద్యోగాలే ప్రశ్నపత్రాలు అమ్ముకున్న విషయం వెలుగు చూసింది. ఆ కేసుకు సంబంధించి వందమందికిపైగా అటు ఉద్యోగులను, ఇటు ప్రశ్నపత్రాలను అందుకున్న అభ్యర్థులను పోలీసులు అరెస్టు చేశారు. కేసు నడుస్తున్నది. అనేక రాష్ట్రాల్లో ఈ పరీక్షాపత్రాల వ్యాపారం జోరుగానే జరుగుతున్నట్లు గతంలో వెలుగు చూసిన సంఘటనలు చెప్పకనే చెబుతున్నాయి. దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుంటే కేవలం ఐదారుశాతం మందికి ఉద్యోగాలు కల్పిస్తే సమస్యకు శాశ్వత పరిష్కారం కాదు. దేశంలో ప్రభుత్వ కొలువుల కోసం ఎదురు చూస్తున్న కోట్లాది మంది యువతీయువకులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం అనేది సాధ్యమయ్యే పనికాదు. అలా కోరుకోవడం కూడా ఏమాత్రం సమంజసం కాదు. పోనీ స్వయం ఉపాధి పథకాలేమైనా అవకతవకలకు, అవినీతికి దూరంగా నడుస్తున్నాయంటే అదీలేదు. ఉత్తరమో, దక్షణో లేకుండా ఫైళ్లు కదలని పరిస్థితి. రాజకీయ అండైనా లేక లక్ష్మీప్రసన్నలైనా ఉండాలి. అందుకే యువజన శక్తులే దేశాభివృద్ధికి బాటలు అంటూ ఉపన్యాసాలు ఇస్తూ దేశవ్యాప్తంగా వేలాది కోట్ల రూపాయలు యువజన సంక్షేమం కోసం వెచ్చిస్తున్నట్లు ప్రకటిస్తున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లో రోజురోజుకు నిరుత్సాహం పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులైన యువకులే కాదు ఉన్నత చదువులు అభ్యసించిన వారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా దేశ ప్రగతికి పట్టుకొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి మరింత దారుణంగా తయారవుతున్నది. చదివిన చదువుకు తగినట్టుగా ఉపాధి దొరక్కపోయినా, జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకొని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్, కొన్ని ప్రొఫెషనల్ కోర్సులు పూర్తి చేసి గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ పనులకు వెళ్లలేక ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో విధిలేక వెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక దేశవ్యాప్తంగా కోట్లాది మంది యువతీయువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. పనిచేసే శక్తి ఉంది. ఉన్నంతలో కొద్దోగొప్పో మేథాశక్తి ఉంది. కష్టపడి పనిచేయాలన్న ఉత్సాహం ఉంది. సంఘంలో తమకు ఒకస్థానం కల్పించుకోవాలన్న తపన ఉంది. కానీ ఏఆధారం లేక, నిరుత్సాహంగా అర్థాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఇకపోతే మెడికల్, ఇంజినీరింగ్ చేసి మెరికల్లాంటి యువతీయువకులు ఇంతకాలం విదేశాలకు వెళ్లిపోయి తమ విజ్ఞానాన్ని మరింతగా పెంపొందించుకొని అక్కడే సేవలు అందిస్తున్నారు. అక్కడికి వెళ్లాలనే ఆరాటపడే వారి సంఖ్యకూడా తక్కువేమీకాదు. ఇప్పుడు అక్కడి పరిస్థితులు కూడా అయోమయంగా మారిపోయాయి. అమెరికా దేశ అధ్యక్షుడుగా ట్రంప్ రెండోసారి గెలిచిన తర్వాత స్థానికులకే ఉద్యోగాల్లో ప్రాధాన్యత అంటూ గళమెత్తారు. మొన్న బుధవారం వాషింగ్టన్‌లో జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సదస్సులో ఆయన ఏకంగా భారతీయులను ఉద్యోగాల్లో నియమించుకోవద్దని పిలుపునిచ్చారు. ఇప్పటికే ఎంతో మంది అమెరికా నుండి భారత్‌కు వచ్చారు, వచ్చేస్తున్నారు. అక్రమ వలసదారుల పేరుతో మరెందరినో గొలుసులు వేసి విమానాల్లో ఎక్కించి పంపుతున్నారు. అక్కడ ఉన్నవారికే పరిస్థితి అలా ఉంటే కొత్తగా వెళ్లాలనుకునేవారికి అవకాశాలు దాదాపు మూసుకుపోయినట్లే చెబుతున్నారు. ఇంకొకపక్క ఆస్ట్రేలియాలో కూడా పరిస్థితి ఏమాత్రం బాగాలేదు. గతవారంలో భారత సంతతికి సంబంధించిన ఒక యువకుడిని హత్యచేయగా, దేశంనుంచి వెళ్లిపోమంటూ పోస్టర్లు వేస్తున్నారు. ఇక ఇరాన్, ఇరాక్, ఇజ్రాయెల్ తదితర దేశాల పరిస్థితి ప్రత్యేకంగా చెప్పక్కర్లలేదు. యుద్ధాలతో అవి అతలాకుతలం అవుతున్నాయి. ఉద్యోగాల సంగతి దేవుడెరుగు. అక్కడ చదువుకుంటున్న విద్యార్థులను సైతం స్వదేశాలకు తరలించారు. మరోకపక్క ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగులను మోసంచేసే కార్యక్రమాలు దేశంలో నిరాటంకంగా జరుగుతున్నాయి. పాలకులకు ఈ విషయాలన్నీ తెలియనివి కావు. ఇదంతా లేత మనసులపై చెరగని ముద్ర వేస్తున్నది. సమాజంపై ప్రేమ అభిమానం ఉన్న యువకులే పగ, ద్వేషంతో రగలిపోతున్నారు. మరికొందరు నిస్సహాయస్థితిలో జీవితంపై విరక్తి చెంది బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర పాలకులు కళ్లుతెరవాలి. యువతీయువకుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి. ఇందుకు ముఖ్యంగా ప్రభుత్వ వైఖరిలో మార్పు రావాలి. కనీసం యువతీయువకుల సంక్షేమం కార్యక్రమాలు, ఉద్యోగాల నియామకాల్లో త్రికరణశుద్ధిగా అవినీతికి అవకాశం లేకుండా వ్యవహరించగలిగితే కొంత మేరకైనా లక్ష్యం సాధించే అవకాశాలు ఉంటాయి. ●

# నిర్లక్ష్యానికి మూల్యం చెల్లించేవారెవరు?

డి. అశోక్

పిల్లల భద్రత కోసం తల్లిదండ్రులు ప్రతి రోజూ పరితపిస్తూ ఉంటారు. స్కూల్ బస్సులు, ఆటోలు, వ్యాన్లకు వేల రూపాయలు వెచ్చించి తమ బిడ్డలను దూర ప్రాంతాల స్కూళ్లకు పంపించే తల్లిదండ్రులు, వాళ్లు సురక్షితంగా తిరిగివస్తారన్న నమ్మకంతోనే ఆ నిర్ణయంతీసుకుంటారు. కానీ ఆ నమ్మకాన్ని కొన్ని నిస్సహాయ పరిస్థితులు భగ్నం చేస్తున్నాయి. ఇటీవల హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు దీనికి నిదర్శనంగా మారాయి. తనిఖీల్లో భయానక వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. స్కూల్ బస్సులు నడిపే 14 మంది డ్రైవర్లు, విద్యార్థులను తరలించే 26 మంది ఆటో డ్రైవర్లు మద్యం సేవించిన స్థితిలో వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించారు. ఓ డ్రైవర్ రక్తంలో ఆల్కహాల్ స్థాయి నిబంధనల కంటే 13 రెట్లు అధికంగా ఉండటం, అతడు ఇలా వాహనం నడపడం నాకు కొత్త కాదు అని నిర్లక్ష్యంగా చెప్పడం గమనార్హం. ఈ సంఘటనలు పిల్లల ప్రాణాలను ఏ స్థాయిలో ప్రమాదంలోకి నెట్టుతున్నాయో స్పష్టంగా చూపిస్తున్నాయి. డ్రైవర్‌లు తాగిన మత్తులో వాహనాలు నడపడం కేవలం వ్యక్తిగత బాధ్యతాలోపం కాదు. ఇది యాజమాన్యాల నిర్లక్ష్యానికి స్పష్టమైన ఉదాహరణ. స్కూల్ యాజమాన్యాలు డ్రైవర్‌ల ఆరోగ్య పరిస్థితిని, మద్యపానం వంటి అలవాట్లను కచ్చితంగా తనిఖీ చేయాల్సిన బాధ్యత కలిగి ఉన్నప్పటికీ, చాలా చోట్ల అది జరగడం లేదు. ఓ చిన్న అప్రమత్తత పిల్లల ప్రాణాలపై తీవ్రప్రభావాన్ని చూపుతుంది. 2022లో దేశవ్యాప్తంగా డ్రంకన్ డ్రైవ్‌వల్ల 10వేలకు పైగా రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఇందులో 4,201మంది ప్రాణాలు కోల్పోయారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో గత కొన్ని సంవత్సరాల్లో 83వేల డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది తొలి నాలుగు నెలల్లోనే 18వేలకి చేరిన ఈ కేసులు, పరిస్థితి ఎంత ఆందోళనకరంగా ఉందో తెలుపుతున్నాయి. విశాఖపట్నంలో 2023తో పోల్చితే డ్రంకన్ డ్రైవ్ కేసులు 58 శాతం పెరగడం, ఇతర పట్టణాల్లోనూ ఇలాంటి వృద్ధి నమోదవడం కళ్లెదుట నడిచే ప్రమాద ఘట్టాల వైనాన్ని గుర్తు చేస్తోంది. తాగి వాహనం నడిపిన వ్యక్తులపై ఇప్పటికీ తక్కువ ఫైన్‌లు, కొన్ని రోజులు లైసెన్స్ సస్పెన్షన్ వంటి చర్యలు మాత్రమే తీసుకుంటున్నాం. కానీ అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, దక్షిణాఫ్రికా వంటి దేశాల్లో ఇటువంటి చర్యలు అత్యంత కఠినంగా ఉంటాయి. మరణాలు కలిగిస్తే 15నుంచి 20ఏళ్లవరకు జైలుశిక్ష విధిస్తారు. అటువంటి శిక్షలు వందల మంది జీవితాలను కాపాడే అవకాశాన్ని ఇస్తాయి. అందుకే భారత్‌లో కూడా శిక్షల తీవ్రతను పెంచేలా కొత్త చట్టాలను తేవాల్సిన అవసరం ఉంది. డ్రంకన్ డ్రైవ్‌ను ఆదాయ వనరుగా చూడడం మానేయాలి. మద్యం వలన ఎన్నో కుటుంబాలు విడిపోతున్నాయి. పిల్లలు అనాథలవుతున్నారు. ఇది సామాజిక సమస్యగా మారుతోంది. ట్రాఫిక్ పోలీసులు వారాంతాల్లో మాత్రమే కాకుండా ప్రతిరోజూ తనిఖీలు నిర్వహించాలి. హైవేలపై గణనీయంగా శ్వాస విశ్లేషణ పరీక్షలు జరగాలి. డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడిపితే, అతడి లైసెన్స్‌ను శాశ్వతంగా రద్దుచేయాలి. స్కూల్ యాజమాన్యాలు డ్రైవర్లపై పోలీసు వెరిఫికేషన్ చేయడం తప్పనిసరి చేయాలి. పిల్లల భవిష్యత్తు కంటే విలువైనది మరొకటి లేదు. ప్రతి తాగిన డ్రైవర్ స్కూల్ బస్సు స్టీరింగ్ పట్టుకున్నప్పుడు అది కేవలం చట్ట ఉల్లంఘన కాదు, ఒక కుటుంబంపై జరిగిన దాడి. సమాజంగా మనం మేలుకోవాలి. చట్టాలను కఠినతరం చేయాలి. ●

# నామినేటెడ్ సభ్యుల ఎంపికలో కొత్త ఒరవడి

యేచన్ చంద్రశేఖర్

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 80, క్లాజ్ (1), సబ్ సెక్షన్ (ఎ) ప్రకారం, కళ, సాహిత్యం, సాంకేతిక విజ్ఞానం, సామాజిక సేవా రంగాలలో గణనీయమైన కృషి చేసిన 12 మంది సభ్యులను రాజ్య సభకు నామినేట్ చేసేందుకు రాష్ట్రపతికి అధికారం కల్పించింది. రాష్ట్రపతి, రాజ్యాంగం ద్వారా తనకు సంక్రమించిన అధికారాన్ని వినియోగించుకుంటూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని మంత్రి మండలి సిఫార్సుల మేరకు గతంలో నామినేట్ చేయబడి పదవీ విరమణ చేసిన సభ్యుల స్థానాలను భర్తీ చేయడానికి ఉజ్వల్ నికమ్, సి సదానందన్ మాస్టర్, హర్ష్‌వర్ధన్ ష్రింగ్లా, డాక్టర్ మీనాక్షిజైన్‌లను రాజ్యసభకు నామినేట్ చేసినట్లు జూలై 12, 2025 నాడు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసేందుకు తప్ప నామినేటెడ్ సభ్యులు ఎన్నికైన ఎంపీలు అనుభవించే అన్ని అధికారాలు, హక్కులకు అర్హులు. గత దశాబ్ద కాలంలో, ప్రత్యేకించి రాష్ట్రపతి రాజ్యసభకు నామినేట్ చేసే 12 మంది సభ్యుల విషయంలో, గణనీయమైన మార్పు గోచరిస్తోంది. రాజకీయాలకు దూరంగా విభిన్న దృక్పథాలతో వివిధ రంగాలలో తమ నైపుణ్యాలతో విశిష్ట సేవలు అందిస్తున్న వారిని ఎగువ సభలోకి ఆహ్వానించి వారి అనుభవం నుండి ప్రయోజనం పొందడానికి నామినేషన్ పద్ధతి ప్రవేశపెట్టబడింది. ఇటీవలకాలంలో రాష్ట్రపతి ద్వారా రాజ్యసభకు నామినేట్ చేయబడే సభ్యుల ఎంపికలో స్వాగతించదగ్గ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. గతంలో మాదిరిగా రాజకీయ లబ్ది కోసమో లేదా సెలెబ్రెటీలు, డబ్బు పరపతి ఉన్న వ్యక్తులనో రాజ్యసభకు నామినేట్ చేసే ఒరవడి కాస్త తగ్గుముఖం పట్టి భారతదేశ సాంస్కృతిక గుర్తింపును పరిరక్షించడంలో వారి కృషికి గుర్తింపు పొందిన వారిని నామినేట్ చేయడంపై ప్రాధాన్యత పెరుగుతోంది. ఇది ఇటీవల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నామినేట్ చేసిన నలుగురు సభ్యుల విషయంలో స్పష్టంగా వెల్లడవుతోంది. ఈ నలుగురిలో ఉజ్వల్ దేవరావు నికమ్ ఒక పబ్లిక్ ప్రాసిక్యూటర్. ఆయన కీలకమైన క్రిమినల్ కేసులను విచారించడంలోపేరు గడించారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఆయన నిర్వహించిన కీలక కేసుల్లో 26/11 ముంబై ఉగ్రవాద దాడి విచారణ ఒకటి. ఈ కేసులో ప్రాణాలతో పట్టుబడ్డ ఏకైక ఉగ్రవాది అజ్మల్ కసాబ్‌కు ఉరిశిక్ష పడేలా వ్యాజ్యం నడిపిన తీరు ఆయన న్యాయవాద వృత్తి నైపుణ్యానికి, నిబద్ధతకు నిదర్శనం. మహారాష్ట్ర ప్రభుత్వం తరపున ఆయన ప్రాతినిధ్యం వహించిన కేసులలో 1991 బాంబే బాంబు పేలుళ్ల కేసు, 1993 ముంబై వరుస పేలుళ్ల కేసు2003 గేట్‌వే ఆఫ్ ఇండియా బాంబు దాడులు కేసు ఉన్నాయి. ఇవి కాకుండా ప్రధాన కేసుల్లో కూడా నికమ్ వాదించారు.



ప్రముఖ గూర్ఖా వ్యక్తులలో ఒకరైన హర్ష్‌వర్ధన్ ష్రింగ్లా డార్జిలింగ్ కొండ ప్రాంతానికి చెందినవారు. ఆయన 2020 నుండి 2022 వరకు భారత విదేశాంగ కార్యదర్శిగా పనిచేశారు. 2019-2020లో అమెరికాలో భారత రాయబారిగా కూడా పనిచేసిన ఆయన 2019లో అమెరికాలోని టెక్సాస్‌లో జరిగిన హౌడీ మోడీ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీతో కలిసి పనిచేశారు. 2023లో భారతదేశ జి20 అధ్యక్ష పదవికి ఆయన చీఫ్ కోఆర్డినేటర్ కూడా పనిచేశారు. విదేశాంగ విధానం దౌత్యంలో విస్తృత అనుభవం కలిగిన ష్రింగ్లా యునైటెడ్ స్టేట్స్, థాయిలాండ్ రాయబారిగా, బంగ్లాదేశ్‌కు హైకమిషనర్‌గా కూడా పనిచేశారు. కోవిడ్19 మహమ్మారి సమయంలో ష్రింగ్లా భారతదేశ దౌత్య కార్యకలాపాలకు నేతృత్వం వహించడంతో పాటు చైనాతో సరిహద్దు ఉద్రిక్తతలు వంటి సున్నితమైన సమస్యల పరిష్కారానికి కృషి చేసారు. వ్యూహాత్మక ఆలోచనా ధోరణితో మేధోపరమైన సహకారం అందించగల ఆయన నైపుణ్యం, సంక్లిష్టమైన దౌత్య సవాళ్లను నిర్వహించగల ఆయన సామర్థ్యం పార్లమెంటరీ కార్యకలాపాలను సుసంపన్నం చేస్తాయనడంలో ఎలాంటి సంశయం లేదు. పద్మశ్రీ మీనాక్షిజైన్ ప్రస్తుతం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్‌లో (ఐసిఎస్‌ఆర్) సీనియర్ ఫెలో. భారతదేశంలో సాంస్కృతిక, మతపరమైన పరిణామాలపై విశేష పరిశోధనలు చేసారు. విద్య, సాహిత్యం, చరిత్ర రాజకీయ శాస్త్రంలో ఆమె చేసిన కృషి ముఖ్యంగా విద్యాపరమైన చర్చలను సుసంపన్నం చేసింది. భారతీయ వారసత్వం, మత సంస్కరణలు, ప్రస్తుత రాజకీయ పోకడలపై ఆమె అభిప్రాయాలు, లోతుగా పరిశోధించి జాతీయ ప్రాముఖ్యత కలిగిన చారిత్రక సమస్యలను పరిష్కరించిన రచనలు పార్లమెంటరీ చర్చలకు విలువైన రచనలుగా పరిగణించబడతాయి. 2014లో భారత ప్రభుత్వంచే ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రీసెర్చ్ సభ్యురాలిగా నామినేట్ చేయబడిన ఆమె సాహిత్యం విద్యా రంగాలలో చేసిన కృషికి 2020లో పద్మశ్రీఅవార్డును అందుకున్నారు. రాజ్య సభ సభ్యురాలిగా ఆమె నామినేషన్ భారతీయ చరిత్ర సంస్కృతి రంగంలో మేధోపరమైన కృషి మరియు పాండిత్యానికి గుర్తింపును ప్రతిబింబిస్తుంది. సదానందన్ మాస్టర్ రాజ్యసభ ఎంట్రీ కేరళ సుదీర్ఘ రాజకీయ హింస, ప్రతీకార హత్యల చరిత్రనుగుర్తు చేస్తుంది. హింస బెదిరింపులు అతని ఉత్సాహాన్ని ఏమాత్రం నిలువరించలేకపోయాయి. కమ్యూనిస్ట్ కుటుంబంలో జన్మించిన సదానందన్ మాస్టర్ తన కళాశాల రోజుల్లో సిపిఎం సభ్యుడిగా చురుకుగా ఉండేవారు. సిపిఎం నాయకులతో విభేదాల కారణంగా ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం పట్ల ఆకర్షితులైన ఆయన కొంతమంది స్నేహితులతో కలిసి, సిపిఎం బలమైన కోట అయిన మట్టన్నూర్‌లో ఆర్‌ఎస్‌ఎస్ యూనిట్‌ను ఏర్పాటు చేయగా ఆయనను కన్నూర్‌లోని ఆర్‌ఎస్‌ఎస్ బౌద్ధిక్ ప్రముఖ్‌గా నియమించారు. జనవరి 25, 1994న, 12 మంది సిపిఎం కార్యకర్తలు, ఆయన ప్రయాణిస్తున్న కారు నుండి బయటకు లాగి, రెండు కాళ్లను తెగనరికారు. అయితే, ఎన్నికైన నామినేట్ చేయబడిన సభ్యుల కూర్పుతో రాజ్యసభ ప్రధాన నిర్మాణం భారతదేశ పార్లమెంటరీ వ్యవస్థలో కీలకమైన అంశంగా పరిగణించబడుతుంది. ●

Main tab page 111_Main tab page 111.qxd 7/25/2025 11:49 PM Page 1



## రెవెన్యూభవన్ ఆధునీకరణ భవనాలను ప్రారంభించిన ఏపీ ఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



ఏపీరెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ప్రకాశం జిల్లాశాఖ రెవెన్యూభవనంలో ఇటీవల ఆధునీకరించిన భవనాలను శుక్రవారం ఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ముందుగా కీర్తిశేషులు కామ్రేడ్ తోట సుధాకర్ ప్రసాద్ విగ్రహానికి రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు తదనంతరం రెవెన్యూ భవన్ ఆధునీకరణ ప్రారంభోత్సవ శిలాఫలకం ఆవిష్కరించారు. అలానే రెవెన్యూభవన్లో ఆధునికరించిన ఐదు రూంలను ప్రారంభించారు. అనంతరం ఆయన బొప్పరాజు మాట్లాడుతూ జిలానరెవెన్యూ భవనాన్ని ఆహ్లాదకరంగా ఆధునీకరించిన జిల్లా



అసోసియేషన్ ప్రెసిడెంట్, సెక్రటరీ, సెక్రటరీలను అభినందించారు. కార్యక్రమంలో ఏపీ జేఏసీ అమరావతి జనరల్ సెక్రెటరీ పలిశెట్టి దామోదర్‌రావు, డిప్యూటీ కలెక్టర్ చేబ్రోలు కృష్ణమూర్తి, ఏపీ జేఏసీ అమరావతి కోచైర్మన్ జనకుల శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు పిన్నిక మధుసూదన్‌రావు, జిల్లా సెక్రెటరీ రామచంద్రుని వాసుదేవరావు, ట్రెజరర్ ఊతకోలు శ్రీనివాసరావు, ఏపీజేఏసీ అమరావతి ఉమెన్‌వింగ్ చైర్‌పర్సన్ జయలక్ష్మీ, కలెక్టరేట్ ప్రెసిడెంట్ సాయి శ్రీనివాసరావు, ఒంగోలు డివిజన్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, ఉపాధ్యక్షులు ఏవి రవిశంకర్, ఉపాధ్యక్షులు ఎన్ వెంకటభార్గవ రాజేష్, ఆర్గనైజేషన్ సెక్రటరీ పి ఆర్ ఎస్ శర్మ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ ఎస్ రామనారాయణరెడ్డి, ఈసీ మెంబర్స్ డి వెంకటేశ్వర్‌రెడ్డి, వై ప్రశాంత్ నాయుడు, కలెక్టరేట్ సెక్రెటరీ బి రాజశేఖర్‌రెడ్డి, కలెక్టరేట్ పరిపాలనఅధికారి టి రవి, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులకు సీజనల్ వ్యాధులపై శిక్షణ

**యర్రగొండపాలెం, ప్రభాతవార్త**



యర్రగొండపాలెం పట్టణంలోని ఆర్అండ్ బి అతిథి గృహంలో శుక్రవారం సీజనల్ వ్యాధులపై గ్రామీణ వైద్యులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి యర్రగొండపాలెం ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ దేవర యదిద్య ముఖ్య అతిథిగా హాజరై శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ దేవర యదిద్య మాట్లాడుతూ వర్షాకాలంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు అధికంగా జ్వరాలు, విరోచనాలు, జలుబు, దగ్గు, కండ్లకలక. చర్మ వ్యాధులు వంటి అనేక రకాల సీజనల్ ఇన్ఫెక్షన్లకు లోనవుతున్నారని తెలిపారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు వంటి సున్నితమైన వర్గాలు ఈ వ్యాధులకు తేలికగా గురవుతారని పేర్కొన్నారు. వీటిపై గ్రామీణ వైద్యులు పూర్తి అవగాహనతో ముందస్తు జాగ్రత్తలు తీసుకొని సమర్థవంతంగా చికిత్సలు అందించాలని సూచించారు. చిన్న జ్ఞానంతో, అనుభవం లేకుండా మందులు. ఇవ్వడం ప్రమాదకరమని హెచ్చరించారు. ప్రతి గ్రామీణ వైద్యుడు తన పరిధిలో మాత్రమే చికిత్సలు, అందించాలని తెలిపారు. అవసరమైతే తక్షణమే దగ్గర్లో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలకు రోగులను పంపించాలని సూచించారు. నిర్దిష్ట మార్గదర్శకాలు పాటిస్తూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు గ్రామీణ వైద్యులు ఒక నిబద్ధతతో ముందుకు రావాలని చెప్పారు. శిక్షణ అనంతరం గ్రామీణ వైద్యులకు ఓరియంటేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యులు డాక్టర్ దేవర యదిద్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ గ్రామీణ వైద్యుల సంఘం గౌరవాధ్యక్షులు షేక్ వలీ సాహెబ్,అధ్యక్షుడు పి జాషువా , ప్రధాన కార్యదర్శి టి మస్తాన్ రెడ్డి, కోశాధికారి పి ఇస్మాయిల్ ఖాన్ తోపాటు గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థినికి ల్యాప్ టాప్ బహుకరణ

**చీమకుర్తి, జూలై 25, ప్రభాతవార్త**




లయన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి జవహర్ 70వ పుట్టినరోజును పురస్కరించుకొని శుక్రవారం పేద విద్యార్థికి ఒక లాప్టాప్‌ను బహుకరించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తికి నూతనంగా ఎంపికైన లయన్ చలువాది పార్థసారథి ఎంసీఏ చదువుతున్న పేద విద్యార్థిని గ్రానైట్ కార్మికుడు మురుగన్ కుమార్తె యజలరాశికి లాప్ టాప్ ను తన తండ్రికి అందజేశారు. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ చలువాది బదరి నారాయణ, ఫాస్ట్ ప్రెసిడెంట్ నూనె హేమ సుందరం, లయన్స్ క్లబ్ డైరెక్టర్ చలువాది రమేష్, ట్రెజరర్ ఎస్ అంజిరెడ్డి తదితరులు డాక్టర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ జవహర్ మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా పార్థసారథి లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా తొలి సేవా కార్యక్రమం చేసినందుకు అభినందించారు.

## చోడవరం సొసైటి అధ్యక్షులుగా బొద్దులూరి లక్ష్మీప్రసన్న

**కొండపి, ప్రభాతవార్త**



చోడవరం సొసైటీ అధ్యక్షులుగా గొగినేనివారిపాలెం గ్రామానికి చెందిన బొద్దులూరి లక్ష్మీప్రసన్న శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమాన్ని మాజీ ఏయంసి చైర్మన్ జి.రామయ్య చౌదరి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సొసైటిలో ఏ పథకం వచ్చిన వెంటనే రైతులకు తెలియచేసి లబ్దిదారులకు చేరే విదంగా చూస్తానని తెలిపారు. రైతులకు పంటకు కావాల్సిన ఋణాలను అందుబాటులోకి తీసుకొని వచ్చి వ్యవసాయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం సొసైటి కమిటి మెంబర్లగా కట్టుబడిపాలెం గ్రామానికి చెందిన కమ్మ వెంకటేశ్వర్లు, చోడవరం గ్రామానికి చెందిన ఆర్.నా రాయణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల నారాయణస్వామి, నరసారెడ్డి, వసంతరావు, దామామురళి, గుండపనేని రామూర్తినాయుడు, దామా శ్రీహరి, పోతినేని సుబ్బారావు, చింతల వెంకటరావు, బొద్దులూరి మోహనరావు, పోకూరి సూదాకర్ మండలంలోని తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు పరిపాలనలో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం ముందంజ

**సంతనూతలపాడు, జూలై 25. ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం ముందంజలో ఉన్నట్టు సంతనూతలపాడు మండల టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. సంతనూతలపాడు మండలం తక్కెళ్ళపాడు, గంగవరం గ్రామాల్లో శుక్రవారం రాత్రి జరిగిన సూపరిపాలన తొలి అడుగు ఇంటింటా టిడిపి కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల ముందు నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలో వచ్చిన తదుపరి కూటమి ప్రభుత్వ పాలనలో దశలవారీగా వాగ్దానాలను అమలుపరుస్తున్నట్టు శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమానికి సంబంధించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మలంపాడు సొసైటీ డైరెక్టర్ టి. నరసింహారావు, మాజీ సర్పంచ్ నలుమోతు శ్రీనివాసరావు, టిడిపి నాయకులు ఎన్. లక్ష్మీనారాయణ, ఆర్. సుబ్బారావు, నేతి రాజేష్, బ్రహ్మయ్య, పొన్నం ఆంజనేయులు, ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

## 10 మంది హెచ్ఐవి బాధితలుకు పౌష్టికాహారం అందజేత

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**

జిల్లా డియంహెచ్ఓ కార్యాలయంలో శుక్రవారం 10 మంది హెచ్ఐవితో జీవిస్తున్న వారికి పౌష్టికాహారం అందించటం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మీ కోటయ్య మెమోరియల్ సొసైటీ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, ముఖ్యంగా హెచ్ఐవి మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రతినెల పౌష్టికాహారం అందజేస్తూ వారికి అండగా నిలుస్తున్నామని, రానున్న రోజుల్లో సొసైటీ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ప్రెసిడెంట్ శ్రీను బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా డియంహెచ్ఓ వెంకటేశ్వర్లు పాల్గొని హచ్ఐవి బాధిత మహిళలకు పౌష్టిక ఆహారం అందచేసి, ఈ సొసైటీ చేస్తున్న సేవా కార్యక్రమమును అభినందిస్తూ సిబ్బందిని మెచ్చుకున్నారు.

ప్రకాశం
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ నాగూర్ వలి

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



స్థానిక లాయర్పేటలోని నారాయణ సిఓ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు ఇంటర్నేషనల్ చెస్ డే సందర్భంగా ఇండియన్ వన్డే ఓపెన్ చెస్ టోర్నమెంట్ 2025 ఇన్ అసోసియేషన్ విత్‌ది ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ వారు ఎంజిబి ఫెసిలిటీ మాల్ నెల్లూరులో నిర్వహించిన చెస్ కాంపిటీషన్లో నారాయణ సి ఓ అండ్ ఓలంపేట స్కూల్ నుండి ప్రకాశం జిల్లా నుండి బాలమహేష్‌రెడ్డి 2వ ప్లేస్‌ను, లక్కిరెడ్డి సుదీక్షరెడ్డి 3వ ప్లేస్‌ను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నాగూర్‌వలి, నారాయణ స్కూల్స్ ప్రకాశం జిల్లా ఏజీఎం నర్రావుల పెద్దిరెడ్డి విద్యార్థులను అభినందిస్తూ నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులను ఆల్ రౌండ్ డెవలప్మెంట్ కోసం అన్నిరకాలుగా సహకరిస్తుందని అకాడమిక్స్ కే కాకుండా క్రీడలను కూడా ప్రోత్సహిస్తుందని తెలిపారు.

# జగన్ ఐదేళ్ల పాలనలో ఏపి సర్వనాశనం







- రూ.10లక్షల కోట్ల అప్పులు చేసి ఊబిలోకి నెట్టారు
- సీఎం చంద్రబాబు పాలనలో అభివృద్ధి, సంక్షేమం వైపు
- మంత్రి పయ్యావుల, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు
- ఏపీకి అప్పు ఇవ్వొద్దంటూ వైసీపీ నేతల మెయిల్స్
- కోటి 60 లక్షల అభివృద్ధి పనులకు మంత్రి ప్రారంభోత్సవం
- దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిల్, వినికిడి యంత్రాలు అందజేత
- అగ్రికల్చర్ డ్రోను ప్రారంభించిన మంత్రి పయ్యావుల

**మార్టూరు, జులై 25, ప్రభాతవార్త**

వైసీపీ గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని, ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గాడిన పడుతున్నాడని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావులు అన్నారు. శుక్రవారం పర్చూరు మండలంలోని పర్చూరు నాగులపాలెం గ్రామాలలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కలిసి మంత్రి పయ్యావుల కేశవ్ పర్యటించారు. తొలుత పర్చూరు వై.జంక్షన్‌లోని ఆంజనేయస్వామి విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నేతలు ఆలయ కమిటీ సభ్యులు మంత్రి, ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పర్చూరు బొమ్మలకూడలిలో ఎన్టీఆర్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పర్చూరు నగరంలోని నెహ్రూ కాలనీలో నాగులపాలెంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను ఆరా తీశారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంగా చేసిన సంక్షేమ పథకాలపై కరపత్రాన్ని ఇంటింటికి మంత్రి పయ్యావుల, ఎమ్మెల్యే ఏలూరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పర్చూరులో కోటి రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లను, నాగులపాలెంలో 60 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీరోడ్లను మంత్రి ప్రారంభించారు. అనంతరం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొని నాలుగు కోట్ల రూపాయల శ్రీనిధి చెక్కులను స్వయం సహాయ సంఘాలకు అందజేశారు. సీఎం సహాయనిధి ద్వారా అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకున్న 145 మందికి 85 లక్షల రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అగ్రికల్చర్ డ్రోన్ మంత్రి పయ్యావుల, ఎమ్మెల్యే ఏలూరిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ జగన్‌రెడ్డి 10 లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేశారని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని గాడిలో పెడుతుంటే ఓర్వలేని జగన్ తన వైసీపీ మూకలతో రాష్ట్రానికి అప్పు ఇవ్వద్దంటూ బ్యాంకర్స్‌కు రెండు వందల ఈ మెయిల్ పెట్టించారని మండిపడ్డారు. బుద్ధి జ్ఞానం ఉన్న వాళ్ళు ఎవరు ఇలా రాష్ట్రానికి ద్రోహం చేయాలని చూడరని మండిపడ్డారు. ఇలా రాష్ట్రానికి ద్రోహం చేయాలని కుట్రలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాసిరకం మద్యం అమ్మి 3500 కోట్ల రూపాయల ప్రజల సొమ్మును జగన్ దోచుకున్నాడన్నారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వ్యవస్థలన్నీ భ్రష్టుపట్టాయన్నారు. 15 ఏళ్ల రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తర్ల చేశారని ఎమ్మెల్యే ఏలూరి మండిపడ్డారు. రాష్ట్రాన్ని బాగు చేసే బాధ్యత ప్రజలు సీఎం చంద్రబాబుపై పెడితే ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తే కీలక బాధ్యత మంత్రి పయ్యావులపై చంద్రబాబు ఉంచారని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడం చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. స్పష్టమైన అవగాహన ముందు చూపు కలిగిన ఏకైక వ్యక్తి చంద్రబాబు అన్నారు. ఎన్నడూ లేని విధంగా పొగాకు రైతులను ఆదుకునేందుకు మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు జరపటం కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెప్పేందుకు నిదర్శనం అన్నారు. 35 ఏళ్లగా క్రియాశీలక రాజకీయాల్లో మంత్రి పయ్యావుల కీలక భూమిక పోషిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామస్థాయి సమస్యల నుంచి అంతర్జాతీయ అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగిన వ్యక్తి అని కొనియాడారు. రాజకీయాలలో నూతన పంథాలో ఐకానిక్‌గా ఉన్నారని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో మైకు పట్టుకుంటే అసెంబ్లీ వణికి పోయేది. అధికారంలో మైక్ పట్టుకుంటే అపోజిషన్ మాట్లాడే అవకాశం లేకుండా అన్ని అంశాలపై స్పష్టత బాధ్యతతో చెప్పగలిగే శక్తి సామర్థ్యాలు ఉన్న వ్యక్తి పయ్యావుల అన్నారు. అనంతరం పర్చూరు మార్కెట్ యార్డులోని పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతులతో పొగాకు కొనుగోలు తీరును అడిగి తెలుసుకున్నారు. బయ్యర్లను కొనుగోలు విధానాన్ని, సమస్యలను అడిగి తెలుసుకుని రైతులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. చివర రైతు ఆకు వరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకటరావు, వైస్ చైర్మన్ శంకరశెట్టి చిరంజీవి, మండల పార్టీ అధ్యక్షులు షేక్ శంషుద్దీన్, నాయుడు హనుమంతరావు, తిరుమలశెట్టి శ్రీహరి, పొద వీరయ్య, నల్లపనేని రంగయ్య చౌదరి, తాటి నాగేశ్వరరావు, ఆర్డీఓ గ్లోరియా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్న తదితరులు పాల్గొన్నారు.

## అధిక లోడుతో వెళ్తున్న వాహనాలపై నిఘా పెంచాలి..

- రవాణా రెవిన్యూ ఆదాయం పెంచేలా సిబ్బంది పనిచేయాలి
- నిబంధనలను అతిక్రమించిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తాం
- రీజియన్ జాయింట్ కమిషనర్ శివరాం ప్రసాద్ హెచ్చరిక

**ఒంగోలు, జూలై 25. ప్రభాతవార్త**




2025 - 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రవాణా రెవెన్యూ ఆదాయంపై సిబ్బందితో రవాణా శాఖ రీజియన్ జాయింట్ కమిషనర్ శివరామ్ ప్రసాద్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. రహదారి ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా రవాణా శాఖ పనిచేస్తుందని కమిషనర్ ఎస్.శివరామ్ ప్రసాద్ అన్నారు, 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రవాణా వ్యవస్థ ద్వారా వచ్చే ఆదాయంపై ఒంగోలులోని డిటిసి కార్యాలయం నందు జిల్లాలోని రవాణా శాఖ సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు, జిల్లాలో రవాణా ఆదాయం 80శాతం రావడం జరిగిందని అన్నారు, పన్నుల ద్వారా రవాణా శాఖకు వచ్చే ఆదాయంపై సిబ్బంది మరింత దృష్టి సారించాలని సూచించారు, ప్రధానంగా జిల్లాలో అధిక లోడుతో వెళుతున్న వాహనాలపై దృష్టి సారించి కేసులు పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు, డిటిసి, ఆర్టీవో, రవాణా శాఖ అధికారులు తనిఖీలపై నిరంతరం నిఘా ఉంచాలని కోరారు, ప్రయాణికులు రహదారి భద్రతా నియమాలను తప్పక పాటించాలని అన్నారు, జిల్లాలో ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి బ్లాక్ స్పాట్స్ ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు, సెల్ ఫోన్ డ్రైవింగ్,డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని అన్నారు,లైఫ్ టాక్స్,రోడ్ ట్యాక్స్ వంటి ద్వారా వచ్చే రవాణా ఆదాయం పై దృష్టి పెట్టాలని సూచించారు.రవాణా శాఖ పై ప్రజలకు మరింత నమ్మకం పెరిగేలా సేవలు అందించాలని సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు, ఈ సమావేశంలో డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఆర్.సుశీల, మార్కాపురం ఆర్టీవో వై.చందన, ఇన్స్పెక్టర్ కిరణ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్, నేరాలపై కళాశాల విద్యార్థులకు డిఎస్పి శ్రీనివాసరావు అవగాహన సదస్సు

**సంతనూతలపాడు, జూలై 25. ప్రభాతవార్త**




గంజాయి తీసుకు రావడం, విక్రయించడం, సేవించడం నేరమని ఒంగోలు డి.ఎస్.పి. రాయపాటి శ్రీనివాసరావు హెచ్చరించారు. సంతనూతలపాడు మండలం ఏండ్లూర్ డొంక వద్ద గల ట్రిపుల్ ఐటి కళాశాల ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం విద్యార్థులకు జరిగిన ర్యాగింగ్ తదితర వాటిపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఏవో. చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ఇటీవల కళాశాలలో విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు విద్యార్థులకు ఒంగోలు డి.ఎస్.పి.ఆర్. శ్రీనివాసరావు కౌన్సిలింగ్ ఇచ్చారు. చట్టాల పట్ల ఆయన అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఎన్ డిపిఎస్. యాక్ట్ పై డిఎస్పి. శ్రీనివాసరావు ప్రత్యేక విద్యార్థులకు తెలియజేశారు. ర్యాగింగ్ పూర్తిగా నిషేధమని, ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరంగా కఠినచర్యలు తీసుకోనున్నట్టు డీఎస్పీ. శ్రీనివాసరావు హెచ్చరించారు. ఇవి టీజింగ్ చేస్తుంటే డైలీ 100 నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. కళాశాలలో కంప్లైంట్ బాక్స్‌ను ఏర్పాటు చేసినట్టు ఏమైనా సమస్యలు ఉంటే రాసి ఆయా బాక్స్‌లో వెయ్యాలన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కళాశాల ప్రాంగణమంతా డ్రోన్ సర్వే నిర్వహించి నిఘా పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సంత నూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నెక్స్‌జెన్ ఇంటర్నేషనల్ స్కూల్‌ను సైనిక్ స్కూల్ సొసైటీలో అనుసంధానించాలి - మాగుంట

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఢిల్లీ కేంద్రరక్షణశాఖా మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ని ఆయన కార్యాలయంలో శుక్రవారంఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి కలిసి ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణంలో కొప్పోలు రోడ్డులోని నెక్స్‌జెన్ ఇంటర్నేషనల్ స్కూల్‌ను ఢిల్లీలోని సైనిక్ స్కూల్ సొసైటీలో అనుసంధానం చేయాల్సిందిగా లేఖద్వారా కోరారు. తమ నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ ను సైనిక్ స్కూల్ సొసైటీలో అనుసంధానం చేయడానికి కావాల్సిన అన్ని సదుపాయాలు ప్రకాశం జిల్లా మొత్తంలో తమ స్కూల్‌కే ఉన్నవని, తమ విద్యార్థులు ఉపయోగార్థం రక్షణ శాఖ ఆధ్వర్యంలోని సైనిక్ స్కూల్, సొసైటీలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య కింద తమ స్కూల్‌ను 2026-27 సంవత్సరానికి సైనిక్ స్కూల్ సొసైటీలో అనుసంధానం చేయాల్సిందిగా సదరు స్కూల్ చైర్మన్ డాక్టర్ కే.మురళీధర్ రెడ్డి కోరిన దానిపై మాగుంట శ్రీనివాసులురెడ్డి శుక్రవారం రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసి సదరు స్కూల్‌కు అన్ని అర్హతలు ఉన్నాయని తెలిపి, సైనిల్ స్కూల్ సొసైటీలో అనుసంధానం చేసిన యెడల ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులకు నావీ,ఆర్మీలో ఉద్యోగాలలో ప్రాధాన్యత కారణంగా అనుసంధానం చేయాల్సిందిగా కోరారు. కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించి సదరుస్కూల్‌ను సైకిల్ స్కూల్‌సొసైటీలో అనుసంధానం చేయుటకు చర్యలు తీసుకుంటానని మాగుంట తెలియజేశారు.

# కేపీఐ లక్ష్యాలు- పురోగతిపై అవగాహనపై అధికారులతో కలెక్టర్ సమీక్ష

**ఒంగోలు, ప్రభాతవార్త**



ప్రభుత్వం నిర్దేశించిన కేపీఐ(కీపెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్) పై జిల్లా స్థాయి అధికారులు నిరంతరం సమగ్రంగా పర్యవేక్షణ ఉంచాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. ఆయా అంశాలలో పురోగతిని తాను కూడా ప్రతి వారం సమీక్షిస్తానని చెప్పారు. కేపీఐ లక్ష్యాలు- పురోగతిపై అవగాహన కల్పించేందుకు శుక్రవారం ప్రకాశం భవనంలో అన్ని శాఖల ఉన్నతాధికారులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో భాగంగా మన రాష్ట్రం కూడా అన్ని విధాలుగా అభివృద్ధి చెందేందుకు స్వర్ణాంధ్ర- 2047 పేరుతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. ఇందుకు ప్రధానంగా దృష్టి సారించాల్సిన అంశాలను గుర్తించి వీటిలో పురోగతి కోసం కేపీఐలను ప్రభుత్వం ఎంచుకున్నట్లు వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం నుంచే వీటి కోసం లక్ష్యాలను ప్రభుత్వం నిర్దేశించిందని కలెక్టర్ తెలిపారు. ప్లానింగ్ డిపార్టుమెంట్ నుంచి రాష్ట్ర స్థాయిలో అన్ని శాఖల ఉన్నతాధికారులకు వీటిని తెలియజేస్తారని, అనంతరం అక్కడ నుండి జిల్లాలోని ఉన్నతాధికారులకు శాఖల వారీగా ఇవి వస్తాయని, వీటిని మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆయా లక్ష్యాలను కాలానుగుణంగా(పీరియాడికల్) చేరుకునేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్లో నమోదు చేసేలా చూడాలని చెప్పారు. మండల స్థాయి అధికారులు చేస్తున్న పనులు, సాధిస్తున్న పురోగతిపై జిల్లాస్థాయి ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆన్‌లైన్‌లో రియల్ టైమ్‌లో ఈ వివరాలు కనిపిస్తూ ఉంటాయన్నారు.వీటి ఆధారంగానే సిఎం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఉన్నతాధికారులు సమీక్షలు నిర్వహిస్తారని కలెక్టర్ చెప్పారు. ఇంతటి ప్రాధాన్యం కలిగిన కేపీఐలపై అవగాహన పెంచుకొని,వాటి పురోగతిపై జిల్లా స్థాయి అధికారులు అందరూ ప్రత్యేక దృష్టిపెట్టాలని ఆమె ఆదేశించారు.

**పైళ్ళు సైతం:**

పరిపాలనలో సాంకేతిక వినియోగానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం,ఇందులో భాగంగాశాఖల వారీగా ఆయా కార్యాల యాలకు సంబంధించిన జీవోలు, సర్క్యులర్లు, ఇతర కీలక పైళ్ళను కూడా ఆన్‌లైన్‌లో పొందుపరిచేలా చర్యలు చేపట్టిందని కలెక్టర్ చెప్పారు. వీటిని ఈపీటీఎస్.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలన్నారు. ఈ సమావేశంలో జేసి ఆర్.గోపాలకృష్ణ, డీఆర్ఓ బి.చిన్న ఓబులేషు, విజిల్లా అధికారులు పాల్గొన్నారు.

6_6.qxd 7/26/2025 12:07 AM Page 1



## కొప్పెరపాడు ఉపాధి హామీ పనులలో అవినీతి జలగలు

- సామాజిక తనిఖీలలో వెలుగు చూసిన అవినీతి, అక్రమాలు
- రూ.50లక్షలు రికవరి సిఫార్సు చేసిన తనిఖీ బృంద సభ్యులు
- ప్రతి గ్రామంలోనూ ఇదే తంతు



**బల్లికురవ, జూలై 25, ప్రభాతవార్త**
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో జరిగిన అక్రమాలు, క్షేత్ర సహాయకులు చేసిన అవినీతి, గ్రామ స్థాయి నేతల దండుకున్న నిధుల దుర్వినియోగం సామాజిక తనిఖీలలో వెలుగు చూస్తుంది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని కొప్పెరపాడు గ్రామంలో 2024-2025 ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులు గురించి, వివిధ రకాల పెన్షన్లపై మంజూరుపై గత వారం రోజులుగా సామాజిక తనిఖీ బృందాలు ప్రతి గృహాన్ని సందర్శిస్తూ వారు గుర్తించిన వివిధ అంశాల గురించి కొప్పెరపాడు గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలో జరిగిన పనులలో జరిగిన, ఉపాధి పనులలో అక్రమాలు, అవినీతి, గురించి, తనిఖీ బృందం వివరించడం జరిగింది. అందులో ప్రధానంగా క్షేత్ర సహాయకుడు కుటుంబ సభ్యులు ద్వారా అధిక మస్టర్లు వేసుకుని ప్రభుత్వ సొమ్ము దాదాపు 50 లక్షల పైగా స్వాహా చేసి, దుర్వినియోగానికి పాల్పడ్డట్టు వివరించారు. ఆ సొమ్ము, తిరిగి రాబట్టే విధంగా ప్రభుత్వానికి సిఫార్సు చేశారు.అదేవిధంగా 2019లోచనిపోయిన దమ్ము నారాయణమ్మకు 2024లోమస్టర్లు వేసి డబ్బులు ఆ సొమ్మును స్వాహా చేశారు.దాదాపు గ్రామం నుండి 14 సంవత్సరాల క్రితం వివాహం జరిగి వెళ్లిన వారికి వలస వెళ్లిన వారికి మస్టర్లు వేసి ప్రజాధనం దుర్వినియోగం చేయడం,జరిగిందని గ్రామసభలో వివరించారు.ఈ సమావేశంలో ఎస్ఆర్పీ తులసినాయక్, అబ్జర్వర్కేవీరావు,ఏపీవో రమాదేవి,గ్రామసర్పంచ్ వెంకాయమ్మ,ఉపసర్పంచ్ ప్రసన్నకుమారి, కోటేశ్వరరావు, పార్టీ నేత సాంబశివరావు, వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దమ్ము అంజయ్య, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యువత అధునాతన పరిశోధనలవైపు దృష్టి సారించాలిన గొట్టిపాటి రవికుమార్

- ఎలక్ట్రిక్ వ్యవసాయ యంత్ర పరికరాన్ని తయారు చేసిన మక్కెనవారిపాలెం జడ్పీహెచ్ పాఠశాల పూర్వ విద్యార్థి టి.ఆకాష్
- వాహనాన్ని నడిపి ప్రశంసించిన మంత్రి గొట్టిపాటి



**సంతమాగులూరు , జూలై 25 ,ప్రభాతవార్త**
డీజిల్ ,పెట్రోలు ధరలు ఆకాశాన్ని అంటున్న నేటి పరిస్తితులలో అందరి చూపు ఎలక్ట్రిక్ యంత్ర పరికరాలపై దృష్టి సారించారు. ఈనేపద్యంలో మక్కినవారిపాలెంగ్రామానిక ఇచెందిన మక్కెనవారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్ది టి.ఆకాష్ వ్యవసాయానికి వినియోగకరమైన ఎలక్ట్రిక్ వ్యవసాయ యంత్ర పరికరాన్ని తయారు చేశాడు. అది ప్రయోగాత్మకంగా స్థానిక రైతులు పరిశీలించి సత్ఫలితాలు ఇవ్వడంతో శుక్రవారం నరగామ పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి స్తానికులు తీసుకుపోవడంతో టి.ఆకాష్ తయారుచేసిన వ్యవసాయ వినియోగ యత్ర పరికరాన్ని మంత్రి గొట్టి స్వయంగా పరిశీలించి నడిపి ఆకాష్ను అభినందించారు. ఈ సందర్భంగా మంనరతి గొట్టిపాటి మాట్లాడుతూ యువత అదునాతన పద్దతులపై ప్రజాప్రయోజనకరమైన పరికరాలు సృష్టికర్తలు కావాలన్నారు. ఆకాష్ను ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు అదునాతన పరిశోదనల వైపు దనృష్టి సారించాలన్నారు. అందుకు ఆవసరమైన ప్రోత్సాహన్ని తాను అందించేందుకు అన్నివేళల సిద్దంగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంతమాగులూరు వనయవసాయమార్కెట్ కమిటి అధ్యక్షులు తేలప్రోలు రమేష్, మండల టీడీపీనాయకులు చేవూరి వాసురెడ్డి, మక్కెనవారిపాలెం నాయకులు మక్కెన జగదీష్, తేళ్ల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ ఏలూరి శ్రీనివాసరావు, మెడికల్ శ్రీను, కొమ్మాలపాడు వ్యవసాయ సహకార పరపతి సంఘం అద్యక్షులు కోయి నరసింహరావు, ఏలూరి ప్రసాద్బాబు, కొమ్మాలపాడు నాయకులు మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు వయ్యకంటి మస్తాన్వలి(ఉక్కు), చెన్నుపల్లి మీరా సా, మోతాదు భాషా, కాలేషాగారి బుజ్జి,కాలేషాగారి దరియాహెస్సేన్, అబుద్ద్ హాఫీజ్(మంత్రి) కూటమి నేతలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## 453 మంది విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి ఉచితంగా సైకిళ్ల పంపిణీ

- డిసెంబర్ నాటికి 10,000 మంది విద్యార్థులకు సైకిళ్ళు
- కూటమి ప్రభుత్వంలో పాఠశాల విద్యపై ప్రత్యేక శ్రద్ధ
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్





**సంతమాగులూరు ,జూలై 25, ప్రభాతవార్త**
కూటమి ప్రభుత్వ హయాంలో మంత్రి లోకేష్ పాఠశాల విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. అద్దంకి నియోజకవర్గంలో మంత్రి గొట్టిపాటి శుక్రవారం పర్యటించారు. ముందుగా సంతమాగులూరు మండలం కొమ్మాలపాడు గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 104 మంది విద్యార్థులకు సీఎస్ఆర్ నిధులతో ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. అనంతరం మక్కెనవారిపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 349 మంది విద్యార్థినీ, విద్యార్థులకు కూడా ఉచితంగా సైకిళ్లను అందజేశారు. 6వ తరగతి నుంచి పది వరకు చదువుతున్న మొత్తం 453 మంది విద్యార్థులకు సైకిళ్లను అందించిన అనంతరం కొమ్మాలపాడు పాఠశాల ఆవరణలో మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ అద్దంకి నియోజకవర్గ పరిధిలో ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల విద్యను అభ్యసిస్తున్న సుమారు 10 వేల మంది విద్యార్థులందరికీ ఈ ఏడాది చివరి నాటికి సీఎస్ఆర్ నిధులతో సైకిళ్లను ఉచితంగా అందిస్తానని స్పష్టం చేశారు. సైకిళ్ల తొక్కడం విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో మంచిదని చెప్పిన మంత్రి, ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లోనూ సైకిళ్ల వినియోగం తగ్గిందని గుర్తు చేశారు. విద్యార్థినీ, విద్యార్థులు సైకిళ్లను వినియోగించడం వల్ల పాఠశాలకు త్వరగా రావడంతో పాటు శారీరక వ్యాయామంతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. సీఎస్ఆర్ నిధులతో సైకిళ్లు అందించిన కార్పొరేట్ కంపెనీ ఉపాధ్యక్షులు రఘురామ్ తో పాటు ఇతర కంపెనీల ప్రతినిధులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులకు మంచి వాతావరణంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యార్థులందరూ మంచి వాతావరణంలో విద్యనభ్యసించే విధంగా చర్యలు చేపట్టామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. మంచి భోజనం, మంచి బ్యాగు, నాణ్యమైన పుస్తకాలు ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు సరఫరా చేశామని తెలిపారు. గత ప్రభుత్వంలో విద్యార్థుల బ్యాగులు, పుస్తకాలపైనా బొమ్మలు వేశారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. బొమ్మలు వేసుకొని పార్టీలతో సంబంధం లేకుండా మంత్రి లోకేష్ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని, తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది చదువుతున్నా వారందరికీ నగదు జమ చేశామని చెప్పారు. సాంకేతిక కారణాలతో ఎవరికైనా పథకం అమలు కాకపోయినా వారికి కూడా నగదు అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మక్కెనపాలెం పాఠశాలలో ఆర్వో వాటర్ ప్లాంట్ అవసరమని కోరడం అధ్యాపకులు ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకురాగా, వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా అసంపూర్తి భవనాలు వెంటనే పూర్తి చేయడంతో పాటు విద్యార్థులకు అవసరం అయితే నూతన భవనాల నిర్మాణం కూడా చేపడతామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు.

### చివరి ఆయకట్టు వరకు నీరందిస్తాం

రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చివరి ఆయకట్టు వరకు నీరందిస్తామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. మేజరు, మైనరు కాల్వలను కూడా శుభ్రం చేసేవాని, పూడికతీత పనులు చేపట్టమని తెలిపారు. పూడికతీత పనులకు ఇంకా అవసరమైతే సొంత మిషన్లు పంపిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అవసరమైనా గ్రామాల రైతులు సంప్రదించాలని కోరారు. గతేడాది కూడా ఇదే విధంగా సొంత మిషన్లతో కాలువ పూడికతీత పనులు పూర్తి చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. త్వరలోనే రైతులకు కూడా రూ.20వేలు ఆర్థిక భరోసా అందించే ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సంతమాగులూరు వ్యవసాయమార్కెట్ కమిటీ అధ్యక్షులు తేల్లప్రోలు రమేష్, మండల టీడీపీనాయకులు చేవూరి వాసురెడ్డి, మక్కెనవారిపాలెం నాయకులు మక్కెన జగదీష్, తేళ్ల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ ఏలూరి శ్రీనివాసరావు, మెడికల్ శ్రీను, కొమ్మాలపాడు వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు కోయి నరసింహారావు,ఏలూరి ప్రసాద్బాబు, కొమ్మాలపాడునాయకులు మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు వయ్యకంటి మస్తాన్వలి(ఉక్కు),చెన్నుపల్లి మీరా మోతాదు భాషా,కాలేషాగారి బుజ్జి,కాలేషాగారి దరియాహెస్సేన్, అబుద్ద్ హాఫీజ్(మంత్రి) కూటమి నేతలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## నేడు మద్దిపాడు మండలంలో ఎమ్మెల్యే, జేసీ పర్యటన

**మద్దిపాడు, జూలై 25, ప్రభాతవార్త**
మద్దిపాడు మండలం మల్లవరం గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన గుడిమెట్ల మరియమ్మ కుటుంబాన్ని జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం 8గంటలకు మరియమ్మ ఇంటికి కలిసిస్తానని కార్యక్రమానికి సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ పాల్గొంటారని ఎంపీడీఓ వి.జ్యోతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని ఆమె కోరారు.

## వేస్ట్ పదార్థాల ఫ్యాక్టరీ ద్వారా వాసన తట్టుకోలేక పోతున్నాము

- తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు



**సంతమాగులూరు ,జూలై 25, ప్రభాతవార్త**
మండలంలోని మక్కెనవారిపాలెం - కొమ్మాలపాడు మధ్యలో ఉన్నటువంటి వేస్ట్ పదార్థాల ఫ్యాక్టరీ ద్వారా వాసన వస్తుందని ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని శుక్రవారం మకర పర్యటనకు వచ్చిన మంత్రి దృష్టికి గ్రామస్థులు తీసుకెళ్లగా వెంటనే అది పరిశీలించాలని తహశీల్దార్‌కు ఆదేశాలు జారీ చేయటంతో తహశీల్దార్ రవిబాబు ఫ్యాక్టరీ వద్దకు వచ్చి పరిశీలించి వెంటనే ఈ ఫ్యాక్టరీని మూసివేయాలని అలాగే ఈ ఫ్యాక్టరీ విద్యుత్ కట్ చేయాలని విద్యుత్ ఏయి దీపక్‌రెడ్డి స్థానిక అధికారులకు సూచించారు. ఈ ఫ్యాక్టరీ ద్వారా ఎంతో మంది విద్యార్థులు గ్రామస్తులు పశువులు చాలా ఇబ్బందులకు గురవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు.

## పొలంలో ఆక్రమణలు తొలగించాలని మంత్రికి విన్నపం



**సంతమాగులూరు , జూలై 25 ,ప్రభాతవార్త**
తన పొలంలో 31సెంట్లు మేర ఆక్రమించి, ఇబ్బందులకు గురిచేస్తున్నారని మక్కెనవారిపాలెం గ్రామానికి చెందిన తమ్మిశెట్టి కృష్ణ అనే దివ్యాంగుడు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎదుట ఏకరువు పెట్టారు. శుక్రవారం గ్రామంలో జరిగిన సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో కృష్ణ మంత్రికి వినతిపత్రం అందజేశారు. తమ పూర్వీకుల నుంచి తనకు య.1.431/2 సెంట్లు భూమి సంక్రమించింది. దివ్యాంగుడైన నేను ఆ భూమిని నా పక్క పొలం ఉన్న గుంజి వెంకటేశ్వరరావుకు కౌలుకు ఇచ్చినట్లు తెలిపారు.కొంత కాలం తర్వాత పొలం వెళ్లి పరిశీలించి చూడగా,నా హద్దులు(గట్లు), రాళ్లు తొలగించి ఉండటాన్ని గుర్తించాను. ఇదే విషయాన్ని కౌలుదారుడిని అడగగా బెదిరింపులకు పాల్పడినట్లు ఆవేదన వ్యక్తంచేశారు. నా సమస్యకు పరిష్కారం చూపాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. స్పందించిన మంత్రి, అక్కడే ఉన్న సంతమాగులూరు తహశీల్దార్ రవిబాబును చర్యలకు ఆదేశించారు.

## గుండ్లాపల్లి సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీఓ

- కార్యదర్శి విధులకు గైర్హాజరు కావడం పట్ల ఎంపీడీఓ ఆగ్రహం
- మండల ఉన్నత స్థాయి అధికారులకు సమాచారం ఇవ్వని సచివాలయ కార్యదర్శి
- వారం రోజుల నుంచి సచివాలయానికి హాజరుకాని కార్యదర్శి



**మద్దిపాడు, జూలై 25, ప్రభాతవార్త**
మండలంలోని గుండ్లాపల్లి సచివాలయాన్ని ఎంపీడీఓ వి.జ్యోతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో ఆమె ఉదయం 10.30నిమిషాలకు సచివాలయానికి చేరుకుని 11 గంటల వరకు సచివాలయంలో గడిపారు. ఈ క్రమంలో హాజరు పట్టి తనిఖీ చేయగా సుమారుగా 9 రోజుల నుండి గ్రామ కార్యదర్శి హాజరు వేసి ఉండకపోవడం ఆమె గమనించారు. ఈ క్రమంలో గ్రామ కార్యదర్శి విధులకు గైర్హాజరు అయినట్లు తెలిపారు. గుండ్లాపల్లి సచివాలయం కార్యదర్శి మండల పరిధిలోనే దొడ్డవరప్పాడు ఇన్‌ఛార్జ్ కార్యదర్శిగా పని చేస్తున్నారు. ఈ కార్యదర్శి పని తీరు వలన రెండు గ్రామ పంచాయతీలు పారిశుధ్యం అభివృద్ధి పనుల్లోకుంటు పడుతున్న పరిస్థితి. ఏ మండల ఉన్నత స్థాయి అధికారి ఫోన్ చేసి నాకూడా ఆ పంచాయతీ కార్యదర్శి అందుబాటులోకి రానటువంటి పరిస్థితి. గతంలో పని చేసిన వద్ద ఈ పంచాయితీ కార్యదర్శిపై అనేక ఆరోపణలు ఉన్నాయి. మండలంలో జరిగే ఏ సమావేశానికి హాజరు కానటువంటి పరిస్థితి. దీనికి ఉన్నత అధికారులు సహకరిస్తున్నారని పంచాయతీ కార్యదర్శులు ఆరోపణ. ఈ క్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది గత ఐదు రోజుల నుండి ఫోన్ ద్వారా సంప్రదించడానికి ప్రయత్నించినా అందుబాటులోకి రాలేదు. అనంతరం సిబ్బంది హాజరు పరిశీలించగా పలువురు ఉద్యోగులు విధులకు ఆలస్యంగా రావడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆన్‌లైన్లో నమోదు అయిన హాజరును పరిశీలించి సిబ్బందికి వేతనాలు ఇవ్వాలని ఆమె ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ కార్యదర్శికి షోకాజ్ నోటీసు ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. దానికి కూడా స్పందించకపోతే ఉన్నతాధికారులకు సరెండ్ చేస్తామని ఆమెఅన్నారు. ఉద్యోగులు విధులకు తప్పనిసరిగా మాజరు కావాలని సచివాలయాన్ని విడిచి వెళ్లాల్సి వస్తే మూమెంట్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట కార్యాలయ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**మద్దిపాడు, జూలై 25, ప్రభాతవార్త**
సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మద్దిపాడు ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రావణ్ కుమార్ వైద్యాధికారులకు వైద్య సిబ్బందికి సూచించారు.శుక్రవారం మద్దిపాడు ఆరోగ్య కేంద్రంలో వైద్యసిబ్బంది,ఏఎన్ఎంతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి మంగళవారం శుక్రవారం శుక్రవారం డ్రైడే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. నీరు నిలిచి ఉన్న ప్రాంతంలో బ్లీచింగ్ పిచికారి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో వాటర్ ట్యాంకర్‌ను క్లోరినేషన్ చేసి శుభ్రం చేయాలన్నారు. కొబ్బరి బోండాలు ఖాళీగా ఉన్న వాటిలో టైర్లులో దోమలకు ఆవాస్ కేంద్రాలుగా ఏర్పడతాయని తెలిపారు. గ్రామాల్లో ఇంటింటికి తిరిగి సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. గోరువెచ్చని నీటిని ప్రతి ఒక్కరు చల్లగాలం తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటిలో పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండకపోతే ప్రమాదం పొంచి ఉంటుందని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహారించకుండా ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏఎన్ఎంలు ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాలను అధిగమించాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని సూచించారు. ఏఎన్ఎంలు రోగులు పట్ల మర్యాదపూర్వకంగా ఉండాలన్నారు. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. గ్రామాల్లో పరిశుభ్రంగా ఉండేందుకు గ్రామ కార్యదర్శులను సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ బాలకోటయ్య, లలితమ్మ, రజిత, రాజేశ్వరి, దరియా, శ్రీనివాస్, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో అధ్యక్షులుగా శ్యామల కాశిరెడ్డి బాధ్యతలు స్వీకరణ

- సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తా - శ్యామల కాశిరెడ్డి



**వెలిగండ్ల, జూలై 25, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి వెలిగండ్ల పీఏసీఎస్ అధ్యక్షులుగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శ్యామల కాశిరెడ్డి మాట్లాడుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి, జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉగ్ర నరసింహారెడ్డి నాయకత్వంలో కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి ఎప్పుడూ తన సహకారం ఉంటుందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని వాటిని రైతులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. మండల ప్రజలకు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అర్హత ఉన్న రైతులకు రుణాలు మంజూరు చేసి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని తెలియజేశారు. అనంతరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కనిగిరి నియోజకవర్గ రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పీఏసీఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో పీఏసీఎస్ అధ్యక్షులు శ్యామల కాశిరెడ్డి, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సింగిల్ విండో డైరక్టర్లను ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీఅధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కనిగిరి నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, కొండు విజయభాస్కర్‌రెడ్డి, చిలకల వెంకటేశ్వరరెడ్డి, మీనిగా కాశయ్య, సానా జైపాల్‌రెడ్డి, కర్నాటి భాస్కర్‌రెడ్డి, కేసరి రమణారెడ్డి తెలిపి శుభాకాంక్షలు తెలియజేశారు.

## 30న సంతనూతలపాడులో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



**సంతనూతలపాడు, జూలై 25, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 30వ తేదీన బుధవారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరగనున్నట్లు సంతనూతలపాడు ఎంపీడీఓ డి.సురేష్‌బాబు తెలిపారు.ఈ సమావేశానికి సంతనూతలపాడు ఎంపీపీ బుడంగుంట విజయఅధ్యక్షత వహించ నున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో పలు రంగాల అభ్యున్నతిపై ఆయా శాఖల అధికారులు చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి పలు రంగాల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హాజరు కావాల్సిందిగా ఎంపీడీఓ సురేష్‌బాబు కోరారు.

## ఘనంగా శ్రావణ మాసం పూజలు ఆరంభం



**బల్లికురవ, జూలై 25, ప్రభాతవార్త**
వేదాధ్యాయ మాసంగా పేరుపొందిన శ్రావణ మాసం వస్తూ వస్తూనే ప్రజల అందరిలో ఆనందాన్ని తీసుకువస్తుంది. నూతన వధువులకు, గృహిణులకు, బ్రహ్మచారులకు, గృహస్తులకు, లౌకిక ఆనందాన్ని, పంచటమే కాక, ఆధ్యాత్మిక ఆనందాన్ని సమకూర్చేదే శ్రావణం. పచ్చని పల్లె సీమలలో లోగిలి పసుపు, కుంకుమలతో, పచ్చని మామిడాకుల తోరణాలతో ఏర్పడిన లక్ష్మీ శోభతో ఉజ్వలంగా ప్రకాశిస్తుంటాయి. ఈ సందర్భంగా గ్రామ దేవతలైన పోలేరమ్మ తల్లి, అంకమ్మ తల్లి, రేణుకమ్మ తల్లి, దేవాలయాలలో అమ్మవారి మూలవిరాట్లను సర్వాంగ సుందరంగా అలంకరిస్తుంటారు. ఈ మాసంలోనే పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మీ వ్రతం ఆచరిస్తారు. పూర్ణిమనాడు ఆడ పిల్లలందరూ తమ సోదరులకు రాఖీ కట్టి సోదర ప్రేమను పంచుకుంటూ ఆనందం పొందుతుంటారు. లక్ష్మీదేవికి, శివునికి అత్యంత ప్రీతిపాత్రమైన మాసంగా శ్రావణమాసాన్ని, వేదాలలో సైతం అభివర్ణించారు. ఈ సందర్భంగా పల్లె సీమలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకుని భక్తి భావంతో పులకించిపోతున్నాయి. తొలి శుక్రవారం సందర్భంగా అమ్మవారి దేవాలయాలలో సాయంత్రం వేళ ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కొనసాగింది.

## విద్యార్థులకు విద్యాసామాగ్రి బహుకరించిన గుంటిమడుగు



**సీఎస్‌పురం, జూలై 25, ప్రభాతవార్త**
ఆనికాలపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు విద్యాసామాగ్రి నోట్ పుస్తకాలు, కాఫీ రైటింగ్ బుక్స్ ఎక్కాల పుస్తకాలు,పలకలు,పెన్నులు,పెన్సిళ్లు, ఆనికాలపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు చింతలపూడి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు దాత గుంటిమడుగు శ్రీనివాసవర్మ సహకారంతో పాఠశాలలోపంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆనికాలపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె.భారతి, ఉపాధ్యాయురాలు ఎన్‌వీఎస్‌వీ అలేఖ్య, ఎస్‌కే చైర్‌పర్సన్ ఎస్‌కే అఫ్రోజ్, అంగన్‌వాడీ కార్యకర్త షేక్ షహనాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మ్యుటేషన్ నిమిత్తం పేర్నమిట్టలో భూములను పరిశీలించిన తహశీల్దార్ నారాయణరెడ్డి వెల్లడి



**సంతనూతలపాడు, జూలై 25, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట పరిధిలోని ఆశ్రమం సమీపంలో గల అర్జీదారులకు సంబంధించి సర్వే నెంబర్లు 191, 2024, 274 లలోగల భూములను మ్యుటేషన్ నిమిత్తం శుక్రవారం నాడు సంతనూతలపాడు తహశీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వీఆర్వోకుసుకుర్తి,జాలయ్య,అర్జీ దారులు పాల్గొన్నారు.

## పేర్నమిట్టలో నూకతోటి నూకయ్యకు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ఘన నివాళులు



**సంతనూతలపాడు, జూలై 25, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట శాంతి నగర్లో మృతి చెందిన నూకతోటి నూకయ్య(67)కు శుక్రవారం నాడు సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ ఘన నివాళులర్పించారు. నూకయ్య మృతదేహాన్ని ఎమ్మెల్యే విజయ్‌కుమార్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నూకయ్య కుమారులు ఈశ్వరరావు, మురళిలకు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంతనూతలపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కందుకూరి వెంకటేశ్వరరావు అలియాస్ బాబు, కార్పొరేటర్లు నూకతోటి మస్తానమ్మ ఈశ్వరరావు, ఈదర వెంకట సురేష్‌బాబు, నాగరాజు, మాజీ ఎంపీపీలు దుంపా చెంచిరెడ్డి, వివరం గోవిందు, మాజీ సొసైటీ అధ్యక్షులు దుంపా యల్లమందారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వాసేపల్లి వెంకటేశ్వరరెడ్డి, జనసేన, టీడీపీ పార్టీ నాయకులు గొర్రెపాటి శ్రీనివాసరావు, కందుకూరు ఆంజనేయులు, కామేపల్లి శ్రీనివాసరావు, చల్లా కృష్ణ, పేర్నమిట్ట శ్రీనివాసరావు తదితరులు నూకతోటి నూకయ్యకు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## పీ-4 బంగారు కుటుంబాలపై మంగమూరు ఎస్సీ,ఎస్టీ కాలనీలను సందర్శించిన ఎంపీడీఓ సురేష్‌బాబు బృందం



**సంతనూతలపాడు, జూలై 25, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం మంగమూరు గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలలో సచివాలయం సిబ్బంది సేకరిస్తున్న పీ4 బంగారు కుటుంబాలు డేటాను శుక్రవారం నాడు సంతనూతలపాడు ఎంపీడీఓ డి.సురేష్‌బాబు పరిశీలించారు. దీనిపై సిబ్బందికి ఎంపీడీఓ సురేష్‌బాబు తగు సూచనలు ఇచ్చారు. సచివాలయ సిబ్బంది, మార్గదర్శకులతో ఎంపీడీఓ సురేష్‌బాబు సమీక్ష నిర్వహించి దీనిపై ప్రత్యేక విధివిధానాలను ఆయన తెలియజేశారు.పగడ్బందీగా పీ4 బంగారు కుటుంబాల సర్వేను నిర్వహించాలని ఎంపీడీఓ సురేష్‌బాబు పేర్కొన్నారు.

## ఎల్ ఓ సి అందజేసిన మంత్రి గొట్టిపాటి



**సంతమాగులూరు , జూలై 25 ,ప్రభాతవార్త**
సంతమాగులూరు మండలంలోని చవిటిపాలెం గ్రామానికి చెందిన మూడు సంవత్సరాలు వయసు గల జంజనం కుశల కుమార్‌కి పుట్టుకతో వినికిడి లోపం ఉండడంతో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వైద్య ఖర్చులు నిమిత్తం సి ఎం ఆర్ ఎఫ్ నిధులు లక్షా యాభైవేల రూపాయలు మంజూరు అయినట్లు తెలిపారు.శుక్రవారం సాయంత్రం చిలకలూరిపేటలో ఉన్న మంత్రిరవికుమార్ నివాసగృహంలో బాధితులకు లెటర్‌ను అందజేశారు.ఈ సందర్భంగా భాధిత తల్లిదండ్రులు మంత్రిరవికుమార్‌కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## ఎస్సీ హాస్టల్‌లో అగ్ని ప్రమాదం

- బాలుడికి తీవ్ర గాయాలు
- మెరుగైన వైద్యం కోసం రిమ్స్‌కి తరలింపు
- హాస్టల్ సిబ్బందిపై నిర్లక్ష్య ఆరోపణలు



**సింగరాయకొండ, జూలై 25, ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని బాలుర ఎస్సీ హాస్టల్‌లో శుక్రవారం రాత్రి ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో టంగుటూరు మండలానికి చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి స్వర్ణ అంజి తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాద సమయంలో మంటల్లో చిక్కు కున్నబాలుడిని తోటి విద్యార్థులు మరియు స్థానికులు వెంటనే రక్షించి సింగరాయకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు (జీజీహెచ్) తరలించారు.ఈ ఘటనపై విద్యార్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.హాస్టల్ వార్డెన్ మరియు వాచ్‌మెన్ విద్యార్థుల పట్ల నిరక్ష్యంగావ్యవహరిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. పర్యవేక్షణ లోపమే ఈ దుర్ఘటనకు కారణమని తల్లిదండ్రులు,స్థానికులు మండిపడుతున్నారు.ప్రమాద సమాచారం అందుకున్న రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ నాయక్ వెంటనే ఆసుపత్రికి చేరుకుని బాలుని పరామర్శించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం 108 అంబులెన్స్‌లో స్వయంగా ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌కి తీసుకెళ్లారు.అక్కడ వైద్యులను కలిసి అత్యుత్తమ వైద్యంఅందించాల్సిందిగా సూచించారు.ఘటనపై ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రావినూతల కోటి మాదిగ, మండల అధ్యక్షుడు రావినూతల వెంకటేష్ తదితరులు హాస్పిటల్ కు వెళ్లి గాయపడిన బాలుడిని పరామర్శించారు.

## ఘనంగా మహిళా భక్తుల లలితా సహస్రనామ పఠన మహోత్సవం

**పెద్దదోర్నాల, జులై 25, ప్రభాతవార్త**



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆధ్యాత్మిక వైభవం చాటే విధంగా పెద్దదోర్నాల ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 108 మంది మహిళా భక్తులతో లలితా సహస్రనామ పఠన మహోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం వాసవి అమ్మవారిని కీర్తిస్తూ ఎంతో ఆధ్యాత్మికంగా ఆలయమంతా పుణ్య ధ్వనులతో మార్మోగింది.

## కూటమి పాలనలో ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలన్నదే లక్ష్యం

### - ప్రజలనడిగి పాలన గురించి ఆరా తీసిన మంత్రి

### - విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్

**సంతమాగులూరు, జులై 25 ,ప్రభాతవార్త**



గత విధ్వంస పాలన నుండి రాష్ట్ర ప్రజలను విముక్తులను చేసి కూటమి పాలనలో ప్రతి కుటుంబాన్ని సంతోషంగా ఉంచాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటిరవికుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంవత్సర పాలనపై ప్రజా భిప్రాయ సేకరణ ప్రజల అవసారలను తెలుసుకునేందుకు ప్రారంభించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సంతమాగులూరు మండలం కొమ్మాలపాడు, మక్కెనవారిపాలెం గ్రామాలలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లిన మంత్రి గొట్టిపాటి ప్రజలకు అందుతున్న,ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల లబ్ధిగురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి తీరుతుందన్నారు. అందులో భాగంగా సామాజిక పించన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అనాన క్యాంటిన్లు తెరవడం, తల్లికి వందనం కార్యక్రమం ద్వారా కుటుంభంలో చదువుకునే పిల్లలందరికి తల్లు ఖాతాలోకి నగదు జమచేయడం లాంటి కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా అమలు చేసే విధంగా చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంతమాగులూరు వనయవసాయమార్కెట్ కమిటి అధ్యక్షులు తేలప్రోలు రమేష్, మండల టీడీపీనాయకులు చేవూరి వాసురెడ్డి, మక్కెనవారిపాలెం నాయకులు మక్కెన జగదీష్, తేళ్ల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ ఏలూరి శ్రీనివాసరావు, మెడికల్ శ్రీను, కొమ్మాలపాడు వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు కోయి నరసింహరావు, ఏలూరి ప్రసాద్‌బాబు, కొమ్మాలపాడు నాయకులు మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు వయ్యకంటి మస్తాన్‌వలి(ఉక్కు), చెన్నుపల్లి మీరా సా, మోతాదు భాషా, కాలేషాగారి బుజ్జి,కాలేషాగారి దరియాహుస్సేన్, అబుద్ల్ హాఫీజ్(మంత్రి) కూటమి నేతలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## 46 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి

**సంతమాగులూరు , జులై 25 ,ప్రభాతవార్త**



46 మంది లబ్ధిదారలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటి రవికుమార్అద్దంకి నియోజకవర్గం, సంతమాగులూరు మండలంలో శుక్రవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల అమలును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 46 మంది లబ్ధిదారులకు చెక్కులను, ఎల్ఓసీలను మంత్రి గొట్టిపాటి పంపిణీ చేశారు. మక్కెనవారిపాలెం గ్రామంలో రూ.30 లక్షలతో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లను మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో సంతమాగులూరు వ్యవసాయమార్కెట్ కమిటి అధ్యక్షులు తేలప్రోలు రమేష్, మండల టీడీపీనాయకులు చేవూరి వాసురెడ్డి, మక్కెనవారిపాలెం నాయకులు మక్కెన జగదీష్, తేళ్ల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ ఏలూరి శ్రీనివాసరావు, మెడికల్ శ్రీను, కొమ్మాలపాడు వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు కోయి నరసింహారావు, ఏలూరి ప్రసాద్‌బాబు, కొమ్మాలపాడు నాయకులు మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు వయ్యకంటిమస్తాన్‌వలి(ఉక్కు), చెన్నుపల్లి మీరామోతాదు భాషా, కాలేషాగారి బుజ్జి,కాలేషాగారి దరియాహుస్సేన్, అబ్దుల్‌హాఫీజ్(మంత్రి) కూటమి నేతలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యాశక్తి విధానాన్ని రద్దు చేయాలి.. ప్రభుత్వం పునరాలోచించాలి

### - ఎస్టియు జిల్లా అధ్యక్షులు ఎర్రయ్య

**మార్కాపురం రూరల్, జూలై 25,ప్రభాతవార్త**



ఉన్నత పాఠశాలలో విద్యాశక్తి విధానాన్ని రద్దు చేయాలని దీని వలన విద్యార్థులు ఆటల ఆడుకోవలసిన సమయంలో సాయంత్రం నాలుగు గంటల నుంచి 5గంటల వరకు ఆటల ద్వారా శారీరక పెరుగుదల కలుగుతుందని బలవంతంగా విద్యార్థులు క్లాసెస్ విద్యాశక్తిగా చేస్తే వారు మానసిక వత్తిడి గురవుతారని ఈ విధానంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఎస్టియు జిల్లా అధ్యక్షులు కె ఎర్రయ్య ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మార్కాపురం మండలం శాఖ ఆధ్వర్యంలో రెండవ రోజు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా రాయవరం, గజ్జలకొండ ఉపాధ్యాయుల యొక్క సంఘ సభ్యత్వ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల యొక్క సమస్యలను సేకరించడమైనది. బదిలీ అయిన ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతా పుస్తకాలను సంబంధిత సెక్షన్ల బదిలీ చేయాలని కోరడమైనది. బదిలీలకు ముందే క్యాడర్ స్ట్రెంత్, పదోన్నతులు సంబంధించిన విషయాలను ఆర్థిక శాఖ అనుమతి పొందిన తర్వాతే బదిలీలు చేపట్టారు, కానీ మళ్లీ ఇప్పుడు వీరియొక్క బదిలీల సంబంధించిన అంశాలను క్యాబినెట్ ఆమోదం పొందాలి, సిఎం సంతకం కావాలి, ఆర్థికశాఖ ఆమోదం పొందాలని చెప్పటము చాలా విడ్డూరంగా ఉందన్నారు. ముందు ఆర్థికశాఖ అనుమతి తీసుకున్న తర్వాతనే వెంటనే బదిలీలు చేయడం జరిగింది. ఇది చట్టం దెబ్బతీసేటువంటి విధానం.మళ్లీ ఇప్పుడు కొత్తగా ఆర్థికశాఖ ఆమోదం పొందాలని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని కోరడమైనది. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు తూంపాటి వెంకట రమణ,మండలశాఖ నాయకులు డిజె ప్రభాకర్‌రెడ్డి, కె సురేంద్ర, కుందురు రామకృష్ణారెడ్డి, పత్తిపాటి హనుమంత ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ సీటు సాధించిన వాసవి విద్యార్థి సాయి వెంకట నిఖిల్

**మార్కాపురం రూరల్, జూలై 25, ప్రభాతవార్త**



మార్కాపురం పట్టణంలోని స్థానిక వాసవి విద్యానికేతన్ విద్యార్థి మంకు సాయి వెంకట నిఖిల్ జవహర్ నవోదయ విద్యాలయం నందు సీటు సాధించడానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుందెపు రంగయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కె రంగయ్య మాట్లాడుతూ ప్రత్యేక కృషి చేసే ఎవరైతే పని అయినా సులువుగా సాధించవచ్చని, కష్టేఫలి అని కొనియాడారు. ముఖ్యంగా ఈ సీటు చాలా క్లిష్టమైనది ప్రస్తుతం జోనల్ వైజ్ ఆర్యన్‌లో కేవలం 75సీట్లు ఉండగా ఒక విభాగం నుండి ఒక సీటు మా విద్యార్థి నిఖిల్ సాధించడం మాములు విషయం కాదని పేర్కొన్నారు. సీటు సాధించిన విద్యార్థి నిఖిల్, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## హరిహర వీరమల్లు చిత్ర యూనిట్‌పై కేసు నమోదు చేయాలి

### - మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్

**మార్కాపురం రూరల్, జూలై 25, ప్రభాతవార్త**





దేశంలో మత సామరస్యం దెబ్బతీసేందుకు సంబంధంలేని కాల్పనిక కథతో సినిమా తీసి ప్రజల్లో గందరగోళం సృష్టించడానికి ప్రయత్నం చేసినందుకు హరిహర వీరమల్లు చిత్ర యూనిట్‌పై కోర్టు సుమోటోగా స్వీకరించి కేసులు నమోదు చేయాలని మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ కోరారు. వాస్తవాలకు పొంతన లేకుండా ఔరంగజేబు 16వ శతాబ్దంలో గోల్కొండపై దాడి చేస్తే 13వ శతాబ్దానికి చెందిన హరిహర వీరమల్లుతో పోరాటం ఏంటని, ఇది పూర్తిగా నిరాధారమైన అవాస్తవాలతో కూడిన సినిమా అని ఆయన దుయ్యబట్టారు. వాస్తవానికి ఔరంగజేబు 1687 లో గోల్కొండను దండయాత్ర చేసినప్పటికి ఆయన వయసు 60 సంవత్సరాలు పైనే ఉంటుందని, హరిహర వీరమల్లు చనిపోయి అప్పటికి 200 సంవత్సరాలు అయిందని మరి ఔరంగజేబు, వీరమల్లు యుద్ధం ఎలా చేశారు? చార్మినార్ 1591లో కట్టారని, హరిహర వీరమల్లు 1355 లో చనిపోయారని అన్నారు. ఆ సినిమాలో చార్మినార్ దగ్గర యుద్ధం ఎలా జరిగింది..? ఇవన్నీ కల్పితమైన, ప్రజల మనోభావాలను రెచ్చగొట్టి డబ్బులు సంపాదించే ఉద్దేశ్యంతో చేసిన ప్రయత్నం మాత్రమేనన్నారు. ఒకవర్గం వారిపై విషం కక్కుతూ తీసిన సినిమా మాత్రమే అని మేము భావిస్తున్నాము. పైగా సినిమా రిలీజ్ అయిన వెంటనే పేపర్లలో యుద్ధం ప్రారంభం అయినట్లు సినిమాకు నెగిటివ్ చేసే వారిపై దాడులు చేయమనడం ఏమిటని అన్నారు. ఇటువంటి వాటిని వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రజలు మతసామరస్యంతో కలిసికట్టుగా ఉండాల్సిన అవసరం ఉంది. కూటమి ప్రభుత్వం వెంటనే కల్పించుకుని సినిమాపై నిషేధం విధించాలని, సినిమా యూనిట్ మరియు పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు సినిమా కల్పితమైనదని ప్రకటించి, దేశభక్తులు ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రాధమిక పాఠశాలకు బీరువా వితరణ

**అద్దంకి ,జులై 25, ప్రభాతవార్త**



రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో,రోటరీ కార్యదర్శి అళహరి హరిప్రసాద్, వారి తండ్రి అళహరి వెంకటసుబ్బయ్య జ్ఞాపకార్ధం, చక్రాయపాలెం మండల ప్రాథమిక పాఠశాలకు 7000/ రూపాయలు విలువైన ఇనుప బీరువా అంద చేశారు. ఈ కార్యక్రమంలో, పాఠశాల హెచ్ఎం పసుమర్తి అనూష, జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెవి శ్రీనివాసరావు, రోటరీ కార్యదర్శి అళహరి హరిప్రసాద్, మాజీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, మలాది శ్రీనివాసరావు, అన్నంగి సుబ్బారావు, కాకర్ల వెంకటేశ్వర్లు, సంకా బాబు, తమ్మన శ్రీనివాసరావు, అంజాద్ బాషా, ఉపాధ్యాయినులు పిన్నింటి సీతాదేవి, కోట రామలక్ష్మమ్మ, పి. పద్మినిలత తదితరులు పాల్గొన్నారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ రోటరీ వారు ప్రతి పాఠశాల అవసరాలు గుర్తించి, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నారని భవిష్యత్ లో కూడా ఇంకా మంచి సేవలు చేయాలని పేర్కొన్నారు. రోటరీ ప్రపంచ వ్యాప్తంగా ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాలలో ముందుంటున్నదని సెక్రటరీ హరి ప్రసాద్ పేర్కొన్నారు. అనంతరం దాత హరి ప్రసాద్‌ని పాఠశాల ఉపాధ్యాయినులు శాలువాతో సత్కరించారు.

## చైన్ స్నాచింగ్‌ల కేసులను రోజులలోనే చేదించిన, అద్దంకి రూరల్ పోలీస్ సిబ్బంది

### - విధి నిర్వహణలో సాంకేతికతను ఉపయోగించి చాకచక్యంగా కేసులను పరిష్కరించిన అద్దంకి రూరల్ సీఐ ఎస్సైలు సిబ్బంది

### - రివార్డులు ప్రకటించిన బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి





**కొరిశపాడు , జులై 25 ప్రభాతవార్త**





గత రెండు నెలలుగా జిల్లాలు చైన్స్ స్నాచింగ్ కేసుల గురించి చీరాల డి.ఎస్.పి ఎస్ డి మొయిన్ శుక్రవారం అద్దంకి రూరల్ సీఐ పోలీస్ స్టేషన్లో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డి.ఎస్.పి. మొయిన్ ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన కొరిశపాడు గ్రామంలో గత వారం టిఫిన్ హోటల్ నిర్వహించు కుంటూ జీవనం సాగిస్తున్న ఒక మహిళపై ఇరువురు దుండగులు దాడి చేసి ఆమె మెడలోని గొలుసును దొంగిలించిన సంఘటన తో మండలంలోని మహిళలు భయబ్రాంతులకు గురి అయ్యారు. అలాగే గత నెలలో వేమూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళ ఇంటి ముందు ముగ్గులు వేస్తుండగా ఆమె మెడలో నీ బంగారు గొలుసును కూడా దుండగులు ఈ విధంగానే సంగ్రహించారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ తుషార్ దూడీ ఈ దొంగతనాలపై దృష్టి పెట్టి తన నేతృత్వంలో అద్దంకి రూరల్ సీఐ డీ మల్లికార్జునరావు కొరిశపాడు ఎస్ఐ వై సురేష్, మేదర మెట్ల ఎస్సై మహమ్మద్ రఫీ, జె. పంగులూరు ఎస్సై వినోద్ బాబు లతో ఒక ప్రత్యేక బృందాన్ని ఈ కేసును చేదించడానికి ఏర్పాటు చేశారు. ఆనాటి నుంచి వర్షాలు పడుతున్న ఈ కేసును చాలెంజ్‌గా తీసుకున్న మల్లికార్జున రావు తన సిబ్బందితో అత్యున్నత సాంకేతికతను ఉపయోగించి కేసును పరిష్కరించేందుకు తీవ్రంగా శ్రమించారు. ఈ నేపథ్యంలో శనివారం మంగళగిరి ఫ్లై ఓవర్ సమీపంలో దుండగుల సమాచారం తెలుసుకొని సిబ్బందితో కలిసి ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేశారు, వారి నుంచి 58 గ్రాముల దుంగిలించిన బంగారు నగలు వీటి విలువ సుమారు నాలుగున్నర లక్షల దాకా ఉంటుం దన్నారు. అలాగే వీరి నుంచి ఒక మోటార్ బైకును కూడా స్వాధీనపరుచుకున్నారు వీరిద్దరిలో మేకల హరీష్ అనే వ్యక్తి గతంలో తెలంగాణలో పలు దొంగతనాలకు పాల్పడి పలు కేసులలో కూడా ముద్దాయిగా ఉన్నారు. అక్కడ తన మీద కేసులు ఎక్కువ కావడంతో ముఖం గుంటూరుకు మార్చి తన పాత వాసనాలు విడవకుండా గుంటూరులో షేక్ యాసిన్ అను యువకుడినికలుపుకొని దొంగతనాలు చేస్తున్నారన్నారు.ఇతను గతంలో కారుడ్రైవర్‌గా పనిచేస్తుండడంతో ఇంటిలోని కుటుంబ సభ్యులకు నైట్ డ్యూటీకి వెళ్తున్న అని చెప్పి దొంగతనాలకు పాల్పడుతుంటాడు, రాత్రులు జనసంచారం తక్కువగా ఉంటుంది కాబట్టి రాత్రి నుంచి వీరిని ఉదయం 6 గంటల లోపే ఈ గొలుసు దొంగతనాల చేస్తుంటాడు ఆ వచ్చిన సొమ్ముతో జల్సాలు చేస్తూ బెట్టింగులు పాల్పడుతుంటాడు అని తెలిపారు. వీరిని దొంగతనం జరిగిన నాలుగైదు రోజులలోనే మెరుగైన పనితీరు ప్రదర్శించి అదుపులోకి తీసుకున్న తమ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తున్న అన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ తుషార్ డూడీ రూరల్ సీఐ మల్లికార్జున్ రావుకు, కొరిశపాడు, మేదరమెట్ల, జె.పంగులూరు ఎస్సైలు, వై సురేషు, ఎస్కే మహమ్మద్ రఫీ, వినోద్ బాబు, సిబ్బంది వెంకటేష్ నాగరాజు మత్తయ్యలకు ప్రకటించిన రివార్డులను డిఎస్పి మొయిన్ అందజేశారు.

## వసతి గృహాలను తనిఖీ చేసిన సివిల్ జడ్జి ఏ ఓంకార్

**గిద్దలూరు, జూలై 25 ప్రభాతవార్త**





గిద్దలూరు పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహం, బిసి బాలికల వసతిగృహం, ఎస్సి కళాశాల బాలుర వసతిగృహాలను గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ ఓంకార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గతంలో తనిఖీ చేసినప్పుడు గుర్తించిన హాస్టల్‌లోని లోపాలను హాస్టల్ అదికారులు సరిచేసుకుని హాస్టల్‌లను ఆధునీకరించినందుకు జడ్జి ఏ ఓంకార్ హర్షం వ్యక్తం చేశారు. బిసి బాలికల వసతి గృహంలో ఇంకుడు గుంతలు లేనందు వలన నీరు నిలిచిపోవడాన్ని గుర్తించిన జడ్జి ఏ ఓంకార్ సరిచేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సి బాలికల వసతి గృహం సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ ఎన్ అమ్మాజీ, బిసి బాలికల వసతిగృహం సంక్షేమాధికారి పార్వతీ బాయ్, విద్యార్థులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## డెంగ్యూతో అప్రమత్తంగా ఉండాలి

**తాళ్లూరు, జులై 25, ప్రభాతవార్త**



ప్రజలు డెంగ్యూతో అప్రమత్తంగా ఉండాలని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని తూర్పు గంగవరం పీహెచ్‌సీ వైద్యాధికారిణి కావలి మౌనిక కోరారు. శుక్రవారం ఆమె తూర్పు గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బొద్దికూరపాడు, చింతలపాలెం గ్రామాలలో డెంగ్యూ వ్యాధిపై, దోమలతో కలిగే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. డెంగ్యూ మాసోత్సవంలో చేయాల్సిన కార్యక్రమాల గురించి సిబ్బందికి సూచించారు. అనంతరం డెంగ్యూ వ్యాధి నివారణ ప్రతిజ్ఞ చేయించారు. వైద్యాధికారిణి మౌనిక మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి పరిసరాల్లో చెత్తాచెదారం నిల్వ లేకుండా ఉండాలన్నారు. జ్వరం వచ్చి తగ్గకుంటే వెంటనే పీహెచ్‌సీకి వెళ్లి రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. వైద్యుల సూచనల మేరకు మందులు వాడుకోవాలన్నారు. డెంగ్యూ కలిగించే ఏడీస్ దోమ మంచి నీటిలో పెరుగుతుందని, వ్యాప్తి చెందకుండా వారానికి ఒక్క సారి నీటి పాత్రలను శుభ్రం చేసుకోవాలన్నారు. వేడి ఆహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## దోమలపై సమరభేరి అవగాహన

**ఒంగోలు - ప్రభాతవార్త**



త్రోవగుంట జిపిటి పొగాకు గ్రేడింగ్ కంపెనీలో మహిళలకు డెంగ్యూనివారణ మాసోత్సవాలలో భాగంగా అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎపి ఫార్మాసిస్ట్ యూనియన్ మాజీ రాష్ట్రఅధ్యక్షులు ఫార్మశీ ఆఫీసర్ యంపి రత్నకుమార్ మాట్లాడుతూ డెంగ్యూ జ్వరం ,డెంగ్యూ హెమరేజ్ జ్వరం ,డెంగ్యూ షాక్‌సింద్రోమ్ రకాలకు ఈ వ్యాధి హఠాత్తుగా వచ్చి తీవ్రమైన జ్వరంతో మొదలవుతుంది. లక్షణాలు కండ్లు కనిపించలేని పరిస్థితి ఎముకల్లో,కండరాల్లో భరించలేని నొప్పి ,శరీరంపై పొక్కులు (రాష్‌లు) వస్తాయి. వాంతులు ,వికారం రక్తంతో కూడిన మల విసర్జన వివిద శరీర భాగాలలో రక్తస్రావం ఈ వ్యాధి ప్రమాదకర లక్షణలు. చిన్నగా ,నల్లగా ఉండే ఈ దోమ తెల్లని మచ్చలు కలిగి ఉంటుంది. వీటిని టైగర్ దోమలు అని కూడా అంటారు. అనాఫిలిస్ అనే ఆడ దోమకాటు వలన ప్లాస్మోడియం జాతికి చెందిన క్రిముల వలన మలేరియా జ్వరం వస్తుంది. క్యూలెక్స్ అనే ఆడ దోమ ఫైలేరియా జ్వరం వస్తుంది. క్యూలెక్స్ వలన మెదడువాపు వ్యాధి వస్తుంది. 2 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల లోపు పిల్లలు ఈ వ్యాధి భారిన పడుతారు. దోమకాటుకు గురికాకుండా దోమతెరలు ,ఇండ్ల కిటికీలకు తలుపులకు జాలీలు బిగించడం ఇంటి బయట నీటి నిల్వలు లేకుండా ఉంచడం,నీటి తొట్టెలను వారానికి ఒకసారి ఖాళీ చేసి నింపుకోవడం దోమల నివారణకు రాత్రి పూట ఇండ్లలో మస్కిటో రీఫిల్స్‌ను వాడటం డెంగ్యూ వ్యాధిని అరికడదాం. ఈ కార్యక్రమంలో అద్దంకి అలరాజు పాల్గొన్నారు.

## విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలి

**సింగరాయకొండ, జూలై 25,ప్రభాతవార్త**



పాఠశాల దశ నుంచే విద్యార్థులు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండి, సత్ప్రవర్తనతో మెలగాలని సింగరాయకొండ సీఐ చావా హాజరత్తయ్యఅన్నారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలోఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ అంశంపై విద్యార్థులకు వివరించారు. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీఐ హాజరత్తయ్య మాట్లాడుతూ, ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు మార్గదర్శనంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. విద్యార్థులు మంచి-చెడు స్నేహితుల మధ్య తేడా గ్రహించాలని, శీలవంతమైన జీవనశైలి అవలంబించాలని వివరించారు. విద్యతో పాటు సామాజిక అంశాలపై కూడాఅవగాహన పెంచుకోవాలనిసూచించారు. ఈవ్ టీజింగ్, గుడ్‌టచ్-బ్యాడ్‌టచ్, మాదక ద్రవ్యాల వినియోగం, గంజాయి ప్రభావం, సోషల్ మీడియా యాప్స్ దుర్వినియోగం, ఆన్‌లైన్ మోసాలపై పూర్తిస్థాయి అవగాహన అవసరమని తెలిపారు. విద్యార్థులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే మూడు నుండి ఆరు నెలలు జైలు శిక్ష పడుతుంది అని హెచ్చరించారు. ఇలాంటి చర్యల వల్ల విద్యార్థులు అపరిచిత ప్రమాదాలనుంచి తమను తాము రక్షించుకోగలరన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కళాశాల ప్రిన్సిపాల్, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## క్రమశిక్షణ,నిబద్ధతతోనే విజయం సాధ్యం - ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి

**సింగరాయకొండ, జూలై 25,ప్రభాతవార్త**



క్రమశిక్షణ (డిసిప్లిన్), నిబద్ధత (డెడికేషన్) ఉంటే ఎంతటి పెద్ద విజయాన్నైనా సాధించవచ్చని ఐపీఎస్ అధికారి ఎం. ఉదయ్ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మూలగుంటపాడు గ్రామంలోని శ్రీ విద్యానికేతన్ హై స్కూల్ ఆవరణలో 'మై రోల్ మోడల్' పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు తమ జీవిత లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకుని క్రమశిక్షణతో ముందుకు సాగితే ఉన్నత స్థాయికి చేరుకోవడం సాధ్యమేనన్నారు. విద్య మాత్రమే కాదు, శీలవంతమైన ప్రవర్తన కూడా వ్యక్తిత్వ వికాసానికి అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో ఇష్టాగోష్టిగా మెలిగి, వారు అడిగిన ప్రతి ప్రశ్నకు నవ్వుతూ సమాధానమిచ్చారు. అనంతరం స్కూల్ డైరెక్టర్ సైకం వెంకటేశ్వరరావు ఆయనను సన్మానించి, ఈ కార్యక్రమానికి విచ్చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాగుటూరులో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణా తరగతులు

**అర్ధవీడు, జూలై 25, ప్రభాతవార్త**



ప్రకృతి వ్యవసాయంపై శిక్షణా కార్యక్రమంలో భాగంగా రెండవరోజు శుక్రవారం మండలంలోని మాగుటూరు గ్రామంలో మార్కాపురం వ్యవసాయ సహాయ సంచాలకులు డి.బాలాజీనాయక్ ఆధ్వర్యం లో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా ప్రకృతి వ్యవసాయం సాగు చేస్తున్నటు వంటి రైతులపొలాలను సందర్శించి వారియొక్క అనుభవాలను రైతులచేత వివరించారు. ప్రకృతి వ్యవసాయం మరింత మంది రైతులు అవలంభించి పర్యావరణంలో మరియు భూమిని కాపాడాలని, ప్రకృతి వ్యవసాయం చేస్తున్నటువంటి రైతులకు సూచించారు. ప్రకృతి వ్యవసాయంపై రైతు సేవా కేంద్రం సిబ్బందికి శిక్షణ కల్పించి రైతులకు సలహాలు ఇవ్వాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు లక్ష్మీనారాయణ, బుజ్జిబాయి, జోష్ణ, మహమ్మద్, జి. శివగంగప్రసాద్, విఐఏలు, విహెచ్‌ఏలు, విఎస్ఏలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ గిరిధరశర్మ

**రాచర్ల, జూలై 25, ప్రభాతవార్త**



మంలంలోని రాచర్ల ఏబిఎం పాలెం ఎంపిపిఎస్ పాఠశాలను శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి వి గిరిధరశర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల స్థితిగతులను పరిశీలించారు. అనంతరం ఎంఈఓ గిరిధర శర్మ మాట్లాడుతూ మండలంలోని కొన్ని పాఠశాలల్లో టాయిలేట్స్ సరిగాలేవని, వాటిని తక్షణమే సరిచేయించాలని అన్నారు. పాఠశాలలో టాయిలేట్స్ అపరిశుభ్రంగా ఉండడంతో సిబ్బందిపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. తక్షణమే పాఠశాల గ్రాంట్ నిధుల నుండి ఎస్ఎంసి సహకారంతో నిధులు డ్రాచేసి సరిచేయించాలని సిబ్బందికి సూచించారు. శానిటరీ ఆయాతో టాయిలేట్స్‌ను ప్రతిరోజు శుభ్రం చేయించాలని తెలిపారు. చోళ్లవీడు జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలను తనిఖీ చేసి 10వ తరగతి విద్యార్థుల విద్యా విధానాన్ని పరిశీలించి విద్యార్థుల సిలబస్ వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి క్రమం తప్పకుండా మెనూ ప్రకారం అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం రాచర్లలోని స్పందన పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల వివరాలు సేకరించి 12(1)సి పూర్తి చేయాలని పాఠశాల యాజమాన్యానికి తెలిపారు. ఉపాధ్యాయులు బాధ్యతగా తమ విధులు నిర్వహించాలన్నారు. అనంతరం పాఠశాల రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీవీఎస్ మోటార్ సైకిల్, సీఎంఎస్ వాహనం ఢీ

### - భార్యభర్తలకు తీవ్ర గాయాలు

**కొనకనమిట్ల, జులై 25, ప్రభాతవార్త**



మండలంలోని చిన్నారికట్ల జంక్షన్ సమీపంలో శుక్రవారం టీవీఎస్‌మోటర్ సైకిల్, సీఎంఎస్ వాహనం ఢీకొని భార్య భర్తలకు తీవ్రగాయాలయ్యాయి. చిన్నారికట్లకు చెందిన సోము సుబ్బారెడ్డి సోము సుశీల అనే భార్య భర్తలు పొలం పని ముగించుకుని టీవీఎస్ ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్లేందుకు రోడ్డు ఎక్కుతుండగా పొదిలి వైపు నుంచి గిద్దలూరుకు వెళ్తున్న సీఎంఎస్ వాహనం ఢీకొంది. టీవీఎస్ నుజ్జునుజ్జైయింది. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ వాహనం క్షతగాత్రులను పొదిలి వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స చేశారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలు వైద్యశాలకు తరలించారు. ఎస్సై ప్రభాకర్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దోర్నాలలో విత్తనాలు, ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ

**పెద్దదోర్నాల, జులై 25, ప్రభాతవార్త**



పెద్దదోర్నాల మండలంలోని విత్తనాలు, ఎరువులు దుకాణాలను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, అధికారులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ఒంగోలు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సీఐలు, సీహెచ్ రవిబాబు, కే.శివ నాగ ప్రసాద్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలలో భాగంగా అనుమతులు లేని 4.02 కేజీల మిరప విత్తనాలను రూ.2,04,300 అమ్మకాలు నిలుపుదల చేయడం జరిగింది. అలాగే 11.4 మెట్రిక్ టన్నుల ఎరువులను స్టాక్ రిజిస్టర్, నిల్వకు వ్యత్యాసం ఉన్న ఎరువులను అమ్మకాలు నిలుపుదల చేసినట్లు మండల వ్యవసాయాధికారి డి.జవహర్‌లాల్ నాయక్ తెలిపారు.

## టంగుటూరు ఫొటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ సమావేశం



**టంగుటూరు రూరల్, జులై 25, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన టంగుటూరులోని కొండపిరోడ్డులో గల సాయికిరణ్ స్టూడియో లో ఫొటో గ్రాఫర్ల సమావేశం నిర్వహించారు .ఈసమావేశానికి ముఖ్య అతిధులుగా టంగుటూరు భాషా మదన్‌చంద్ర విచ్చేసి ఫొటోగ్రాఫర్లకు సలహాలు సూచనలు ఇచ్చారు. అదే విధంగాఫొటోగ్రాఫర్స్‌డే ఆగష్టు 19న కావడంతో విషయాన్ని చర్చించు కున్నారు. ఈకార్యక్రమంలోప్రెసిడెంట్‌రమేష్, వైస్‌ప్రెసిడెంట్ శ్రీహరి, సుధాకర్, పసుమర్తి దేవదాసు, కృష్ణ, కోటి, గ్రూపుసభ్యులు పాల్గొన్నారు.

వార్త CLASSIFIEDS వార్త


**MISSING**

★ This is to bring to your kind notice that, GUMMADI PADMA SRI W/o Radha Krishna Address: 1-B, KK mansion, SR Nagar, Hyderabad, our Land Sale Deed No. 2438/2005, Which was register at chirala SRO is Missing from 02-07-25. If found kindly return to the above address. (Ro.No.15530)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## సచివాలయానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే ఉగ్ర చిత్రపటాల బహుకరణ



**కనిగిరి, జులై 25, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణంలోని 8,9వ వార్డుల పరిధిలోని 5వ సచివాలయ సిబ్బందికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చిత్రపటాలను శుక్రవారం టీడీపీ క్లస్టర్ ఇన్‌ఛార్జ్, కమ్యూనిటీ వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు షేర్‌రెహమాన్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ ఉపాధ్యక్షుడు జంషీర్ అహ్మద్, మాజీ కో- ఆప్షన్ సభ్యులు షేక్ షరీఫ్, 8 వ వార్డు అధ్యక్షుడు మస్తాన్‌బాబు, బూత్ ఇన్‌ఛార్జ్ షాకీర్ అహ్మద్,రీటాఫయాజ్, షరీఫ్, కరీం, ఇమ్రాన్, వలి,నజీర్ తదితరులుపాల్గొన్నారు. టీడీపీ నాయకులు సంయుక్త భాగస్వామ్యంలో జరిగిన ఈ కార్యక్రమం,పార్టీనేతల పట్ల ప్రజల్లో ఉన్న గౌరవాన్ని ప్రతిబింబించిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## గాయం నాగార్జునరెడ్డి వర్ధంతి సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు అన్నదానం



**కనిగిరి, జులై 25, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణానికి చెందిన ప్రముఖ రియల్టర్ పల్నాటి భాస్కర్‌రెడ్డి భావమరిది గాయం నాగార్జునరెడ్డి ఆరవ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం మరపురాని సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. కనిగిరిలోని ఎస్‌కేఆర్ బధిరుల పాఠశాలలో విద్యార్థుల కోసం అన్నదానాన్ని చేపట్టిన పల్నాటి భాస్కర్‌రెడ్డి- పల్నాటి వెంకటరత్నమ్మ దంపతులు 90మంది విద్యార్థులకు ఆహారం, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ విద్యార్థులు కి.శే గాయం నాగార్జునరెడ్డిని స్మరించుకుంటూ ఆయనకు తమ దీవెనలు తెలిపారు.ఈ సందర్భంగా దంపతులు మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు.

## వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణయాదవ్‌కు ఘన సన్మానం



**కనిగిరి, జులై 25, ప్రభాతవార్త**
కనిగిరి స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎస్సీ సెల్ నాయకులు పార్టీ ఇన్‌ఛార్జ్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రకాశం జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు గాలిమూటి దేవప్రసాద్, దర్శి నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడుగల్లెపోగు ఏసుదాసు,కేశనపల్లి నాగేశ్వరరావు ,రాజారత్నంలు పార్టీ ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణయాదవ్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులను దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణయాదవ్ పిలుపునిచ్చారు.

## బల్లిపల్లిలో గ్రామ సభ పీ-4 సర్వే ఆధారంగా అర్హుల గుర్తింపు

**కనిగిరి, జులై 25, ప్రభాతవార్త**
కనిగిరి మండలం బల్లిపల్లి గ్రామ సచివాలయంలో శుక్రవారం పీ-4 సర్వేలో గుర్తించిన కుటుంబాల్లో అర్హులు, అనర్హులను గుర్తించేందుకు గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారిగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శివపార్వతి హాజరయ్యారు. పంచాయతీ కార్యదర్శి మల్లిఖార్జున, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సభ ప్రధాన ఉద్దేశం గ్రామంలో ఉన్నత స్థితిలో ఉన్న వారు దిగువ స్థితిలో ఉన్న వారికి ఆర్థిక, సామాజిక సహాయం అందించి వారిని అభివృద్ధి పథంలోకి తీసుకురావడమే సామాజిక సమానత్వం, అర్హుల ఎంపికపై గ్రామస్తులతో చర్చలు జరిపారు.

## టీడీపీ ఆర్యవైశ్య యువ నాయకులు కోట సురేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు



**కనిగిరి, జులై 25, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్య యువ నాయకులు కోట వెంకట సురేష్ కుమార్ జన్మదిన సందర్భంగా పలువురు టీడీపీ నాయకులు, ఆర్యవైశ్య ప్రముఖులు, పట్టణ ప్రజలు సోషల్ మీడియా వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కోట వెంకట సురేష్ కుమార్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖంగా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నరసింహారెడ్డి, తమ్మినేని శ్రీను, ఫిరోజ్, పైడిమర్రి సత్యనారాయణ, కొల్లూరి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు గడ్డం కోటేశ్వరరావు, అంబటి శ్రీను, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు షేక్ షరీఫ్, ఉపాధ్యాయుడు అద్దంకి రంగా, కొలివర్తి మారుతికుమార్, కొత్తూరు తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మినేని సురేంద్రరెడ్డి, అచ్చాల రవి, ఉండేలా శ్రీనివాసరెడ్డి, పిల్లి కిరణ్‌కుమార్‌రెడ్డి, పుట్లూరి కృష్ణ, యువరాజ్, కరాటపు రాజు ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**- మున్సిపల్ కమీషనర్ పి.కృష్ణమోహన్‌రెడ్డి**



**కనిగిరి, జులై 25, ప్రభాతవార్త**
వర్షాకాలం దగ్గరపడుతున్న నేపధ్యంలో సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ పి.కృష్ణమోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కనిగిరి పురపాలక సంఘ కార్యాలయంలో హెల్త్ సెక్రటరీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సచివాలయం పరిధిలో ఆరోగ్య సిబ్బందితో సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. ప్రజలకు డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులపై అవగాహన కల్పించాలని సూచించారు. తాగునీరు కాచి వడపోసి తాగాలని, బయట ఆహార పదార్థాలు తినకుండా వేడి ఆహారం తీసుకోవాలని, దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను తొలగించాలని హితవు పలికారు. పాత బాటిల్స్, టైర్లు, పాత్రల్లో నీరు నిల్వ ఉండకుండా తొలగించాలని సూచించారు. ఈ సందర్భంగా కమీషనర్, పట్టణంలోని అన్ని సచివాలయాల్లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించాలని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, హెల్త్ అసిస్టెంట్ చెన్నకేశవ, ఇతర హెల్త్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## పేదరికం లేని సమాజమే మన కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**




**దర్శి, జులై 25, ప్రభాతవార్త**
పీ-4 విజన్ 2047 సదస్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎండీఓ కార్యాలయంలో నియోజకవర్గ స్పెషల్, ఐదు మండలాల ఎంపీడీఓలు, ఎమ్మార్వోలు అధికారులకు శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ సమాజంలో పేదవారు ఉండకూడదు అన్న లక్ష్యంతో ఒక విజనరీ తీసుకొని ముందుకు వెళ్తున్నారు. అందులో భాగంగానే సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించేందుకు పీ-4 విధానాన్ని ముదుకు తీసుకువెళ్తున్నామని పేదరికం లేని సమాజం కోసం స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార వర్గాలు ముందుకు రావాలని డాక్టర్ లక్ష్మీ పిలుపునిచ్చారు. ఏడాది కాలంలో అభివృద్ధి సంక్షేమం పరుగులు తీస్తుంది. అదే స్పూర్తితో దర్శి నియోజకవర్గంలో కూడా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నాం. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి- సుబ్బారావు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్ షర్మిలరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ కైపు వెంకటకృష్ణారెడ్డి



**దర్శి, జులై 25, ప్రభాతవార్త**
ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డిని విజయవాడలోని పార్టీకార్యాలయంలో రాష్ట్ర అసంఘటిత కార్మికుల,ఉద్యోగుల చైర్మన్ దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ కైపు వెంకట కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో పంచాయతీ నిధుల రాకపోవడం విషయం అలాగే గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు జీతాలు లేక వాళ్ళు ఎదుర్కొంటున్న సమస్యల మీద అలాగే చీమకుర్తి గ్రానైట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి దర్శి నియోజకవర్గంలో రైతుల సమస్యలపై వైఎస్ షర్మిలారెడ్డితో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కైపు వెంకటకృష్ణారెడ్డి చర్చించారు. ముఖ్యంగా దర్శి నియోజకవర్గ దొనకొండ ప్రభుత్వ భూముల, దర్శి ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్, మొగిలిగుండ ఆగిపోయిన నిర్మాణ పనులతో పాటు తదితర వాటిపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై కూడా ఆమె పలు సూచనలు చేసినట్లు తెలిసింది.

## పాఠశాల గ్రంధాలయ అభివృద్ధికి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి

**- రూ.5 వేలు విలువైన పుస్తకాలు అందజేత**



**ముండ్లమూరు, జులై 25, ప్రభాతవార్త**
ముండ్లమూరు జడ్పీ ఉన్నత పాఠశాలకు రూ.5వేలు విలువగల విలువైన గ్రంథాలయ పుస్తకాలనువిద్యావేత్త,విశ్రాంత ప్రధానో పాధ్యాయులు పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి అందజేశారు. విద్యార్థుల మానసిక వికాసానికి, విజ్ఞానాభివృద్ధికి తోడ్పడే ఈ గ్రంధాలయపుస్తకాలు పాఠశాల గ్రంధాలయాన్నిమరింత పరిపుష్టిగా మార్చనున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుందుర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ పఠనం అనేది విద్యార్థి జీవితాన్ని ప్రభావితం చేసేశక్తివంతమైన సాధనం. పుస్తకాలు మాత్రమే మనల్ని లోతైన ఆలోచనల వైపు నడిపిస్తాయి. పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి అందజేసిన పుస్తకాలు మన పాఠశాల విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా మారుతుంది అని అన్నారు. సైన్స్ ఉపాధ్యాయులు తంగా శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడిన పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, పాఠశాలల విద్యార్థుల స్వాప్నాలకు మౌలిక స్తంభాలు, మంచి పుస్తకాలు వాళ్ల మేధోవికాసానికి ఉపయోగపడి ప్రయోజకులుగా తయారు చేస్తాయి. విజ్ఞానం, విలువలను పంచి విద్యార్థులను, గ్రామీణ ప్రాంతాల్లో కూడా విద్యార్థులకు మంచి గ్రంధాలయ వనరులు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో పుట్టంరాజు బుల్లెయ్య రామలక్ష్మమ్మలు ట్రస్టు పని చేస్తుందని పేర్కొన్నారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పాశం కృష్ణయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం దాత పుట్టంరాజును పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు.

## భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు

**- జిల్లా వనరుల వ్యవసాయాధికారి ఏ.శైలజ**



**ముండ్లమూరు, జులై 25, ప్రభాతవార్త**
ముండ్లమూరు మండలంలోని మారెళ్ళ గ్రామంలో జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస యోజన 2025 క్రింద ఖరీఫ్ సీజన్ నందు సాగు చేసే పంటలలో చేపట్టాల్సిన మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి ఏ.శైలజ రాణి మాట్లాడుతూ భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యం, వరి, కంది, మొక్కజొన్న, మిరప పంటలలో విత్తనం వేసే దగ్గర నుండి పంట కోత వరకు చేపట్టాల్సిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి, జీవన ఎరువుల ప్రాముఖ్యత గురించి వివరించారు. తరువాత ఏ.తిరుమలరావు మాట్లాడుతూ వ్యవసాయశాఖ పథకాలు గురించి వివరంగా తెలియజేశారు. అనంతరం శిక్షణా కరదీపికలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు బాల వెంకటయ్య, రాధారాణి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

**- హౌసింగ్ డీఈ ఎస్ సురేష్‌బాబు**



**ముండ్లమూరు, జులై 25, ప్రభాతవార్త**
మండలంలో ఇటీవల ఇళ్లు పూర్తి చేసుకున్న వారు వెంటనే మరుగుదొడ్లు నిర్మించుకోవాలని హౌసింగ్ డీఈ ఎస్.సురేష్‌బాబు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలంలోని మారెళ్ళ, గంగనపాలెం గ్రామాల్లో వారు పర్యటించి మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్‌యోజన పథకం కింద నిర్మాణంలో ఉన్న ఇళ్ళని త్వరగా పూర్తి చేసుకోవాలని,అదే విధంగా పూర్తి చేసిన ఇళ్లకి మరుగుదొడ్లు నిర్మించుకోవాలని తెలిపారు.అదే విధంగా త్వరలో సెంట్రల్ టీం వెర్ఫికేషన్‌కి వస్తున్నందున లబ్దిదారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈలు తూము వెంకటేశ్వరరెడ్డి, సీహెచ్ హనుమంతరావు, వర్క్ ఇన్స్పెక్టర్‌లు ఎస్.చెన్నకేశవులు, ఎం.రవికుమార్,ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వ్యవసాయ మార్కెట్ యార్డులు చేరువ చేసే బాధ్యత పాలక పక్షం తీసుకోవాలి

**- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**



**దర్శి, జులై 25, ప్రభాతవార్త**
దర్శి వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయాన్ని శుక్రవారం డాక్టర్ లక్ష్మీ సందర్శించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణాన్ని అక్కడ ఉన్న ఆఫీసు రూమ్స్,మీటింగ్ రూమ్స్ లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ రైతులకు సేవా కేంద్రాలుగా వ్యవసాయ మార్కెట్ యార్డులు ఉండాలని అందుకు పాలక కమిటీలు కృషి చేయాలని ఆమె కోరారు. నియోజకవర్గ కేంద్రంపైన దర్శికి వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతులు పండించిన పంటలు కొనుగోలు చేసుకునే కొనుగోలు కేంద్రంగా ప్రసిద్ది చెందాలన్నారు. రైతులకు నకిలీ లేకుండా విత్తనాలు, ఎరువులు అందించడం, అధునాతన వ్యవసాయ పరికరాల ద్వారా సాంకేతికతతో కూడిన వ్యవసాయం ద్వారా అధిక ఉత్పత్తులు సాధించేందుకు కృషి చేయడం పండిన పంటకు గిట్టుబాటు కల్పించడం వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి, దారం సుబ్బారావు,దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య,టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, మార్కెట్ యాడ్ అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు ఉన్నారు.

## గుండె సమస్య బాధితుడికి మాజీ ఎమ్మెల్యే కదిరి రూ.25 వేలు సహాయం

**సీఎస్‌పురం, జులై 25, ప్రభాతవార్త**
గుండె సంబంధిత వ్యాధితో వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాలుడు కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే కదిరిబాబురావు రూ.25వేలు ఆర్థికసహాయం అందించారు. వెలిగండ్ల మండలం కంకణంపాడు గ్రామానికి చెందిన బచ్చలి రామకృష్ణ, ప్రసూనల కుమారుడు హిమణేష్ కృష్ణ కుమార్ 10వ తరగతి చదువుతున్నాడు. ప్రస్తుతం గుండె సంబంధిత వ్యాధితో బెంగుళూరులోని నారాయణ హృదయాలయ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. ఆపరేషన్ చేయించుకునేందుకు ఆర్థిక స్థోమత లేదని సహాయం చేయాలని స్థానికులు మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి వైద్య ఖర్చుల కోసం శుక్రవారం బాలుడి తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాకు రూ.25వేలు నగదు పంపించారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శ్రావణ మాస ప్రత్యేక పూజలు



**అద్దంకి , జులై 25 ,ప్రభాతవార్త**
శ్రీచక్ర సహిత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం శ్రావణమాసం అమ్మవారికి ప్రత్యేకపూజాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణ మాసం నెల రోజులు అమ్మవారికి శ్రావణ శుక్రవారం పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆగష్టు 1వ తేది, 8వ తేది, 15తేది, 22వ తేదిలలో, చివరి శుక్రవారం ప్రత్యేక పూజలు జరుగునని ఈ ఐదుశుక్రవారం అమ్మవారికి ఉదయం మండపారాధన అమ్మవారికి అభిషేకం, హోమం మరియు అమ్మవారికి అలంకరణ ఉదయం పూట జరుగును.సాయంత్రం కుంకుమ పూజలు, అమ్మవారికి అలంకరణ ప్రసాదం పంపిణీ కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని శ్రావణమాసం అమ్మవారికి శుక్రవారం పూజలు చేపించుకోవాల్సిందిగా శ్రీచక్ర సహిత శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అధ్యక్షులు ఊటుకూరు రామకోటేశ్వరరావు,కార్యనిర్వహక అధ్యక్షులు చిన్ని లక్ష్మిశ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అరవపల్లి హనుమంతరావు,కోశాధికారి నేరెళ్ల శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పోకూరి శ్రీనివాసరావు, పాలకవర్గ సభ్యులు వారు కోరారు.

## ధర్మస్థలిలో బాలికలు, మహిళలపై అతి కిరాతకంగా అత్యాచారాలు చేసి హత్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- ఏపీ హేతువాద సంఘం డిమాండ్**

**టంగుటూరు, జులై 25, ప్రభాతవార్త**
ధర్మస్థలిలో బాలికలు, మహిళలపై అతి కిరాతకంగా అత్యాచారాలు చేసి హత్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏపీ హేతువాద సంఘం అధ్యక్షులు ఎంకే బేగ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన టంగుటూరులో విలేకర్లతో మాట్లాడారు. పవిత్ర పుణ్యక్షేత్రాలుగా ప్రచారం చేసుకుంటూ దేవుడి పేరుతో జరుగుతున్న అనేక దుర్మార్గపు పనులలో పరాకాష్టగా చెప్పుకోవాల్సిన కర్ణాటక రాష్ట్రంలోని ధర్మస్థల ఆలయంలో దొరుకుతున్న కంకాళాలు.. మూఢ భక్తిని అవకాశవాదులు ఏ రకంగా ఉపయోగించుకుంటారో ఈ సంఘటన చూస్తే తెలుస్తుందన్నారు. దాదాపుగా 300 మంది బాలికలు, మహిళలపై ధర్మస్థల ఆలయ ధర్మకర్తలు, బాధ్యులు అత్యాచారాలు చేసి దారుణంగా హత్యలు చేశారు. ఈ విషయాలు అక్కడే పని చేసిన ఒక పారిశుధ్య కార్మికుడి ద్వారా వెలుగులోకి వచ్చి దేశం మొత్తం ముక్కున వేలేసుకున్న ఈ దేశాన్ని ఏలుతున్న మతోన్మాదులలో మాత్రం ఏ మాత్రం చలనం కనిపించడం లేదు. రాజ్యాంగ వ్యవస్థలన్నీ వెనక్కి ముందుకు చూసుకుంటున్నాయో తప్పితే సరైన కార్యచరణ కనిపించడం లేదు.అందుకే ప్రజలు చైతన్యవంతులుగా ఉండి పాలకులను ప్రశ్నిస్తూ ఉండాలి, అందులో భాగంగా ధర్మస్థల సంఘటనలో బాధ్యులైన వారిపై దేశంలోని రాజ్యాంగ వ్యవస్థలన్నీ బాధ్యత తీసుకొని దోషులను కఠినంగా శిక్షించాలని ఏపీ హేతువాద సంఘం డిమాండ్ చేస్తుంది.

## యాత్రికుల రక్షణ కొరకు పటిష్ట భద్రత చర్యలు తీసుకున్నాం



**చీరాల, జులై 25, ప్రభాతవార్త**
వాడరేవు, రామాపురం బీచ్‌లకు యాత్రికులు ఎక్కువ సంఖ్యలో వస్తుండడంతో యాత్రికుల రక్షణ కొరకు పటిష్ట భద్రత చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీతుషార్‌డూడి తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం వాడరేవుసముద్ర తీరంలోముగ్గురు యువకులు అలల తాకిడికి సముద్రంలో కొట్టుకుపోతుండగా డ్రోన్ సహాయంతో వారిని గుర్తించిన చీరాల రూరల్ ఎస్సై చంద్రశేఖర్ వెంటనే ఆ ప్రదేశంలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందిని, గజ ఈ తగాళ్లను అప్రమత్తం చేసి యువకుల ప్రాణాలను కాపాడారు. వివరాల్లోకి వెళ్తే.. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ మొయిన్, చీరాల రూరల్ సీఐ శేషగిరిరావు సూచనల మేరకు యాత్రికుల భద్రత నిమిత్తం స్థానిక పోలీసులు, గజ ఈతగాళ్ళను వాడరేవు. రామాపురం సముద్ర తీరాల వెంబడి చీరాల రూరల్ ఎస్సై చంద్రశేఖర్ నియమించారు. శుక్రవారం మార్టూరు మండలం కొలలపూడి గ్రామంలో అంకాలమ్మ తల్లి కొలుపుల సందర్భంగా గ్రామానికి చెందిన సుమారు 1000 మంది యాత్రికులు వాడరేవు సముద్ర తీరంలో స్థానాలు ఆచరించడానికి వచ్చారు. వారిలో ముగ్గురు యువకులు సముద్రంలో ఎక్కువ లోతుకు వెళ్లి మునుగుతుండడంతో ఒక్క సారిగా వచ్చిన అలల తాకిడికి యువకులు సముద్రంలోకి కొట్టుకుపోతుండగా డ్రోన్ సహాయంతో యువకులను గుర్తించిన చీరాల రూరల్ ఎస్సై చంద్రశేఖర్ వెంటనే విధులలో ఉన్న పోలీసు సిబ్బందిని గజ ఈతగాళ్లను అప్రమత్తం చేయడంతో వారు వేగంగా స్పందించి తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సముద్రంలోకి ఈదుకుంటూ వెళ్లి కొట్టుకుపోతున్నముగ్గురు యువకులను కాపాడి ఒడ్డుకు తీసుకొని వచ్చినారు. ఈపురుపాలెం ఎస్సై యువకులకు కౌన్సెలింగ్ నిర్వహించి వారితో పాటు వచ్చిన గ్రామస్తులకు క్షేమంగా అప్పగించారు. పోలీసులు శరవేగంగా స్పందించి ముగ్గురు యువకుల ప్రాణాలను కాపాడిన తీరు పట్ల యాత్రికులు హర్షం వ్యక్తం చేశారు. యాత్రికుల రక్షణ కోసం గజ ఈతగాళ్లను సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, జిల్లా తుషార్ డూడి, చీరాల రూరల్ ఎస్సై చంద్రశేఖర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా శరవేగంగా స్పందించి సముద్రంలోకి దూకి ఆపదలో ఉన్న ముగ్గురు యువకుల ప్రాణాలను రక్షించిన పోలీసు సిబ్బందిని,ఈత గాళ్లను సముద్ర తీరంలో డ్రోన్‌లతో పటిష్ట నిఘా ఉంచిన రూరల్ ఎస్సైని జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ సందర్భగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలోని చీరాల వాడరేవు, రామాపురం సముద్రతీరాలకు వచ్చే యాత్రికులకు రక్షణ కొరకు పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని డ్రోన్‌లతో నిఘాఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మద్యంసేవించి సముద్రంలోకిదిగినా,పోలీసుహెచ్చరికలను ఆచరించక పోయిన చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటామని ఎస్పీహెచ్ ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్



**చీరాల, జులై 25, ప్రభాతవార్త**
చీరాల క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించిన చీరాల నియోజకవర్గం శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను స్వయంగా విని వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేసేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. చీరాల నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరించే దిశగా పని చేస్తామన్నారు. బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు పని చేయాలని సూచించిన ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య. చీరాల నియోజకవర్గ ప్రజల నుండి స్వయంగా ఫిర్యాదులను స్వీకరించారు. రానున్న రోజుల్లో చీరాల నియోజకవర్గంలోని అన్నీ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తామని చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. సుమారుగా 210 అర్జీలు రాగా పెన్షన్ 40 అర్జీలు, ఇళ్ల స్థలాలు 170 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధిపై అడుగులే మా లక్ష్యం - టీడీపీ శ్రేణులు



**వేటపాలెం, జులై25, ప్రభాతవార్త**
చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆదేశాల మేరకు శుక్రవారం నాడు దేశాయిపేట పంచాయతీ రామా నగర్ నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా టీడీపీ శ్రేణులు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచారు.కూటమి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించిన అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్ పేరిశెట్టి శ్రీహరిబాబు, బూత్ కన్వీనర్ గుత్తి హేమ సుందర్, బుర్ర కవిత, బుద్ది నాగభూషణం, నాసిక ఆనంద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పౌరాణిక చిత్రానికి క్లాప్ కొట్టి ప్రారంభించిన గొట్టిపాటి

**దర్శి, జులై 25, ప్రభాతవార్త**
దర్శి పట్టణం అద్దంకి రోడ్డులోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం నందు శ్రీనిధి క్రియేషన్స్ సంస్థ ఆధ్వర్యంలో దక్షణ కాళీ అనే పౌరాణిక చిత్రాన్ని చిత్రానికి క్లాప్ కొట్టి ప్రారంభించిన టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఈ చిత్రానికి దర్శకత్వం తోట కృష్ణ, నిర్మాత మీసాల వాణి, సహాయ నిర్మాత మీసాల నాగవంశీ ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య,దర్శి మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి- సుబ్బారావు, మహిళా నాయకులు శోభారాణి,నియోజకవర్గంలోని ప్రముఖ నాయకులు, ప్రజలు ఉన్నారు.



## 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి - డీఈఓ కిరణ్ కుమార్

**నాగులుప్పలపాడు, జులై 25, ప్రభాతవార్త**
మద్దిపాడు,చేకూరపాడు గ్రామాలల్లోని ప్రభుత్వ పాఠశాలను డీఈఓ కిరణ్‌కుమార్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పదో తరగతివిద్యార్థులతో మాట్లాడారు.గత సంవత్సరం వలే ఈ సంవత్సరం కూడా 100 శాతంఉత్తీర్ణత సాధించాలని సూచించారు. అనంతరం పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. అదే విధంగా చేకూరపాడులోని శ్రీ వేణుగోపాలస్వామి ఓరియంటల్ హైస్కూల్‌ను తనిఖీ చేశారు. ఆయన వెంటప్రధానోపాధ్యాయురాలు అనిత, ఉపాధ్యాయులు ఉన్నారు.



# గాజాలో మరణరోదన..



## ఆకలితో పిట్టల్లా రాలుతున్న పిల్లలు

**గాజాసిటీ, జూలై 25:** గాజాలో పరిస్థితులు రోజురోజుకు దారుణంగా మారుతున్నాయి. ఎక్కడ చూసినా ఆకలి కేకలే. ఏడిస్తే కన్నీరు కూడా రాని పరిస్థితి. తిండి లేక అల్లాడుతున్న చిన్నారులు పిట్టల్లా రాలిపోతున్నారు. పోషకాహార లోపంతో నిత్యం వందలాది మంది పసి పిల్లలు ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. ఆహారం, ఔషధాలు లేక వైద్యులు చేతులెత్తేస్తున్నారు. ఇలా గడిచిన నాలుగు రోజులుగా గాజాలో అనేకమంది చిన్నారులు ఆకలికి బలయ్యారు. 'ఉత్తర గాజాలో ఉన్న పేషెంట్స్ ఫ్రెండ్స్ ఆస్పత్రిలో ఎన్నడూ లేని విధంగా చిన్నారుల చేరికలు ఉన్నాయి. నిత్యం 200 నుంచి 300 మంది చేరుతున్నారు. ఈ విపత్తును చూస్తుంటే మాటలు రావడం లేదు. శరీరం బక్కచిక్కి ఎముకలు మాత్రమే కనిపిస్తున్నాయి. పిల్లలు నడవడం, కనీసం ఏడవడానికీ ఓపిక లేదు. వారి పొత్తికడుపులు ముడుచుకుపోయాయి. వీరికి ఇవ్వడానికి ఆస్పత్రిలో సరైన పోషకాహారం కూడా లేదు. కొందరికి ఐసియులో చికిత్స అందిస్తున్నా ప్రాణాలను కాపాడలేకపోతున్నాం. ఇంతకంటే దారుణ, భయంకరమైన పరిస్థితి మరొకటి లేదు. మే కూడా అలసిపోయాం' అని అమెరికా స్వచ్ఛంద సంస్థ తరఫున డాక్టర్ రానా సోహోబ్ పేర్కొన్నారు. చిన్నారులకు పౌష్టిక ఆహారం ఎంతో కీలకమని, కానీ, అది అందుబాటులో లేకపోవడంతో రానున్న రోజుల్లో మరిన్ని మరణాలు చూడక తప్పని దుస్థితి నెలకొందని వాపోయారు.

**లక్ష మందికి తక్షణ అవసరం:** లక్ష మంది మహిళలు, చిన్నారులకు అత్యవసర చికిత్స అవసరమని ఐరాసకు చెందిన ప్రపంచ ఆహార కార్యక్రమం విభాగం పేర్కొంది. చాలా కీలక చికిత్సలు ఆగిపోయాయని, అవసరమైన ఔషధాలు అయిపోనట్లు వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆకలి చావులకు ఇది ఆరంభం మాత్రమే నని మెడ్‌గ్లోబల్ సహవ్యవస్థాపకుడు, గాజాలో వాలంటీర్‌గా పనిచేసిన డాక్టర్ జాన్ కహలెర్ పేర్కొన్నారు. గత మూడు వారాల్లో 48 పోషకాహార లోపం సంబంధిత మరణాలు చోటుచేసుకున్నాయని, వారిలో 28 మంది పెద్దలు, 20మంది చిన్నారులు ఉన్నారని గాజా ఆరోగ్యశాఖ వెల్లడించింది. గత ఐదు నెలల్లో 10 మంది చనిపోగా ఇప్పుడది వేగంగా పెరుగుతోందని తెలిపింది. మరోవైపు ఐదేళ్ల లోపు 21 మంది చిన్నారులు ఆకలి కారణంగా ప్రాణాలు కోల్పోయారని, జూలైలోనే 13 మంది చనిపోయినట్లు గుర్తించామని ఐరాస మానవతా సంస్థ ఒసిహెచ్ఎ తెలిపింది.

**ట్రక్కుల లూటీ:** ఐరాస అంచనా ప్రకారం గాజావాసులకు నిత్యం 500–600 ట్రక్కుల ఆహార పదార్థాలు అవసరం. కానీ, ప్రస్తుతం సరాసరి 69 ట్రక్కుల్లో మాత్రమే సరఫరా అవుతున్నట్లు ఐరాస చెబుతోంది. అయితే, వీటిని పంపిణీ చేయకముందే.. ఆహారం కోసం అల్లాడుతున్న పాలస్తీనా వాసులు ఆ ట్రక్కులపై దాడి చేసి లూటీ చేస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో రానున్న రోజుల్లో భారీగా ఆకలి చావులు నమోదయ్యే ప్రమాదం ఉందని, ఆయా దేశాలు తక్షణమే స్పందించి ఆహార పదార్థాలు సరఫరా చేయాలని 115 అంతర్జాతీయ మానవ హక్కుల, స్వచ్ఛంద సంస్థలు ఓ ప్రకటన విడుదల చేసిన సంగతి తెలిసిందే.



## డ్రోన్ ద్వారా మిస్సైల్ ప్రయోగం విజయవంతం

### ఎక్స్‌లో ఫొటోను పోస్టు చేసిన రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

**రాజంపేట, జూలై 25 ప్రభాతవార్త:** భారత్ సరికొత్త ఆయుధాలతో సత్తా చాటుతోంది. తాజాగా డ్రోన్ ద్వారా మిస్సైల్ ప్రయోగించే పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలుజిల్లా ఓర్వకల్లు డిఆర్‌డిఓ కు కేటాయించిన టెస్ట్ సెంటర్‌లో డ్రోన్ నుంచి ప్రిసెషన్ గైడెడ్ క్షిపణిని విజయవంతంగా శుక్రవారం ప్రయోగించారు. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ కర్నూలులో యుఏవి లాంచ్డ్ ప్రెసిషన్ గైడెడ్ క్షిపణి (యు ఎల్ పి జి ఎం) వి3 పరీక్షలను నిర్వహించింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ పరీక్ష భారతదేశ క్షిపణి సామర్థ్యాన్ని మరింత పెంచిందన్నారు. యుఎల్‌పిజిఎంని డీఆర్డీఓ యొక్క టెర్మినల్ బాలిస్టిక్స్ రీసెర్చ్ లాబొరేటరీ అభివృద్ధి చేసింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. డీఆర్డీఓని అభినందించారు. ఈ మేరకుఎక్స్‌లో ఫొటోను రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్‌పోస్ట్‌చేశారు. క్షిపణి తయారీలో భాగస్వాములైనసంస్థలను రాజ్‌నాథ్‌సింగ్ అభినందించారు.

## భారత్ అత్యంత అప్రమత్తంగా ఉండాలి



### సిడిఎస్ అనిల్‌చౌహాన్

**న్యూఢిల్లీ, జూలై 25:** భారత్ 365 రోజులూ, 24 గంటలూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని సిడిఎస్ అనిల్‌చౌహాన్ హెచ్చరించారు. ఆయుధాలు ఇతర పరిజ్ఞానం గురించి మిలిటరీ పూర్తిగా అప్‌డేట్ అయి ఉండాలని అభిప్రాయపడ్డారు. యుద్ధాల గతి మారిపోతోందని సిడిఎస్ వెల్లడించారు. భవిష్యత్తులో దళాల్లో ఇన్ఫో–టెక్ తోపాటు స్కాలర్ వారియర్స్ కలగలిసి ఉంటాయన్నారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోందని గుర్తు చేశారు. సుబ్రతోపార్క్‌లో జరిగిన డిఫెన్స్ సెమినార్‌లో ఆయన ప్రసంగించారు. యుద్ధాల్లో రన్నరప్‌లు ఉండరని సిడిఎస్ అనిల్‌చౌహాన్ గుర్తు చేశారు. అందుకే సైన్యాలు అప్రమత్తంగా ఉంటూ ఏ క్షణమైనా ఆపరేషన్ చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. దీనికి ఆపరేషన్ సిందూర్‌నే ఆయన ఉదాహరణగాచూపారు. భారత మిలిటరీకి భవిష్యత్తులో ఇన్ఫర్మేషన్, టెక్నాలజీ, స్కాలర్ వారియర్స్ అవసరం చాలా ఉందని చెప్పారు. మారుతున్న పరిణామాల ఆధారంగా భవిష్యత్తు సైనికులు ఈ మూడు నైపుణ్యాల కలబోతగా ఉంటారని పేర్కొన్నారు. సైనిక దళాల్లో జరుగుతున్న మార్పుల మూడో విప్లవం కీలక దశలో మనం ఉన్నట్లు వెల్లడించారు. దానిని తాను కన్వర్జెన్సీ యుద్ధంగా అభివర్ణిస్తానన్నారు. ఇది కైనటిక్, నాన్–కైనటిక్ మిశ్రమంగా ఉంటుందన్నారు.



## అటవీ అధికారి ఇంట్లో రూ.1.4 కోట్ల నగదు


### విజిలెన్స్ సోదాల్లో మరింతగా నగదు లభ్యం

**కోరాపుట్,జూలై 25:** ఒడిశాలోని కోరాపుట్ జిల్లాలో ఉన్న జేయ్‌పోర్ డిప్యూటీ రేంజర్ రామచంద్ర నేపాక్ ఇండ్లపై ఇవాళ విజిలెన్స్ అధికారులు దాడులు చేపట్టారు. ఆ తనిఖీల్లో ఆ ఆఫీసర్ ఇంట్లో సుమారు 1.4 కోట్ల నగదు దొరికింది. అతని అపార్ట్‌మెంట్‌లోని ఓ రహస్య ట్రెజరీలో ఆ నగదును దాచిపెట్టాడు. ఫారెస్ట్ ఆఫీసర్ రామచంద్ర నుంచి నగదుతో పాటు నాలుగు బంగారు బిస్కెట్లు, 16 బంగారు నాణాలు రికవరీ చేశారు. మొత్తం ఆరు ప్రదేశాల్లో ఇవాళ ఒడిశా విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఆదాయానికి మించి ఆస్తులను సంపాదించినట్లు ఆ ఆఫీసర్‌పై ఆరోపణలు ఉన్నాయి. విజిలెన్స్ శాఖ స్పెషల్ జడ్జి ఇచ్చిన సెర్చ్ వారెంట్‌తో అధికారులు ఆ ఆఫీసర్ ఇండ్లల్లో తనిఖీలు చేశారు. ఆరుగురు డీఎస్పీలు, అయిదుగురు ఇన్‌స్పెక్టర్లు, 9 మంది ఏఎస్ఐలు, ఇతర సిబ్బంది ఈ సోదాల్లో పాల్గొన్నారు. అన్ని చోట్ల నుంచి సుమారు 1.4 కోట్ల నగదును సీజ్ చేశారు. ప్రస్తుతం ఇంకా తనిఖీలు కొనసాగుతున్నట్లు అధికారులు చెప్పారు. సోదాలు ముగిసిన తర్వాత సమగ్రమైన ఇన్ఫర్మేషన్ ఇవ్వనున్నట్లు చెప్పారు. ేయ్‌పోర్ పట్టణంలోని గోల్డెన్ హైట్ రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ లో ఉన్న ఫ్లాట్ నెంబర్ 510లోని ఓ సీక్రెట్ లాకర్‌లో 1.4 కోట్ల నగదును సీజ్ చేసినట్లు ఒడిశా విజిలెన్స్ అధికారులు చెప్పారు.

## కుప్పకూలిన స్కూలు భవనం పైకప్పు

### ఏడుగురు చిన్నారులు మృతి, 28 మందికి తీవ్రగాయాలు

**జైపూర్,జూలై 25:** రాజస్థాన్‌లో ఘోర ప్రమాదం జరిగింది. ఝులావర్‌లోని పీప్లోడీ ప్రాథమిక పాఠశాల పైకప్పు ఒక్కసారిగా శుక్రవారం ఉదయం కుప్పకూలింది. దీంతో శిథిలాల కింద అనేక మంది విద్యార్థులు చిక్కుకుపోయారు. ఘటనలో ఏడుగురు చిన్నారులు చనిపోయారు. 28 మంది విద్యార్థులు గాయపడ్డారని అధికారులు వెల్లడించారు. ఉదయం పిల్లలు తరగతులకు హాజరువుతుండగా ఘటన జరిగినట్లు తెలిపారు. అయితే ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన విద్యార్థులను చికిత్స కోసం స్థానిక ఆస్పత్రికి తరలించారు. జేసీబీ సాయంతో శిథిలాలను తొలగించి, చిన్నారులను బయటకు తీశారు. ఆ విషయంలో స్థానికులు కూడా సహాయపడ్డారు. అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలను పరిశీలించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనలో ఏడుగురు పిల్లలు మరణించగా, మరో 28 మంది గాయపడ్డారని పోలీసు సూపరింటెండెంట్ అమిత్ కుమార్ మీడియాకు తెలిపారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. తీవ్రంగా గాయపడిన విద్యార్థులను ప్రత్యేక ఆరోగ్య కేంద్రంలో చేర్పించామని, కొందరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు.



పాఠశాల పైకప్పు కూలిన ఘటనలో ప్రాణనష్టం సంభవించడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. రాజస్థాన్‌లోని ఝులావర్‌లోని ఒక పాఠశాలలో జరిగిన ప్రమాదం విషాదకరం. తీవ్ర బాధాకరం. ఈ క్లిష్ట సమయంలో బాధిత విద్యార్థులు, వారి కుటుంబాలతో నా ఆలోచనలు ఉన్నాయని మోదీ తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. అధికారులు బాధిత వారికి అన్ని విధాలుగా సహాయం అందిస్తున్నారని తెలిపారు. మరోవైపు, పాఠశాల పైకప్పు కూలిన ఘటనపై రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ విచారం వ్యక్తం చేశారు. చిన్నారులు మృతి చెందడంపై సంతాపం తెలిపారు. గాయపడిన పిల్లలకు సరైన చికిత్స అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. ఖిఖిమరణించిన వారికి దేవుని పాదాల వద్ద స్థానం దొరకాలి. అపారమైన దుఃఖాన్ని భరించే శక్తిని వారి కుటుంబాలకు దేవుడు ప్రసాదించాలని ముఖ్యమంత్రి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మదన్ దిలావర్ కూడా స్పందించారు. ఈ విషాద ఘటన తనను ఎంతో బాధించిందని తెలిపారు. గాయపడిన చిన్నా రులు ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారని తెలిపారు. వారి చికిత్సకు అయ్యే ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని ప్రకటించారు. భవనం పైకప్పు ఎలా కూలిపోయిందో తెలుసుకునేందుకు విచారణ జరిపిస్తామన్నామని వెల్లడించారు. గాయపడిన విద్యార్థులు త్వరగా కోలుకోవాలని మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ ఆకాంక్షించారు. శిథిలాల కింద మరికొందరు విద్యార్థులు చిక్కుకున్నట్లు తెలుస్తోంది. అయితే పాఠశాల భవనం శిథిలావస్థలో ఉందని, దీనిపై గతంలో అనేకసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని స్థానికులు పేర్కొంటు న్నారు. ఇప్పుడు కూలిపోయి విషాదానికి దారి తీసిందని చెబుతున్నారు.



## పాకిస్థాన్‌లో వరదల బీభత్సం 266 మంది మృతి

**ఇస్లామాబాద్, జూలై 25:** పాకిస్థాన్‌లో కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో అనేక ప్రాంతాలు నీట మునిగాయి. వర్షాలు, వరదల కారణంగా జూన్ చివరి వారం నుంచి ఇప్పటి వరకు 266 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అక్కడి జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (ఎన్‌డిఎంఎ) శుక్రవారం తెలిపింది. మృతుల్లో 126 మంది చిన్నారులే కావడం గమనార్హం. గత 24 గంటల్లో భీకర వర్షానికి 14 మంది ప్రాణాలు కోల్పోగా 17 మందికి గాయాలయ్యాయని ఎన్‌డిఎంఎ తాజా నివేదికలో పేర్కొంది. భారీ వర్షాలు, వరదల కారణంగా వేల సంఖ్యలో ఇళ్లు ధ్వంసమయ్యాయి. వందలకొద్దీ మూగ జీవాలు ప్రాణాలు కోల్పోయాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో పాకిస్థాన్‌లోని పంజాబ్ గవర్నర్ సర్దార్ సలీమ్ హైదర్ పర్యటించి అక్కడి పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. కొండచరియలు విరిగిపడటంతో హరిపూర్‌లోని ఖాన్‌పూర్‌లో అనేక ఇళ్లు దెబ్బతిన్నాయి. జూన్‌లో రుతుపవనాల తాకిడి మొదలైనప్పటి నుంచే వరదలు తీవ్రమయ్యాయని అధికారులు తెలిపారు. ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తున్నట్లు ఎన్‌డిఎంఎ అధికారులు తెలిపారు.

## పూంచ్‌లో మందుపాతర పేలి అగ్నివీర్ మృతి



**పూంచ్, జూలై 25:** జమ్మూ కాశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో ఎల్‌ఓసి వెంబడి మందుపాతర పేలడంతో ఒక ఆర్మీ జవాన్ శుక్రవారం ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు గాయపడ్డారు. ఇండియన్ ఆర్మీకి చెందిన వైట్‌నైట్ కార్ప్స్ ఈ విషయాన్ని ధ్రువీకరించింది. 'కృష్ణ ఘాటి బ్రిగేడ్ జనరల్ ఏరియాలో పెట్రోలింగ్ చేస్తుండగా మందుపాతర పేలి 7–జాట్ రెజిమెంట్‌కు చెందిన అగ్నివీర్ లలిత్‌కుమార్ వీరమరణం పొందారు. ఆయన కుటుంబసభ్యులకు మేము అండగా నిలుస్తాం' అని వైట్‌నైట్స్ కార్ప్స్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్థాన్ మిలటరీ చర్యలకు దిగుతూ ఎల్‌ఓసి వెంబడి పెద్దఎత్తున క్రాస్–బోర్డర్ షెల్లింగ్ జరిపింది. గత నెలలో రాజౌరి జిల్లా ఎల్‌ఓసి సమీపంలోని ఫార్వార్డ్ ఏరియాలో అనుమానాస్పద కదలికలు గుర్తించడంతో ఆర్మీకాల్పులు జరిపింది. పూంచ్, సాంబ, కథువా జిల్లాలతో సహా దజనుకుపైగా ఏరియాల్లో గాలింపు చర్యలు చేపట్టింది.

## రెండుదేశాలమధ్య రాజుకుంటున్న శివాలయాల వివాదం

### పరస్పర దాడులకు దిగుతున్న థాయిలాండ్, కాంబోడియా



**బ్యాంకాక్,జూలై 25:** ఆసియా దేశాలైన థాయ్‌లాండ్, కంబోడియాల మధ్య ఘర్షణలు యుద్ధం అంచుకు చేరుకున్నాయి. ఉద్రిక్తతలు తారస్థాయికి చేరుకోవడంతో ఇరుదేశాల బలగాలు ఫిరంగులు, రాకెట్లతో పరస్పరం దాడులు చేసుకున్నాయి. ఘర్షణలకు సరిహద్దు వివాదాలే కారణమని చెబుతున్నా ఆ సరిహద్దుల్లోని హిందూ దేవాలయాల కోసం ఇరుదేశాలు ఎన్నో ఏళ్లుగా కొట్టుకుంటున్నాయి. ప్రధానంగా ప్రముఖ ఆలయాలు ఉన్న ప్రీహ్ విహార్, ట మోన్ థోమ్, ట మ్యూన్ థోమ్ ఉన్న పర్వతాలు, అరణ్యాలు కలగలిసిన ప్రాంతాల కోసం దశాబ్దలుగా ఇరుదేశాల మధ్య తీవ్ర పోరాటం జరుగుతోంది. ఈ ఆలయాల్లో శివలింగం, సంస్కృత లిపిలో శాసనాలు, హిందూ దేవతల చిత్రాలు ఉన్నాయి. థాయిలాండ్, కంబోడియా మధ్య 508 మైళ్ల సరిహద్దు ఉంది. దీనిలో అత్యధిక భాగాన్ని ఫ్రాన్స్ పాలన కింద ఉన్నప్పుడే గుర్తించారు. రెండు దేశాలు శాంతియుతంగా కలిసి ఉంటున్నప్పటికీ, సరిహద్దుల్లో మాత్రం తరచూ ఘర్షణలతో రగులుతున్నాయి. వీటిల్లో 9వ శతాబ్దానికి చెందిన ప్రీహ్ విహార్ కీలకమైంది. ఈ శివాలయాన్ని ఖెమర్ పాలకులు నిర్మించారు. డాంగ్రెక్ పర్వతాల శిఖరం థాయ్‌లాండ్‌కు అత్యంత సమీపంలో ఉంటుంది. ఈ ఆలయం కంబోడియాకు చెందుతుందని 1962లో అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. దానిని థాయ్‌లాండ్ అంగీకరించింది. కంబోడియా విజ్ఞప్తి మేరకు 2008లో ఈ ఆలయాన్ని యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించింది. దీనిని థాయ్‌లాండ్ తీవ్రంగా వ్యతిరేకించింది. కంబోడియానాడు చూపిన మ్యాప్‌లో 4.6 చదరపు మైళ్లను ఆక్రమించుకొన్నట్లు ఆరోపించింది. అటు థాయ్‌లాండ్ దేశ పరిధిలోని సురిన్ ప్రావిన్స్‌లోని ట మోన్ థోమ్, ట మ్యూన్ థోమ్ ప్రాంతాలు కూడా ఇరుదేశాల మధ్య వివాదాస్పద ప్రదేశాలుగా ఉన్నాయి. థాయ్‌లాండ్ సురిన్ ప్రావిన్సులోని ప్రసాత్ ట మోన్ థోమ్ అనే మరో శివాలయం కోసం కూడా రెండు దేశాలు గొడవ పడుతున్నాయి. చారిత్రక ఆధారాల ప్రకారం ఈ శివాలయం తమకే చెందుతుందని కంబోడియా వాదిస్తోంది. అందుకు థాయ్‌లాండ్ అంగీకరించట్లేదు. శిథిలావస్థకు చేరిన ఈ ఆలయాలు రెండు దేశాల మధ్య వివాదంతో మరోసారి తెరపైకి వచ్చాయి. మరోవైపు థాయ్‌లాండ్, కంబోడియా మధ్య ఉద్రిక్తతలు తీవ్రమైన వేళ కేంద్రం అప్రమత్తమైంది. ఈ మేరకు థాయ్‌లాండ్‌లోని భారతీయులకు అడ్వైజరీ జారీ చేసింది. భారతీయ పౌరులు థాయ్‌లాండ్‌లోని ఏడు ప్రావిన్సులవైపు ప్రయాణాలు చేయద్దొని అక్కడి భారతీయ రాయబార కార్యాలయం ప్రకటనను విడుదల చేసింది. ప్రస్తుత అస్థిర పరిస్థితుల దృష్ట్యా థాయ్‌లాండ్‌లో పర్యటించే భారతీయులు స్థానిక అధికారులు ఇచ్చే అప్‌డేట్లను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఎంబసీ సూచించింది. ఆ దేశ పర్యాటక శాఖ సూచించిన ప్రదేశాల్లో ప్రయాణాలకు దూరంగా ఉండాలని పేర్కొంది.

## సంక్షిప్తంగా..

### వృద్ధ తల్లితండ్రులను చూసుకునేందుకు అదనపు సెలవులు

**కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ వెల్లడి**

**న్యూఢిల్లీ,జూలై 25:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు సర్కారు శుభవార్త చెప్పింది. సంవత్సరంలో 30రోజులు అదనంగా సెలవులు తీసుకోవచ్చని చెప్పింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్ రాజ్యసభలో ప్రకటించారు. ఉద్యోగులు ఆయా సెలవులను తమ వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించుకోవచ్చన్నారు. ఇందులో 20రోజుల హాఫ్ పే లీవ్, ఎనిమిది రోజుల క్యాజువల్ లీవ్, 2 రోజుల పరిమిత సెలవులు ఉన్నాయి. రాజ్యసభలో ఎంపీ సుమిత్రా బాల్మీక్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ కేంద్ర సహాయమంత్రి జితేంద్ర సింగ్ సమాధానం ఇచ్చారు. సర్వీస్ రూల్స్ ప్రకారం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు 30 రోజులు సెలవు తీసుకునేందుకు అర్హులని ఈ సెలవులను వృద్ధ తల్లి దండ్రులను చూసుకునేందుకు, ఇతర వ్యక్తిగత అవసరాల కోసం ఉపయోగించవచ్చన్నారు.



### విమానం గాల్లో ఉండగానే ప్రయాణికుడి మృతి

**అత్యవసర లాండింగ్ తర్వాత మృతదేహం అదృశ్యం**

**కాలిఫోర్నియా,జూలై 25:** విమానం గాల్లో ఉండగానే ఓ ప్రయాణికుడు తీవ్ర అస్వస్థతకు గురై క్షణాల్లోనే ప్రాణాలు కోల్పోయాడు. అయితే పైలెట్లు విమానాన్ని అత్యసవరంగా ల్యాండింగ్ చేయాలనుకున్నా కుదరకపోవడం గమ్యస్థానానికి చేరాకే మృతదేహాన్ని కిందకు దించారు. కానీ ఆ తర్వాత నుంచి మృతదేహం కనిపించకుండా పోయింది. కాలిఫోర్నియాకు వెళ్తున్న టర్కిష్ ఎయిర్‌లైన్స్ విమానంలో చోటు చేసుకుంది. ముఖ్యంగా ఈనెల 13వ తేదీన టర్కిష్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన టూకే79 విమానం ఇస్తాంబుల్ నుంచిశాన్‌ఫ్రాన్సిస్కోకు బయలుదేరింది. అయితే ఈ విమానం గాల్లో ఉండగానే ఓ ప్రయాణికుడు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. అప్రమత్తమైన సిబ్బంది అతడి దగ్గరకు వెళ్లేలోపే అతడు ప్రాణాలు కోల్పోయాడు. ఈక్రమంలోనే విమానాన్ని ఇస్‌లాండ్‌లోని కెఫాలావిక్ విమానాశ్రయానికి మళ్లించేందుకు పైలెట్లు ప్రయత్నించారు. కానీ అది కుదరకపోవడంతో చికాగో ఎయిర్ పోర్టుకు మళ్లించి అత్యవసర ల్యాండింగ్ చేశారు. ఆపై మృతదేహాన్ని కుక్ కౌంటీ మెడికల్ ఎగ్జామినర్ కార్యాలయానికి అప్పగించినట్లు తెలుస్తోంది. కానీ ఎగ్జామినర్ కార్యాలయ ప్రతినిధి నటాలియా డెరెవ్యానీ టర్కిష్ ఎయిర్ లైన్స్ నుంచి తమకుఎలాంటి మృతదేహం లభించలేదని చెప్పారు. దీంతో విమానం ల్యాండింగ్ తర్వాత ఏంజరిగింది, అసలా మృతదేహం ఏమైందనే దానిపై అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

### యూట్యూబ్ చూసి బరువుతగ్గే ప్రయత్నంలో విద్యార్థి మృతి


**చెన్నై,జూలై 25:** యూట్యూబ్ చూసి బరువు తగ్గడానికి ప్రయత్నించిన ఒక విద్యార్థి మృతి చెందడం తీవ్ర విషాదాన్ని కలిగించింది. గత మూడు నెలలుగా బరువు తగ్గడానికి కేవలం పండ్ల రసం తాగుతూ వ్యాయామం చేస్తున్న ఆ విద్యార్థి ఊపిరాడక కుప్పకూలిపోయి విషాదకరంగా మరణించాడు. కన్యాకుమారిలోని బర్నత్విలైకి చెందిన శక్తిశ్వర్ అనే 17 ఏళ్ల యువకుడు స్థానికంగా ఉన్న ఇంటర్ కాలేజ్‌లో సెకండ్ ఇయర్‌లో ఉత్తీర్ణత సాధించి ఇంజనీరింగ్ కళాశాలలో చేరడానికి సిద్ధమవుతున్నాడు. ఈ క్రమంలో శక్తిశ్వర్ ఇంట్లో అకస్మాత్తుగా స్పృహ కోల్పోయి పడిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతన్ని వెంటనే స్థానికి హాస్పిటల్‌కు తరలించగా పరీక్షించిన వైద్యులు చనిపోయినట్టు నిర్ధారించారు.

### సరిహద్దు సమస్యలపై సమగ్ర దౌత్య చర్చలు

**న్యూఢిల్లీ,జూలై 25:** భారత్, చైనా మధ్య ఉన్న సరిహద్దు సమస్యలపై నిజాయితీగా దౌత్య చర్చలు జరిగాయని చైనా పేర్కొంది. ఇరుదేశాలు తమ మధ్య ఉన్న సరిహద్దు సమస్యలపై ఢిల్లీలో వర్కింగ్ మెకానిజం ఫర్ కన్సల్టేషన్ అండ్ కోఆర్డినేషన్ చట్రం కింద చర్చలు జరిపాయి. దీని తర్వాత చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక పత్రికా ప్రకటన విడుదల చేసింది. అందులో భారత్‌చైనా మధ్య జరిగిన చర్చలు ఎలాంటి కపటం లేకుండా నిజాయితీగా జరిగాయని పేర్కొంది. భారత్‌చైనా సరిహద్దు అంశాలపై ప్రత్యేక ప్రతినిధుల 23వ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇప్పుడు వీటి అమలుపై ఇరుపక్షాలు దృష్టిసారించాయి. అంతేకాదు త్వరలో 24వ ప్రత్యేక ప్రతినిధుల సమావేశానికి సంయుక్తంగా సిద్ధం కావడానికి అంగీకరించాయని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. డబ్ల్యూఎంసీసీ చర్చల తరువాత భారత విదేశాంగ మంత్రిత్వశాఖ కూడా స్పందించింది. సరిహద్దుప్రాంతాల్లో ప్రశాంతతల వ్యాప్తిపై ఇరుపక్షాలు సంతృప్తి వ్యక్తం చేశాయి. ఇది ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలను క్రమంగా సాధారణీకరించడానికి దారితీస్తుందని తెలిపింది. అంతేకాదు ఈఏడాది చివర్లో భారత్‌లో జరగనున్న తదుపరి ఎడిషన్ ప్రత్యేక ప్రతినిధుల చర్చలకుకూడా రంగంసిద్ధం చేసినట్లు పేర్కొంది.

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఎన్నికల అధికారిగా రాజ్యసభ సెక్రటరీ జనరల్

**న్యూఢిల్లీ,జూలై 25:** నూతన ఉప రాష్ట్రపతి ఎన్నికల ప్రక్రియను ప్రారంభించినట్లు ఎన్నికల సంఘం, తాజాగా రిటర్నింగ్ అధికారిగా రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీని నియమించింది. ఆరోగ్య సమస్యలను పేర్కొంటూ సోమవారం సాయంత్రం పదవికి జగదీప్ ధన్‌ఖడ్ ఆకస్మికంగా రాజీనామా చేయడంతో ఉప్పరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. న్యాయ మంత్రిత్వ శాఖతో సంప్రదించి, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ సమ్మతితో 2025 ఉపరాష్ట్రపతి ఎన్నికలకు మోదీని రిటర్నింగ్ అధికారిగా నియమించినట్లు ఎన్నికల కమిషన్ తెలిపింది. రాజ్యసభ సెక్రటేరియట్ జాయింట్ సెక్రటరీ గరిమా జైన్, సెక్రటేరియట్ డైరెక్టర్ విజయ్ కుమార్‌లను సహాయ రిటర్నింగ్ అధికారులుగా నియమించింది. ఉప రాష్ట్రపతి ఎన్నికల సన్నద్ధత ఏర్పాట్లు పూర్తి కాగానే అతి త్వరలో షెడ్యూలు విడుదల చేస్తామని ఎన్నికల కమిషన్ బుధవారం తెలిపింది. నెల రోజుల్లో ఉప రాష్ట్రపతి ఎన్నిక ప్రక్రియ పూర్తి కావొచ్చని తెలుస్తోంది. వాస్తవానికి ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు 10 వరకూ పదవీ కాలం ఉంది. కొత్త ఉప రాష్ట్రపతి మిగిలిన కాలానికి కాకుండా ఐదేళ్లపాటు పదవిలో ఉంటారు. అయితే దేశంలో ఇప్పటిదాకా 16 సార్లు ఉప రాష్ట్రపతి ఎన్నిక జరగ్గా నాలుగు సార్లే ఏకగ్రీవమైంది. మిగిలిన 12 సార్లు పోటీ జరిగింది. ఇందులో రెండు ఎన్నికల్లో ఇద్దరి కంటే ఎక్కువ మంది పోటీ చేశారు. 2022లో కాంగ్రెస్ అభ్యర్థి మార్గరెట్ ఆల్వాను ఓడించి జగదీప్ ధన్‌ఖడ్ ఉప రాష్ట్రపతి అయ్యారు. ఈసారి బీజేపీ సీనియర్ నేతనే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎన్డీయే కూటమి ఖరారు చేస్తుందని తెలుస్తోంది. తొలుత బీహార్ సీఎం నీతీశ్ కుమార్‌తోపాటు మరో ఐదుగురు పేర్లు వినిపించినప్పటికీ, ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. మరోవైపు, ఇండియా కూటమి తమ తరఫున ఒక ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలని యోచన చేస్తున్నట్లు సమాచారం. పార్లమెంట్‌లో ఇండియా కూటమికి మెజారిటీ లేకపోయినప్పటికీ ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేయాలని అనుకుంటూ ఉండడం గమనార్హం. ఫలితంతో సంబంధం లేకుండా బలమైన సందేశాన్ని పంపే ఉద్దేశంతోనే ప్రతిపక్ష పార్టీల కూటమి పోటీ చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.



## ఐదో రోజూ ఉభయసభల్లో గందరగోళం

### సోమవారానికి వాయిదాపడిన పార్లమెంట్



**న్యూఢిల్లీ,జూలై 25:** పార్లమెంట్ ఉభయ సభల్లో ఐదో రోజైన శుక్రవారం కూడా గందరగోళ వాతావరణం కొనసాగింది. బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియను ఉపసంహరించుకోవాలని డిమాండు చేస్తూ విపక్షాలు నినాదాలు చేయడంతో రభస ఏర్పడి సభా కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలిగింది. విపక్ష సభ్యుల నిరసనలతో ఉభయసభలు సోమవారానికి వాయిదా పడ్డాయి. ఉభయ సభలు శుక్రవారం ఉదయం 11 గంటలకు సమావేశమయ్యాయి. సభ ప్రారంభం కాగానే లోక్‌సభలో విపక్ష ఇండియా కూటమి ఎంపీలు ఆందోళనకు దిగారు. వాయిదా తీర్మానాలపై చర్చకు ప్రతిపక్ష ఎంపీలు పట్టుబట్టాయి. ముఖ్యంగా బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై చర్చించాలని డిమాండ్ చేశాయి. సభలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. విపక్షాల ఆందోళనతో ప్రారంభమైన నిమిషాల్లో సభ మధ్యాహ్నానికి వాయిదా పడింది. ఎలాంటి చర్చా లేకుండానే మధ్యాహ్నం 2 గంటల వరకూ దిగువ సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. ఆతర్వాత సభను సోమవారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. అటు రాజ్యసభలోనూ అదే పరిస్థితి కొనసాగింది. సభ ప్రారంభంకాగానే సినీ నటుడు, మక్కల్ నీది మయ్యం వ్యవస్థాపకుడు కమల్ హాసన్ ఎంపీగా రాజ్యసభలో ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత విపక్ష ఎంపీల నిరసనలతో సభ వాయిదా పడింది.

## విమానంలో సాంకేతిక లోపం

### వెనక్కి మళ్లించిన పైలట్లు!

**జైపూర్, జులై 25:** గగనతలంలోఉండగా ఎయిరిండియా విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. జైపూర్ నుంచి ముంబయి వెళుతున్న విమానం టేకాఫ్ అయిన 18 నిమిషాలకే సాంకేతిక సమస్య తలెత్తినట్లు గుర్తించిన పైలట్లు దాన్ని వెనక్కి మళ్లించారు. దాంతో అది బయల్దేరిన చోటే ల్యాండ్ కావాల్సి వచ్చిందని విమానాశ్రయ వర్గాలు వెల్లడించాయి. ఇటీవలి కాలంలో ఎయిరిండియా విమానాలు తరచూ వార్తల్లో నిలుస్తోన్న సంగతి తెలిసిందే. దీంతో ప్రయాణికులు భద్రత విషయంలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల 188మంది ప్రయాణికులు, సిబ్బందితో ఉన్న ఎయిరిండియా విమానంలో సాంకేతిక సమస్య తలె త్తినట్లు అధికారులు పేర్కొన్నారు. మరో ఘటనలో హాంకాంగ్ నుంచి ఢిల్లీ విమానాశ్రయానికి వచ్చిన ఎయిరిండియా ల్యాండింగ్ అయిన కాసే పటికే పవర్ యూనిట్‌లో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైనసిబ్బంది ప్రయాణికులను వెంటనే కిందకు దించేయడంతో పెనుప్రమాదం తప్పింది.

26-7Pg6exHMNWJQE.qxd:26-7Pg6exHMNWJQE.qxd 01/01/01 10:16 AM Page 1



## ఎంపి మిథున్‌రెడ్డికి సహాయకుడినివ్వలేం

### ఎసిబి కోర్టుకు జైలు సూపరింటెండెంట్

**విజయవాడ,జూలై25,ప్రభాతవార్తప్రతినిధి:** వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి సహాయకుడిని ఏర్పాటు చేయాలంటూ ఇటీవల ఏసీబీ కోర్టు ఇచ్చిన ఆదేశాలపై ఇప్పుడు రాజమండ్రి జైలు సూపరింటెండెంట్ రాహుల్ రివ్యూ పిటిషన్ దాఖలు చేశారు. జైలులో ఖైదీలకు సహాయకుల్ని ఏర్పాటు చేసే నిబంధనలు లేవని, కోర్టు ఆదేశాల్లో ఉన్న మార్గదర్శకాలను పునః పరిశీలించాలని ఆయన కోరారు. జైలు నిబంధనల ప్రకారం ఒక ఖైదీ తన పనులు తాను చేసుకోలేని స్థితిలో ఉన్నా, లేదా తీవ్రమైన అనారోగ్యానికి లోనైతే తప్ప ప్రత్యేక సహాయకుడిని నియమించే అవకాశం లేదని, అటువంటి పరిస్థితుల్లో జైలులో ఉన్న ఎంఎన్వో, ఎఫ్ఎన్వో సహాయ సిబ్బందిని ఉపయోగిస్తామని పిటిషన్‌లో పేర్కొన్నారు. మరో పక్క ఏపీ లిక్కర్ స్కాంలో అరెస్ట్ అయిన వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి మరోసారి నిరాశ మిగిలింది. ఈ కేసులో దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణను 29కి కోర్టు వాయిదా వేసింది. దీంతో మిథున్ రెడ్డి మరో నాలుగు రోజులు జైల్లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.



## ఎవెన్యూలో ఘనంగా నారా రోహిత్ జన్మదిన వేడుకలు

**గుంటూరు,జులై25,ప్రభాతవార్త ప్రతినిధి :** సినీ హీరో నారా రోహిత్ జన్మదిన వేడుకలను రోహిత్ అభిమాన సంఘం మరియు టిఎన్ఎస్ఎఫ్ టిఎన్టియుసిల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ముందుగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద ఏర్పాటుచేసిన భారీ కేక్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సినీ నిర్మాత మరియు ఎన్టీఆర్ శతజయంతి లిటరేచర్ సావునీర్ కమిటీ కన్వీనర్ అట్లూరి నారాయణరావు గారు చేతులమీదుగా కేక్ కట్ చేయడం జరిగింది అలాగే అనంతరం వర్సిటీ ఎదురుగా గల జె.ఎం.జె ఉజ్వల హోమ్స్ లో బాలికలకు ఒకరోజు భోజనం సదుపాయాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే వసతి గృహంలో ఉండే విద్యార్థులకు ఆపిల్ మరియు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది.

## కాన్సర్ విస్తృతి అంచనాకు ఎన్‌సిడి 4.0 సర్వే

### -వైద్యారోగ్య మంత్రి సత్యకుమార్

**విజయవాడ,జూలై25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్‌సీడీ 3.0 సర్వే ఫలితాల ప్రకారం క్యాన్సర్ తీవ్రత తక్కువగా ఉన్నట్లు తేలడంతో...మరింత లోతుగా అధ్యయనానికి సెప్టెంబరు నుంచి ఎన్‌సీడీ 4.0 సర్వే నిర్వహించాలని నిర్ణయించినట్లు వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. అసంక్రమిత వ్యాధుల(ఎన్‌సీడీ) సర్వే నిర్వహణపై గుంటూరు జిల్లా చినకాకానిలో మూడు రోజుల రాష్ట్ర స్థాయి కార్యశాలను మంత్రి గురువారం ప్రారంభించారు. ఎన్‌సీడీ 3.0 సర్వేలో 4.10 కోట్ల మందని స్క్రీనింగ్ చేయాలని లక్ష్యంగా నిర్ణయిస్తే..ఇప్పటి వరకు 3 కోట్ల మందిని పరీక్షించినట్లు పేర్కొన్నారు. ఈ స్క్రీనింగ్‌లలో దాదాపు 0.35శాతం మేరకే వ్యాధి నిర్ధారణ అయిందన్నారు. దేశ వ్యాప్త క్యాన్సర్ ఉధృతితో పోలిస్తే ఈ ఫలితాలు తక్కువగా ఉన్నట్లు తేలడంతో మరోసారి సర్వేకు నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి వెల్లడించారు.

## సోనియాజీ కన్న కలలకు కార్యరూపం

### సామాజిక ఆర్థిక సర్వే భావితరాలకు మార్గదర్శకం

### సిఎం రేవంత్‌రెడ్డిని అభినందిస్తూ రాహుల్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి** హైదరాబాద్,జూలై 25: తెలంగాణలో సామాజిక ఆర్థిక కులసర్వే నిర్వహించడంలోకాంగ్రెస్ ప్రభుత్వంచేసిన అద్భుత కృషి ఎంతో గర్వంగా ఉందని, సోనియాజీ కన్న కలలు సాకారం చేసినట్లయిందని కాంగ్రెస్ అగ్రనేత,లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని అభినందిస్తూ శుక్రవారం ట్వీట్ చేసారు. ఈ సర్వే ఇపుడు దేశవ్యాప్తంగా భవిష్యత్తులో నిర్వహించనున్న జనాభా గణన, కులసర్వే కసరత్తులకు మార్గనిర్దేశం చేస్తునందనే తాను విశ్వసిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సర్వేతోనే తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యాసంస్థల్లో 42శాతం ఒబిసి రిజర్వేషన్ల సిఫారసు చేసి చరిత్రాత్మక అడుగు ముందుకు వేసిందన్నారు. ఈ బిల్లు ఇపుడు రాష్ట్రపతి ఆమోదం పొందడం కోసం వేచి ఉందని పేర్కొన్నారు. తెలంగాణలో నిర్వహించిన కులగణన దేశవ్యాప్త నమూనాగా నిలిచిందని, 21వ శతాబ్దపు డేటా ఆధారంగా రూపొందించిన ఈ సర్వే సామాజిక న్యాయంలో 2.0 అని భారత్ ఎలా ముందుకు సాగుతున్నదీ నిర్వచించిందని అన్నారు. తెలంగాణ ప్రజలు, భాష, సంస్కృతితో ముడిపడిన మా భావోద్వేగ సంబంధాన్ని ఈ సర్వేతో మరింత సుస్థిరంచేసి నట్ల యిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసేందుకు సోనియాజీ నిర్వహించిన పోరాటం.

# కాంగ్రెస్‌తోనే కాపులకు న్యాయం

## - పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల..

### - పిసిసి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు వైయస్ షర్మిల కు కాపు జెఎసి వినతి పత్రం..



**విజయవాడ, జూలై25,ప్రభాతవార్తప్రతినిధి:** కాపుల సమస్యలపై ఇటీవల ప్రతిపాదించిన 12 తీర్మానాలను కాపు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్ధన్ పిసిసి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు వైయస్ షర్మిలకు శుక్రవారం నాడు ఉదయం 11 గంటలకు విజయవాడలోని రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయంలో అందజేశారు. రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్ వైయస్ షర్మిల కు కాపుల సమస్యలను వివరించి చెప్పగా వైయస్ షర్మిల సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కాపులను హక్కును చేర్చుకున్న చరిత్ర కాంగ్రెస్ దేనని.. కాపులకు పూర్తి న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమని ఆమె అన్నారు. కాపు జేఏసీ బలపరిచిన 12 తీర్మానాలకు వైఎస్ షర్మిల సంపూర్ణ మద్దతు తెలియజేశారు.వినతిపత్రంలో కాపు తెలగ బలిజ ఒంటరి కులాలకు ప్రత్యేక బీసీ రిజర్వేషన్ కల్పించాలని, సమస్యల పరిష్కారంకోసం దశలవారి ఉద్యమం జిల్లా,డివిజన్,మండల స్థాయి సమావేశాలు అనంతరం విజయవాడ, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలలో బహిరంగ సభలు.రాష్ట్రం లో కాపు వర్గాలపై జరిగే దాడులను అరికట్టాలన్నారు.కృష్ణా జిల్లాకు,ఐకాన్ బ్రిడ్జ్ కు స్వర్గీయ వంగవీటి మోహనరంగా గారిపేరు నామకరణం చెయ్యాలి, కృష్ణదేవారాయలు జయంతిని ప్రభుత్వం ఆదికారికంగా నిర్వహించాలన్నారు.కాపు కార్పొరేషన్ కు ప్రతి సంవత్సరం 3000 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలన్నారు.

## నానో ఎరువుల వినియోగం తప్పనిసరి అవసరం : వ్యవసాయ సంచాలకులు ఢిల్లీ రావు

**విజయవాడ, జూలై 25, ప్రభాతవార్త ప్రతినిధి :** పంటల సాగులో నానో ఎరువులు వాడటం తప్పనిసరి అని ఏపీ వ్యవసాయ సంచాలకులు ఢిల్లీ రావు స్పష్టం చేశారు. విజయవాడలోలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యములో "వ్యవసాయ వనరుల రంగములో నూతనముగా ఎదుగుతున్న నానో సాంకేతిక పరిజ్ఞానం అనే అంశంపై అన్ని జిల్లాల వ్యవసాయ అధికారులకు జరిగిన వర్క్ షాప్ లో ముఖ్య అతిథి గా రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు ఢిల్లీ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీ రావు మాట్లాడుతూ దేశ వ్యవసాయ రంగానికి అవసరమైన ఎరువుల తయారీకి అవసరమైన భాస్వరం ,పొటాష్ ,గంధకం తదితర ముడిసరకుల కోసం విదేశాలపై ఎక్కువగా ఆధారపడాల్సి వస్తున్నదని ,పాశ్చాత్య దేశాల్లో తరచుగా యుద్ధ వాతావరణం ఏర్పడుతుండటం ,తద్వారా డాలర్ విలువ పెరిగి మన దేశానికి విదేశీ మారక ద్రవ్య వ్యయం ఎక్కువగా పెరగటం జరుగుతున్నాయని తెలిపారు .గత నాలుగేళ్లలో కరోనా తర్వాత ఎరువులకు సబ్సిడీ రూపములో 95000/ కోట్ల రూపాయల నుండి ప్రస్తుతం 1,70,000/ కోట్ల రూపాయల వరకు వ్యయం పెరిగిందని చెప్పారు .అంతేకాకుండా మన దేశం ఎరువుల ముడిసరుకు కోసం విదేశాలపై తప్పనిసరిగా ఆధారపడాల్సి వస్తున్నదని తెలిపారు. నేలలను జీవమున్న పదార్థంగా బావించి ,నేలలు బలోపేతం అవ్వటానికి తగినంత సేంద్రీయ పదార్థాలను అందించాల్సిన అవసరం ఏర్పడిందని తెలిపారు . నేలలలో తగినంత సేంద్రీయ పదార్థం లేకపోవడం ,పంట దిగుబడుల కోసం రైతులు మితిమీరి రసాయనిక ఎరువులను వాడటం వల్ల నేల భూ భౌతిక పరిస్థితి దెబ్బతింటున్నదని ,కాబట్టి రైతులు ఇప్పటినుండే రసాయనిక ఎరువుల వినియోగం లో కొంతమేర పాక్షికంగా తగ్గించి వాటి స్థానములో నానో ఎరువులను వాడటం వల్ల నేల ఆరోగ్యం బాగా అభివృద్ధి చెంది ముందుతరాలకు సారవంతమైన భూముల అందించిన వారం అవు తామని తెలిపారు .

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈబిసి మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలి: ఇబిసి జాతీయ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి

**హైదరాబాద్,జులై 25,ప్రభాతవార్త :**ఆర్థికంగా వెనకబడిన వర్గాల వారి సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈబీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని,ఈబీసీ కార్పొరేషన్,ఈబీసీ కమిషన్ ను ఏర్పాటు చేయాలని ఈబిసి జాతీయ అధ్యక్షులు వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని ఈబీసీ కార్యాలయంలో జరిగిన ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అగ్రవర్ణాల నిరుపేదలకు వివిధ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయకుండా అగ్రవర్ణాల వారంతా సంపన్నులనే భావనతో విద్య,ఉద్యోగ రంగాలు, అభివృద్ధి,సంక్షేమ పథకాలను వర్తింప చేయకుండా వివక్ష చూపిస్తున్నారని, వేళ్లపై లెక్కించకలిగిన కొంతమంది అగ్రవర్ణాలలోని సంపన్నులను చూపించి అగ్రవర్ణాలలోని మెజారిటీ నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారన్నారు.ఇటువంటి పరిస్థితుల నుండి అగ్రవర్ణాలకు న్యాయం జరిగేందుకు పోరాటం చేయాలని అందుకు అందరూ ఏకం కావాలని రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. అగ్రవర్ణాల నిరుపేదల హక్కుల సాధనకోసం ఇటు తెలుగు రాష్ట్రాల్లో అటు దేశవ్యాప్తంగా అగ్రవర్ణాల నిరుపేదలను ఏకంచేసి ఉద్యమిద్దామని రవీందర్ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో నూతన జాతీయ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు రవిశంకర్, ఉపాధ్యక్షులుగా ఉన్నం సుబ్బారావు, నీలగిరి దయాకర్ రావు, గట్టు శ్రీనివాసా చార్యులు, నూకల పద్మారెడ్డి, ప్రచార కార్యదర్శిగా యూసుఫ్ బాబు, జాయింట్ సెక్రటరీ పోచంపల్లి రమణారావు, కోశాధి కారి ఒలం యాదగిరి గుప్త. ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఆరుగురు, కార్యవర్గ సభ్యులుగా 18మంది.



మీడియా సమావేశంలో మంత్రి నారాయణ, అధికారులు

## విజయవాడ, విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టులను మూడేళ్లలో పూర్తి చేస్తాం

### - విజయవాడ మెట్రోరైల్‌కు టెండర్లు పిలుస్తాం: మంత్రి నారాయణ

**విజయవాడ.జూలై25,ప్రభాతవార్తప్రతినిధి:** మెట్రో రైల్ ప్రాజెక్ట్ ను రానున్న మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. శుక్రవారం లెనిన్ సెంటర్ లోని సీఆర్డీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి పి. నారాయణ మాట్లాడుతూ 2014 ఏపీ రీఆర్గనైజేషన్ యాక్ట్ ప్రకారం విశాఖపట్టణం, విజయవాడలలో మెట్రో రైల్ ప్రాజెక్టులు చేపట్టాల్సి ఉందన్నారు. ఫీజుబుల్టీ రెపోర్టు స్టడీ చేయడానికి ఆరు నెలలు సమయం పట్టిందన్నారు. కేంద్రం అనుమతించిన మేరకు మెట్రో రైల్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ముందుగా విశాఖపట్టణంలో మెట్రో రైల్ కు టెండర్లు ఇవ్వడం జరిగిందని, నేడో, రేపో విజయవాడ మెట్రోకు టెండర్లు పిలవటం జరుగుతుందన్నారు. కేంద్రం మెట్రో రైల్ నిర్మాణానికి పాలసీ మార్చిందని మారిన పాలసీ ప్రకారం మెట్రో నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. అందుకనుగుణంగా నిన్న జరిగిన కేబినెట్ భేటీలో మెట్రో రైల్ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ వాటాగా 20 శాతం, కేంద్రం వాటాగా 20, మిగతాది కేంద్రం అనుమతితో సాఫ్ట్ లోన్ ను 30 సంవత్సరాల కాలపరిమితితో తక్కువ వడ్డీ రేటుకు అంతర్జాతీయ సంస్థల నుంచి కేంద్రం అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం పీజుబులిటీ చేపట్టి మెట్రో రైల్ నిర్మాణాన్ని చేపట్టకుండా పక్కన పడేసిందన్నారు. మా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుందన్నారు. ఇవాళ ప్రపంచవాప్తంగా ట్రాఫిక్ సమస్య ఉందని దానికి పరిష్కారంగా మెట్రో రైళ్ల నిర్మాణాలను బెంగళూరు, హైద్రాబాద్, నాగపూర్ తదితర ప్రాంతాల్లో చేపట్టడం జరిగిందన్నారు. మిక్స్ డ్ డబుల్డ్ పర్మిషన్స్ ను ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని క్రింది అంతుపులో పార్కింగ్, మొదటి అంతస్తులో కమర్షియల్ నిర్మాణాలు, రెండో అంతస్థులో రెసిడెన్షియల్ గా ఉండేలా పర్మిషన్స్ ఇవ్వడంతో వాక్ టూ వర్క్ లా పరిస్థితులు మారిపోతున్నాయన్నారు. జంక్షన్స్ వద్ద ట్రాఫిక్ కు ఏవిధమైన ఆటంకాలు ఏర్పడకుండా మొదటి ఫ్లైఓవర్ పై ట్రాఫిక్ వాహనాలు, రెండో ఫ్లైఓవర్ పై మెట్రో ట్రైన్ వెళ్లేలా నిర్మాణాలు ఉంటాయని దీనివల్ల వాహనాదారులకు ఏ విదమైన ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా ప్రయాణించవచ్చన్నారు.

## కనకదుర్గమ్మకు శ్రావణమాసం పూజలు



దాతలకు దుర్గమ్మవారి జ్ఞాపిక నందిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జూలై 25, ప్రభాతవార్త** దుర్గమ్మవారికి శ్రావణమాసం ప్రారంభమైన తరుణంలో భక్తులు ప్రత్యేక కుంకుమార్చనల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ వికె శీనా నాయక్ భక్తులకు త్వరితంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ శ్రావణమాసం సందర్భంగా దుర్గమ్మవారికి రు.1000 రుసుముతో ప్రత్యేక కుంకుమార్చనను ఆర్జిత సేవగా జరుపుతామని ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకు భక్తులు పాల్గొనాలన్నారు. - నిత్యాన్నదానానికి విరాళం: దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1,01,116 ల విరాళాన్ని విజయవాడకు చెందిన యలమంచిలి నాగశ్రీను శుక్రవారం అందించారు. అలాగే వీరులపాడుకు చెందిన జొన్నలగడ్డ కృష్ణవేణి తమ కుటుంబసభ్యులతో కలిసి రు.1,01,116ల విరాళాన్ని నిత్యాన్నదాన పథకానికి అందించారు. దాతలకు, వారి కుటుంబసభ్యులకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు, దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. - అలరించిన నృత్యార్చన: దుర్గమ్మవారి ఆలయంలో శుక్రవారం అమలాపురంకు చెందిన శ్రీ రామాంజనేయ డాన్స్ అకాడమి నాట్యాచార్యులు ఎన్ దుర్గాప్రసాద్ నేతృత్వంలో ఆయన శిష్యబృందం 20 మంది నృత్యనీరాజనార్పించి భక్తులను అలరించారు.

## జెసి ప్రభాకర్‌రెడ్డిపై ఉన్న కేసులపై చంద్రబాబు, లోకేష్‌లు ఆలోచనలు చేయాలి

### - తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

**అనంతపురం, జులై 25 ప్రభాతవార్త బ్యూరో** తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి తరచూ నాకు అన్యాయం జరిగిందని, నాపై అక్రమ కేసులు పెట్టారని, నాకు న్యాయం చేయాలని తరచూ చెబుతుంటారు. జెసి ప్రభాకర్‌రెడ్డిపై ఉన్న కేసులు గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ ఆలోచన చేయాలని ఆయనపై ఉన్న కేసులకు సంబంధించి ఎఫ్ఐఆర్‌లు తెప్పించుకుని తగిన చర్యలు తీసుకోవాలని వైసిపి నేత, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం అనంతపురంలో జరిగిన విలేకర్ల సమావేశంలో పెద్దారెడ్డి మాట్లాడుతూ.. తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి చేసిన వన్నీ అక్రమాలని బిఎస్-3, బిఎస్-4 వాహనాలను నిబంధనలకు విరుద్ధంగా కొనుగోలు చేశాడని, అందుకు సంబంధించే కేసులు నమోదు అయ్యాయని, తప్పుడు సర్టిఫికెట్లతో వాహనాలు కొనుగోలు చేసినట్లు అధికారులు నివేదికలు ఉండటంతో కేసులు ఉన్నాయని గుర్తు చేశారు. ఈ విధంగా చేసిన తప్పుడు పనులపై కేసులు ఉంటే నాకు చంద్రబాబు, లోకేష్ న్యాయం చేయాలని జెసి ప్రభాకర్‌రెడ్డి అడగడంలో అర్థం ఉందా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పుడు ఒక వేల నేనే తప్పు చేశానని భావిస్తే మీ వద్ద ఆధారాలు ఉంటే తగిన చర్యలు తీసుకోవచ్చని సంబంధిత ఆధారాలను పోలీసు అధికారులకు ఇచ్చి కేసులు పెట్టుకోవచ్చని కేతిరెడ్డి పెద్దారెడ్డి వెల్లడించారు. జెసి ప్రభాకర్‌రెడ్డి, చేసేదంతా నేరాలేనని, తాను తప్పులు చేస్తూ ఇతరులపై నింధలు వేస్తుంటారని ఆయన ఆరోపించారు.

## రాష్ట్రంలో ఆగస్టు29న ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహిస్తాం :శాప్ చైర్మన్ రవినాయుడు



సమీక్షలో శాప్ చైర్మన్ రవినాయుడు, శాప్ ఎండీ అజయ్ జైన్, శాప్ ఉన్నతాధికారులు

**విజయవాడ,జూలై25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఆగస్టు29వ తేదిన క్రీడా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు శాప్ చైర్మన్ రవినాయుడు తెలిపారు.నేషనల్ స్పోర్ట్స్ డే నిర్వహణపై శాప్ చైర్మన్ రవినాయుడు, శాప్ ఎండీ అజయ్ జైన్, శాప్ ఉన్నతాధికారులు సమీక్షించారు. ఈ సందర్భంగా సమన్వయంతో సమర్ధ వంతంగా స్పోర్ట్స్ డేను నిర్వహించాలి శాప్ ఎండీ అజయ్ జైన్ కోరారు... క్రీడాసదుపాయాల కల్పన, ఏర్పాట్ల నిర్వహణపై శ్రద్ధ వహించాలన్నారు... స్పోర్ట్స్ డే విజయవంతానికి ముందస్తు సమాచారంతోపాటు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.ఈ సమావేశం అనంతరం శాప్ చైర్మన్ రవినాయుడు మీడియాతో మాట్లాడుతూ క్రీడాశాఖామంత్రి రాంప్రసాద్ రెడ్డి సూచనల మేరకు ప్రతిష్టాత్మకంగా స్పోర్ట్స్ డేను నిర్వహించనున్నాం ప్రత్యేక ఆకర్షణగా ఏడాది పాలనలో సాధించిన క్రీడా విజయాలు, సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రదర్శిస్తూ స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. క్రీడాప్రోత్సాహకాల పంపిణీతోపాటు ఏపీలోని జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులకు సన్మాన కార్యక్రమాలు జరుగుతాయన్నారు.డిస్ట్రిక్ట్, జోనల్, రాష్ట్ర స్థాయిలో క్రీడాపోటీల నిర్వహణకు కసరత్తు చేస్తున్నాని శాప్ చైర్మన్ తెలిపారు.

## ఇచ్ఛాపురం సబ్ పోస్టాఫీస్‌లో రూ2.86 కోట్ల స్కాం

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), జూలై 25, ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం సబ్ పోస్ట్ ఆఫీస్‌లో ఆన్లైన్ ద్వారా 2.86 కోట్ల రూపాయల మేర మోసం జరిగినట్లు సోంపేట పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఎన్.శ్రీకాంత్ శుక్రవారం సాయంత్రం విలేకరులకు తెలిపారు. 33 మంది ఖాతాదారుల డిపాజిట్లు నుండి 2.86 కోట్ల రూపాయలు నిధులు ఆన్‌లైన్ ద్వారా గల్లంతయినట్లు వివరించారు. ఈ మేరకు ఖాతాదారులకు సమాచారం ఇచ్చామని చెప్పారు. ఈ నెల 6న పోస్టల్ వెబ్సైట్లో పబ్లిక్ గ్రీవెన్స్ ద్వారా ఫిర్యాదు అందిందని సంబంధించిన వ్యక్తితో ఫోన్ చేసిన తర్వాత పూర్తి ఆధారాలతో సమాచారం రావడంతో రంగంలోకి దిగిపోస్టల ఉన్నత అధికారులు దర్యాప్తు చేపట్టారని చెప్పారు. గత పది రోజులుగా చేస్తున్న విచారణలో 33 మంది ఖాతాదారుల కెవిపి బాండ్‌ల నుండి ఆన్లైన్ ద్వారా మోసం జరిగినట్లు గుర్తించామని, సిబిఐ ఈడీలకు కేసును అప్పగిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు 14 మందిని అనుమానితులుగా గుర్తించినట్లు చెప్పారు. వీరిలో 5 గురు సిబ్బందిని సస్పెండ్ చేసినట్లు చెప్పారు.

## సింహాద్రినాధుని క్షేత్రంలో 500 కోట్లతో దేవాలయాల పునర్నిర్మాణం

### :దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**సింహాచలంప్రభాత వార్త జూలై 25...**శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దేవస్థానం శుక్రవారం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దర్శించుకున్నారు. మంత్రి కి దేవస్థాన కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు, ఆలయ అధికారులు మరియు దేవాదాయ శాఖ అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.మంత్రి ముందుగా కప్పస్తంభాన్ని ఆలింగనం చేసి, అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వేద పండితుల వేద ఆశీర్వచనము పొందారు.ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమగ్ర సమాచారం కోరారు, ఆలయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తుందని హామీ ఇచ్చారు. భక్తుల భద్రత, ఆలయ పరిసరాలలో పారిశుధ్యంపై తీసుకుంటున్న చర్యలను సమీకించారు. అన్నదాన పథక నాణ్యత, క్యూలైన్ ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలంటూ అధికారులకు సూచనలు చేశారు. ప్రత్యేక పూజల సమయంలో సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదని, దర్శనంలో సౌలభ్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. భక్తుల ఫీడ్‌బ్యాక్ ఆధారంగా సేవల నాణ్యతను మెరుగుపరచాలని సూచించారు.ఆలయ ఆస్తుల పరిరక్షణకు సంబంధించి ఖచ్చితమైన నిర్వహణపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో పాటు, సాంకేతిక పరిజ్ఞానంతో ఆలయ అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని మంత్రి ప్రస్తావించారు. ఆలయ సేవలో ఉన్న సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, దేవాలయాల భద్రత కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ఉత్సవాల సమయంలో భద్రత పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.!! ఐ వి ఆర్ ఎస్ విధానం అమలులోకి వచ్చిన తర్వాత దేవాలయాల్లో పరిస్థితులు మెరుగుపడుతున్నాయ అని, గిరి ప్రదక్షిణ ఘనంగా జరిగింది అన్నారు. దేవాలయాల్లో ఉన్నత ప్రమాణాలు నిలబెట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని దేవాదాయ శాఖ కమిషనర్ పరిధిలోని ఆలయ పాలకవర్గాల నియామక ప్రక్రియ ప్రారంభమైంది" అని మంత్రి స్పష్టంచేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖ పరిధిలోని దేవాలయాల్లో 500 కోట్ల రూపాయల వ్యయంతో పునర్నిర్మాణ పనులు చేపట్టామని, ఆలయ పరిమాణం బట్టి కాలాన్ని నిర్ణయించి పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. దేవాలయాలకు పాలక మండల నియామకం ప్రారంభించమన్నారు. కొన్ని దేవాలయాల్లో ఇంకా పాత మండల కొనసాగుతున్నాయి. వాటిని తొలగించి కొత్త పాలకవర్గాలను నియమిస్తామని స్పష్టం చేశారు. ధూప, దీప నైవేద్యాలు కింద 10 వేల రూపాయలు చొప్పున ఇప్పటికే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉత్సవాలు జరిగే ఆలయాలకు ముందుగానే ప్రత్యేకమైన టీం పంపించి భద్రతా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. సింహగిరి ప్రదక్షణ చాలా బాగా జరిగిందని భవిష్యత్తులోగిరి ప్రదక్షణకు ప్రత్యేకమైన స్థానం కల్పించేలా చర్యలు తీసుకుంటామని, దేవాలయాల్లో జరిగే ప్రధాన ఉత్సవాలన్నీ రాష్ట్ర పండగలేనని అన్నారు. క్యాడర్ స్ట్రాంగ్ సర్వీస్ రూల్స్ ని పరిగణలోకి ఖాళీలను భర్తీ చేస్తూ దేవాలయాలకు స్వాసత ఈఓ లను నియామకం చేయడం జరుగుతుంది అని అన్నారు. ఇప్పటికే కమిషనర్ ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ముఖ్య కార్యదర్శి సూచనల మేరకు ధార్మిక పరిషత్ ద్వారా ఈవోల నియామకం ప్రక్రియ జరిపించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖలో ఎన్ ఎమ్ ఆర్ ఉద్యోగలు ఉన్నారని వారిని క్రమబద్ధీకరించాలంటే ప్రభుత్వంలో కొన్ని నియమ నిబంధనలు ఉన్నాయ అని దాటవేశారు. పంచ గ్రామాల భూ సమస్య పరిష్కారం అవుతుందని 12149 నిర్మాణాల క్రమబద్దీకరణ జరుగుతుందని మంత్రి వెల్లడించారు.మంత్రికి అర్చక పెద్దల విజ్ఞాపప్రధాన ఉత్సవాల కోసం సింహాద్రి నాథుడు కొండ దిగివకు వెళ్లే మార్గాన్ని సుగమం చేయాలని సింహాచలం దేవాలయ వైదిక పెద్దలు దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డికి విజ్ఞాపన చేశారు. రానున్న విజయదశమి సందర్భంగా కొండ దిగువ ప్రత్యేక ఉత్సవం నిర్వహించవలసి ఉందని ఈ మేరకు అధికారులు మూసివేసిన మార్గం లో మెట్ల నిర్మాణం చేయవలసి ఉందని అర్చక పెద్దలు మంత్రి దృష్టికి తీసికొని వెళ్లారు. సాంకేతకమైన పరమైన అడ్డంకులను వీలైనంత త్వరగా తొలగించి స్వామివారి ఉత్సవానికి తీసుకొని వెళ్లలా చొరవ తీసుకోవాలని అర్చక పెద్దలు మంత్రి ని కోరారు. ఆర్చక పెద్దల వినతి పై స్పందించన మంత్రి అధికారులు తో మాట్లాడుతానని హామీ ఇచ్చారు.

## డెలివరీబాయ్స్ దుస్తుల్లో వచ్చి నగల షాపులో చోరీ

**ఘజియాబాద్,జూలై 25:** ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఫుడ్ డెలివరీ బాయ్స్ దుస్తుల్లో ఇద్దరు దొంగతనం చేశారు. సిటీలో ఉన్న జ్యువెలరీ షాపులోకి చొరబడ్డారు. గురువారం సాయంత్రం 3.30 నిమిషాలకు ఈ చోరీ జరిగింది. ఫుడ్ డెలివరీ ఏజెంట్ల తరహాలో ఎంట్రీ ఇచ్చిన ఇద్దరు ఆ తర్వాత చోరీకి పాల్పడ్డారు. నిందితులు ఇద్దరు హెల్మెట్లు ధరించారు. బ్లింకిట్, స్విగ్గీ దుస్తులు వేసుకుని వచ్చారు. మన్షి జ్యువెలరీ షాపులోకి చొరబడ్డ ఆ ఇద్దరు అక్కడ ఉన్న ఉద్యోగిని నెట్టివేసి సిల్వర్ ఐటమ్స్ ఎత్తుకెళ్లారు. డిస్‌ప్లే కేసుల్లో ఉన్న ఆభరణాలను తీసి తమ బ్యాగుల్లో కుక్కేశారు. షాపులో ఉన్న కుర్చీ తీసి అద్దాల కేజ్‌లను పగులగొట్టి వాటిల్లో ఉన్న ఐటమ్స్ దోచేశారు. టూ వీలర్ బైక్‌పై ఆ ఇద్దరూ పరారీ అయ్యారు. దొంగలు 20కిలోల సిల్వర్, 125 గ్రాముల బంగారం ఎత్తుకెళ్లారు. కేవలం అయిదారు నిమిషాల్లోనే ఈ తతంగం పూర్తి చేశారు. చోరీ మొత్తం సీసీటీవీ కెమెరాలకు చిక్కింది. నేను వాష్‌రూమ్‌లో ఉన్నానని, దొంగ దొంగ అని మా ఉద్యోగి అరిచాడని, పోలీసులకు ఫోన్ చేసినట్లు ఆ షాపు ఓనర్ తెలిపాడు. పోలీసులు 15 నిమిషాల్లో అక్కడకు చేరుకున్నారన్నారు.

## ఒబిసి హక్కుల పరిరక్షణకే దేశవ్యాప్త కులగణన: రాహుల్ గాంధీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై25:**కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కులగణన చేయలేకపోయామని, అది ముమ్మాటికీ తన తప్పదమేనని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. ఢిల్లీలో శుక్రవారం జరిగిన భాగిదారి న్యాయ సమ్మేళన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా 2004 నుంచి తాను రాజకీయాల్లో ఉన్నానని, ఒకసారి వెనక్కి తిరిగి చూసినప్పుడు తాను ఓ తప్పు చేశానని అర్థమవుతోందని అన్నారు.ఓబీసీల హక్కులను రక్షించాల్సిన విధంగా రక్షించలేదని, అప్పట్లో ఓబీసీల సమస్యలను లోతుగా అర్థం చేసుకోలేకపోయానని పేర్కన్నారు. ఓబీసీ చరిత్ర, సమస్యలను కొంచెం ముందుగానే తెలుసుకుని ఉన్నట్లయితే అప్పట్లోనే కులగణన చేపట్టి ఉండేవాడిని. అది కాంగ్రెస్ పార్టీ తప్పుకాదు, ముమ్మాటికీ నా తప్పే. ఇప్పుడు ఆ తప్పును సరిచేసుకునే ప్రయత్నం చేస్తున్నాంఖి అని రాహుల్ అన్నారు. తెలంగాణ కులగణన దేశానికే రోల్‌మోడల్ అని రాహుల్ గాంధీ అన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేసే వరకూ విశ్రమించేది లేదని స్పష్టం చేశారు. ఇది తన శపథమని అన్నారు. అవకాశాలు అందిపుచ్చుకునే సామర్థ్యం అందరికీ రావాలని,తమ శక్తిని తాము తెలుసుకోకపోవడమే కొందరి సమస్యని చెప్పుకొచ్చారు.దేశంలో దళితుల చరిత్రను డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అర్థం చేసుకున్నారని చెప్పారు. చరిత్రలో ఓబీసీలు ఉన్నా,వారి గురించి ఎవరూ పట్టించుకోలేదని, ఓబీసీల చరిత్ర ఎక్కడుంది? ఎవరు రాశారు? అని రాహుల్ ప్రశ్నించారు. ఓబీసీల చరిత్ర రాయకపోవడం వెనుక ఆర్‌ఎస్ఎస్ కుట్ర ఉందని ఆరోపించారు. బిజెపి,ఆర్‌ఎస్ఎస్ కలిసి ఉద్దేశపూర్వకంగా ఓబీసీల చరిత్రను తుడిచిపెట్టేశాయని ఆరోపించారు. ఓబీసీలు అన్ని రంగాల్లో వివక్ష ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కార్పొరేట్ ఇండియాలో ఓబీసీలు ఎక్కడున్నారని రాహుల్ ప్రశ్నించారు. అదానీ ఓబీసీనా, మీడియా రంగంలో ఓబీసీలకు స్థానం ఎక్కడుంది? అని ప్రశ్నించారు. అభివృద్ధిలో విద్యదే కీలకపాత్ర అని,ఇంగ్లీషు నేర్చుకుంటే అవకాశాలు రెట్టింపు అవుతాయని అన్నారు. ఇంగ్లీషును వ్యతిరేకిస్తున్న వారు తమ పిల్లలను ఎక్కడ చదివిస్తున్నారని బిజెపి నేతలను ప్రశ్నించారు. ప్రైవేటు సంస్థల్లోనూ రిజర్వేషన్లు తీసుకురావాలని రాహుల్ డిమాండ్ చేశారు. దేశంలో ప్రతి ఒక్కరికీ కలలు సాకారం చేసుకొనే హక్కు ఉందని, రైతు కుమారుడు వ్యాపారవేత్త కావొచ్చని పేర్కొన్నారు. అవకాశాలు అందిపుచ్చుకొనే సామర్థం అందరికీ రావాలన్నారు. తమ శక్తిని తెలుసుకోలేకపోవడమే కొందరి సమస్యగా చెప్పుకొచ్చారు. సమస్యలు సరిగా అర్థం చేసుకుంటేనే పరిష్కారం సాధించగలమని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో తెలంగాణలో పకడ్బందీగా కులగణన చేపట్టారని పేర్కొన్నారు.ప్రాంతీయ భాషలు ముఖ్యమే, అలాగే ఇంగ్లీషు కూడా కీలకమైన అని రాహుల్ అన్నారు. ప్రైవేటు సంస్థల్లోనూ రిజర్వేషన్లు తీసుకురావాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ప్రధాని మోదీని కొన్ని సార్లు కలిశానని, ఆయనలో అంతగా విషయం లేదని అంతా షోనేనని వ్యాఖ్యానించారు. ప్రధానిపై భారీగా హైప్ పెంచింది మీడియానేనని, ఆయనలో పెద్దగా విషయం లేదనే విషయం తనకు అప్పుడే అర్థమైందన్నారు. "ఇంతకుముందు ఎప్పుడు నేను ఆయనను కలవలేదు, కానీ ఈ మధ్యలో ఆయనను 23 సార్లు కలిశాను. అప్పుడే నాకు అర్థమైంది.

26-7P□g7exHMNWJQE.qxd:26-7P□g7exHMNWJQE.qxd 01/01/01 10:14 AM Page 1



# మామునూర్ బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు భూసేకరణకు రూ.205 కోట్లు విడుదల

## ఎకరాకు రూ. కోటి 20 లక్షలు చెల్లించనున్న సర్కారు

**హైదరాబాద్, జూలై 25, ప్రభాతవార్త:** మామునూరు వద్ద కొత్త బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి భూసేకరణ చేయడానికి రాష్ట్రప్రభుత్వం రూ.205కోట్లు నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కె. రామ్మోహన్నాయుడు మార్చి నెలలో వరంగల్ నగరం శివారులోని మామునూరులో ఎయిర్‌పోర్టు నిర్మాణంకు సమ్మతి తెలిపారు. ఈ విమానాశ్రయానికి అన్ని అనుమతులు ఇస్తూ.. ఎయిర్పోర్ట్స్ అథారిటీ నిర్మాణం ప్రారంభించడానికి వీలుగా సంబంధిత ఫైల్ సంతకం చేశారు. మరో 253 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఇస్తే కొత్త విమానాశ్రయ నిర్మాణం మొదలు పెడతామని కేంద్ర మంత్రి ప్రకటించారు. ఈ నేపథ్యం లోనే భూ సేకరణ కోసం ప్రభుత్వం తాజాగా నిధులు విడుదల చేసింది. ఇదిలా ఉంటే ఇటీవలే మామునూరు విమా నాశ్రయం నిర్మాణానికి భూములిస్తున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి రూ.కోటి 20లక్షలు ఇచ్చేందుకు నిర్ణయించింది. అలాగే ప్లాట్లకు, ఇళ్లకు సైతం న్యాయమైన పరిహారం చెల్లించేందుకు ప్రతిపాదించడంతో భూ బాధితుల నుంచి సానుకూల స్పందన లభిస్తోంది. గత నెల రోజులుగా భూ సేకరణ ప్రక్రియను వేగవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యశారద, వరంగల్ ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, ఖిలావరంగల్ తహ సీల్దార్ బండి నాగేశ్వర్‌రావు సఫలీకృతులయ్యారు.

**నిధుల విడుదలపై మంత్రి సీతక్క ధన్యవాదాలు**

మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులకి అవసరమైన భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయగా...అందుకు కృషి చేసిన సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ధన్యవాదాలు తెలిపారు. మామునూరు విమా నాశ్రయం నిర్మాణానికి భూములిస్తున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి రూ.కోటి 20 లక్షలు ఇచ్చేందుకు నిర్ణయించినట్టు వివరించారు.అలాగే ప్లాట్లకు, ఇళ్లకు సైతం న్యాయమైన పరిహారం చెల్లించేందుకు ప్రతిపాదిం చారు. గత నెల రోజులుగా భూ సేకరణ ప్రక్రియను వేగవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో తాము జిల్లా ఇంఛార్జీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జిల్లాకి చెందిన ప్రజాప్రతినిధులు, ఉన్నతాధి కారులు కృషి చేస్తున్నట్టు వివరించారు. కేరళలోని కొచ్చిన్ అంతర్జాతీయ విమానాశ్రయం మాదిరిగా మామునూరు ఉండాలని ప్రణాళికలు రచిస్తున్నట్టు వివరించారు. సుమారు 1,000 ఎకరాల్లో నిర్మించనున్నట్టు చెప్పారు. ఎయిర్ పోర్టు పూర్తయితే, మామునూరు విమానాశ్రయం ప్రారంభమైతే చుట్టుపక్కల ప్రాంతాలే కాకుండా సిద్దిపేట జిల్లా కేంద్రం నుంచి అక్కడికి వెళ్లే రహదారుల వెంట అభివృద్ధి జరుగుతుం దని ఆశాభావం వ్యక్తం చేశారు.



సైబర్ నేరగాళ్లకు మ్యూల్ ఖాతాలు ఇస్తున్న నేరగాళ్ల నుంచి జప్తు చేసిన సెల్‌ఫోన్లు, లాప్‌టాప్

# సైబర్ నేరగాళ్లకు మ్యూల్ బ్యాంకు ఖాతాలిస్తున్న 9 మంది నేరగాళ్ల అరెస్టు

## సెల్‌ఫోన్లు, లాప్‌టాప్‌లు జప్తు

**హైదరాబాద్, జూలై 25, ప్రభాతవార్త:** విదేశాల్లో వుండే బడా సైబర్ నేరగాళ్లకు భారత్‌లో నేర కలాపాలు సాగించేందుకు ఏజెంట్లుగా వుంటూ వారి కి మ్యూల్ బ్యాంకు ఖాతాలు సమకూరుస్తున్న తొమ్మిది మంది నేరగాళ్లను సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. పట్టుబడ్డ నేరగాళ్లలో ఇద్దరు రాజస్తాన్‌కు చెందిన వారు కాగా మిగతా ఏడుగురు తెలంగాణకు చెందిన వారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 16 సెల్ ఫోన్లు, ఒక లా ప్‌టాప్, రెండు కార్డ్‌తో పాటు 82,500 రూపాయల నగదును జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సైబరాబాద్ కొత్వాల్ అవినాష్ మొ హంతి శుక్రవారం నాడు మీడియాకు వెల్లడించారు. సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపుతున్న తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఈ క్రమంలో రా ష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలీసు విభాగాలకు సైబర్ నేరగాళ్ల భరతం పట్టేందుకు సమాచారం ఇస్తుండడం తెలిసిందే. ఇలా అందిన సమాచారం మేరకు సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులు సైబర్ నేరగాళ్లకు మ్యూల్ బ్యాంకు ఖాతాలు అందిస్తున్న ఓ ముఠాను పట్టుకున్నారు. ఈ ముఠాలో రాజస్తాన్‌కు చెందిన సుమిత్ రాథోడ్, మన్‌వేంద్ర సింగ్ రాథోడ్, తెలంగాణకు చెందిన మహమ్మద్ నదీం ఉర్ రెహమాన్, మహమ్మద్ నయీం ఉర్ రెహమాన్, మహమ్మద్ షఫీ, ఎస్.భరత్, తెలుగు మహేష్, అబ్దులన ఖలీద్, జెల్పిటి మహేష్ వున్నారు. వీకంతా ఒక ముఠాగా ఏర్పడి విదేశాల్లో వుంటూ సైబర్ నేరాలకు పాల్పడే బడా కేడీల కు భారత్‌లో తమ పేరిట వున్న కరెంటు బ్యాంకు ఖాతాలను కమీషన్ కోసం ఇస్తున్నారు. ఇదే సమయంలో సై బర్ నేరాల వల్ల తమ ఖాతాలకు వస్తున్న నగదును సిం కార్డులు, మొబైల్ అప్లికేషన్ ద్వారా విత్ డ్రా చేసుకుంటున్నారు. ఈ ముఠా టెలిగ్రాం అలి యాస్ జాక్ అనే సైబర్ ముఠాలో కీలకంగా వుందని తేలింది. గచ్చిబౌలిలో ని డిఎల్‌ఎఫ్ హోటల్‌తో పాటు నగరంలోని పలుచోట్ల త్రీ స్టార్ హోటల్ లో వారం పది రోజుల పాటు వుంటూ ఎవరికి అనుమానం రాకుండా గోల్‌మాల్ కార్యకలాపాలు సాగిస్తున్నారు. ఇందుకోసం ఎపికె ఫైల్ అప్లికేషన్ ను వాడు తున్నారు. ఇది కేవలం శాంసంగ్ మొబైల్ ఫోన్‌లోనే పనిచేస్తుందని తేలింది. పట్టుబడ్డ నిందితులను జైలుకు తరలిం చారు. నిందితులపై బిఎన్‌ఎస్‌లోని సమాచార చట్టం 2008 కింద కేసు నమోదు చేశా రు. కాగా ఈ తరహా కార్యకలాపాలపై ప్రజలు అప్రమత్తంగా వుండాలని కొత్వాల్ అవినాష్ మొహంతి కోరారు. సైబర్ నేరగాళ్లకు మ్యూల్ బ్యాంకు ఖాతాలు అందించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# పంటల వివరాల నమోదులో డేటా వినియోగం

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, జూలై 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సాగవుతున్న పంటల వివరాలు అంచనా వేయడంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. దీనికి సంబంధించి తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతిపాదించిన ప్రాజెక్టుపై హైదరాబాద్‌లోని సచివాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో సాగవుతున్న పంటల విస్తీర్ణం అంచనా వేయటం ద్వారా రానున్న కాలంలో ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి వీలుంటుందన్నారు. కావున వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు బృందం ముందస్తు అంచనా వేయటానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, ఇతర వసతులను ఉపయోగించనున్నట్లు తెలిపారు. అందుకు అనుగుణంగా రెండు మాసాల వరకు రాష్ట్రంలో పంటల వారిగా సాగవుతున్న విస్తీర్ణాన్ని అంచనా వేయడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. వాటి అమలుకు అవసరమైన నిధులు ప్రభుత్వం అందించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. అదేవిధంగా రానున్న కాలంలో ప్రభుత్వం అమలు చేయనున్న పంటల భీమా పథకానికి సమగ్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయం అందించాలని సూచించారు. వివిధ పంటలను ఆశించు చీడపీడల వివరాలను కూడా సెన్సార్ అమర్చడం ద్వారా ముందుగానే తెలుసుకునే వీలుందని, ఈ దిశగా యూనివర్సిటీ శాస్త్రవేత్తలు వివిధ పంటలలో ఈ పంటకాలం నుంచే ప్రయోగాలు చేపట్టాలన్నారు.

# వర్షాలతో సింగరేణికి రూ.35 కోట్ల నష్టం

**హైదరాబాద్, జూలై 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలతో సింగరేణి బొగ్గు ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రధానంగా ఓపెన్‌కాస్ట్ గనుల్లో బొగ్గు వెలికితీతకు అంతరాయం ఏర్పడింది. మూడు రోజుల్లో లక్ష టన్నులకుపైగా ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. దీంతో సింగరేణికి సుమారు 35 కోట్ల రూపాయలకు పైగా నష్టం వాటిల్లిందని అంచనా.

సింగరేణిలో బొగ్గు ఉత్పత్తిలో ఓపెన్‌కాస్ట్ గనులు కీలకంగా ఉన్నాయి. రాత్రి షిఫ్ట్‌ల్లో వర్షం ఎక్కువగా కురుస్తుండడంతో ఎక్కడికక్కడే డంపర్లు నిలిచిపోతున్నాయి. వర్షం కారణంగా ఒక్క రోజు శ్రీరాంపూర్‌ఏరియా ఓసీల్లో 43 శాతం, మణుగూరులో 36, మందమర్రిలో 39, ఇల్లెందులో 65, ఆర్జీ-3లో 50, భూపాలపల్లిలో 43 శాతం మాత్రమే బొగ్గు ఉత్పత్తి జరిగింది.

# నర్సులే సమాజానికి ప్రాణదాతలు

## గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

## ఘనంగా 4వ బ్యాచ్ బిఎస్సీ నర్సింగ్ విద్యార్థుల స్నాతకోత్సవ సభ



స్నాతకోత్సవ సభకు హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**హైదరాబాద్ (శేరిలింగంపల్లి), జూలై 25, ప్రభాతవార్త:** నర్సింగ్ వృత్తి కీలకమైనదని, నర్సులే సమాజానికి ప్రాణ ప్రధాతలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. మహిళా దక్షత సమితి విద్యాసంస్థలు, బన్సీలాల్ మలానీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ నుంచి బీఎస్సీ నర్సింగ్‌లో పట్టభద్రుల 4వ బ్యాచ్ స్నాతకోత్సవ కార్యక్రమం చందానగర్ గంగారంలోని మహిళ దక్షతసమితి ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ.నర్సులు సమాజానికి అదృశ్యశక్తులన్నారు. నర్సులు కేవలం డిగ్రీలు తీసుకోవడమే కాకుండా సరికొత్త బాధ్యతలు, హామీలు, మానవజాతికి సేవ చేయలన్న లక్ష్యాన్ని స్వీకరించారని గుర్తుచేసుకోవాల న్నారు. డాక్టర్ సరోజ్ బజాజ్‌లాంటి నాయకత్వపు మార్గనిర్ధేకత్వంలో విద్యార్థులు నూతన ప్రపంచంలోనికి ఎంతో ఉత్సాహంతో డిగ్రీ సాధించారని, సాధికారతతో కూడిన మహిళలుగా సమాజానికి చికిత్స చేయటానికి బయట అడుగుపెట్టాలని ఆయన ఆకాంక్షించారు. ౹రాష్ట్ర పోలీస్ అకాడమీ డైరెక్టర్, ఐపీఎస్ అధికారిణి అభిలాష బిస్త్ మాట్లాడుతూ.. నర్సింగ్ అనేది కేవలం ఒక ఉద్యోగం కాదని, అదొక దైవకార్యం లాంటిదన్నారు. వృత్తిపరమైన జీవితాల్లోనికి పవిత్రభావనతో అడుగుపెట్టాలన్నారు. వసుద ఫార్మా కెమ్ లిమిటెడ్ సీఎండీ మంతెన వెంకట రామరాజు మాట్లాడుతూ.. వైద్యవ్యవస్థకు ఎంతగానో అవసరమైన నర్సింగ్ వృత్తి కీలకమైన దన్నారు. తపాడియా డయాగ్నస్టిక్స్ ఎండి డాక్టర్ మహేశ్ తపాడియా మాట్లాడుతూ.. కోవిడ్ వంటి మహమ్మారుల సమయంలో కూడా ఎంతో ధైర్యంగా సేవలందించిన మహిళా దక్షత సమితికి తమ వంతు సహకారం అందిస్తామని,ఉచితంగా నర్సింగ్ విద్యార్థులందరికి తలసీమియా పరీక్షలు చేయిస్తామన్నారు.

మహిళా దక్షత సమితి అధ్యక్షురాలు డాక్టర్ సరోజ్ బజాజ్ మాట్లాడుతూ.. 1991లో స్థాపించిన తమ సంస్థలో ఇప్పటి వరకు 10వేల మందికి పైగా యువతులు నిరుపేదలుగా తమ వద్దకు వచ్చినవారేనని, వారికి వైద్యం, ఆర్థిక టెక్నాలజీ రంగాల్లో శిక్షణనిచ్చి జీవితంలో స్థిరపడే విధంగా తమవంతు సహకారం అందిస్తున్నా మన్నారు. విద్యార్థుల అవసరాలకు, ఆడిటోరియం నిర్మాణానికి దాదాపు 1.15 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో బాలికల హస్టల్, ఆడిటోరి యంలకు తమ దాతృత్వం చాటుకుంటున్న దాతలు సజ్జన్ కుమార్ గోయెంకా,అరుణా మాలిని, నిర్మలా గోయెంకా,దివంగత రాంగోపాల్ గోయెంకాలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళ దక్షత సమితి సంస్థల ఆధ్వర్యంలో బీఎస్సీ నర్సింగ్ గ్రాడ్యుయేట్స్ పూర్తిచేసిన 50 మంది విద్యార్థులకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా పట్టాలను అందించారు.

ఈ కార్యక్రమానికి వెయ్యిమందికి పైగా విద్యార్థులు, అధ్యాపకులు, అతిధులు హాజర య్యారు. ఈ కార్యక్రమంలో ఎండిఎస్ ప్రధాన కార్యదర్శి జి.లక్ష్మి,విమలా భద్రుకా,మున్నా జెగెతియ,శారధా గుప్త, జయా బహితి, షీలా సొంతా లియా, అనిత్ అగర్వాల్, లక్ష్మీకుమార, రాజశ్రీజైన్, జ్ఞానపతి పరాష్,డాక్టర్ ఆకాశ్ అగ ర్వాల్, లలిత కుమార్ అగర్వాల్, శ్యాంసుందర్ ముందాడ,శకుంతల తదితరులు పాల్గొన్నారు.

# మహిళా వర్సిటీకి త్వరలో పూర్తిస్థాయి సిబ్బంది

## సమావేశమైన ఉన్నతస్థాయి కమిటీ

**హైదరాబాద్, జూలై 25, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీకి త్వరలోనే పూర్తిస్థాయి సిబ్బంది నియమితులు కానున్నారు. ఇప్పటి వరకు ఉస్మానియా యూనివర్సిటీలో భాగంగా ఉన్న కోఠి మహిళా కళాశాలను విశ్వవిద్యాలయంగా ప్రభుత్వం ఉన్నతీకరించిన సంగతి తెలిసిందే. ఉస్మానియా విశ్వవిద్యాలయం, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం మధ్య బోధన, బోధనేతర సిబ్బంది.. ఇతర ఆస్తులను విభజించేందుకు ప్రభుత్వం ఉన్నతస్థాయి కమిటీని నియమించిన సంగతి తెలిసిందే.

అందులో భాగంగా శుక్రవారం ఉన్నతస్థాయి కమిటీ మొదటి సమావేశం జరిగినట్టు తెలిసింది. అయితే వివిధ కారణాల రీత్యా కమిటీ సభ్యులైన ఓయూ విసి, మహిళా వర్సిటీ విసి సమావేశానికి హాజరు కానున్నట్టు తెలిసింది. మొదటి సమావేశంలో బోధన, బోధనేతర సిబ్బంది విభజనకు సంబంధించి చర్చించినట్టు తెలిసింది. ఓయూలో పనిచేస్తున్న వారికి, ప్రస్తుతం కోఠి ఉమెన్స్ కాలేజీగా కొనసాగుతున్న కాలేజీలో బోధన చేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి ఆప్షన్లను ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలిసింది. అయితే బోధనా సిబ్బందిలో మహిళా యూనివర్సిటీకి సబ్జెక్టుల్లో ఇతర ఆప్షన్లు లేకుంటే.. కొత్తగా రిక్రూట్ చేసుకునే వరకు వారిని మహిళా వర్సిటీలోనే కొనసాగాలని సూచించనున్నారు.

కమిటీ మెంబర్ సెక్రటరీగా రాష్ట్ర కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, సభ్యులుగా రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, ఓయూ విసి ప్రొఫెసర్ ఎం కుమార్, మహిళా వర్సిటీ విసి ప్రొఫెసర్ సూర్య ధనుంజయ్, ప్రత్యేక ఆహ్వానితుడిగా ఓయూ మాజీ విసి ఆచార్య తిరుపతిరావును నియమించారు. విభజన అనంతరం పూర్తిస్థాయి యూనివర్సిటీగా ఏర్పడనుంది.

# హెచ్‌ఎండిఏ ముందస్తు ప్రణాళిక చర్యలు భేష్

## హెచ్‌ఎండిఏ ప్రణాళికలపై జెడిఏ ప్రతినిధులు బృందం అధ్యయనం

**హైదరాబాద్, జూలై 25, ప్రభాతవార్త:** హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండిఏ) ప్రణాళికా చర్యలు బాగున్నాయని జైపూర్ డెవలప్‌మెంట్ అథారిటీ (జెడిఏ) ప్రతినిధి బృందం సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం జైపూర్ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ ఆనంది నేతృత్వంలో ప్రతినిధి బృందం హెచ్‌ఎండిఏ కార్యాలయాన్ని సందర్శించించారు. ఈ బృందంలో ప్లానింగ్ డైరెక్టర్ ప్రీతి గుప్తా, అదనపు చీఫ్ టౌన్ ప్లానర్ అంకుర్ దధీచ్, అసిస్టెంట్ టౌన్ ప్లానర్ రుషికేష్ కొల్టే పాల్గొన్నారు. హెచ్‌ఎండిఏ ప్రణాళికా కార్యక్రమాలు, మెట్రోపాలిటన్ అభివృద్ధిలో అనుసరిస్తున్న వాటిని అధ్యయనం చేయడానికి ఈ ప్రతినిధి హైదరాబాద్ నగరానికి వచ్చారు. ఇక్కడ అమలు అవుతున్న వాటి స్థితిగతులను పరిశీలించాలన్నదే జెడిఏ ప్రతినిధులు బృందం ప్రధాన ఉద్దేశ్యం. ఈ సందర్భంగా హెచ్‌ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ సంస్థ అభివృద్ధిపై సమగ్ర సమీక్షా ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రస్తుత మాస్టర్ ప్లాన్లు, రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్లు, ల్యాండ్ పూలింగ్ పథకాలు, హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతం - 2050 కోసం రూపొందించిన సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను వివరించారు. ఇందులో ..కాంప్రెహెన్సివ్ మొబిలిటీ ప్లాన్, ఆర్థికాభివృద్ధి ప్రణాళిక, బ్లూగ్రీన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్లాన్‌లను ఏకీకృతంగా కలిపింది, జిఐఎస్ ఆధారిత బేస్ మ్యాప్ ద్వారా మొత్తం మెట్రోపాలిటన్ ప్రాంతానికి ఆధారభూతంగా పని చేస్తున్నదని తెలిపారు. అదనంగా, తెలంగాణ యొక్క ముఖ్యమైన పట్టణ ప్రాంతం కోసం 3డి డిజిటల్ ట్విన్.. అభివృద్ధి చేస్తుండటం, అలాగే కొత్త ..కాంప్రెహెన్సివ్ బిల్డింగ్ రెగ్యులేషన్స్.. రూపకల్పనలో ఉన్నట్లు తెలియజేశారు. సమావేంలో ఉన్నతాధికారులు ఎస్. దేవేందర్ రెడ్డి, ప్లానింగ్ డైరెక్టర్లు కె. విద్యాధర్, ఎం. రాజేంద్ర ప్రసాదనాయక్‌తో పాటు పలువురు టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

## హెల్త్ వర్సిటీలో ఎంబిబిఎస్, బిడిఎస్ కన్వీనర్ కోటా

# రిజిస్ట్రేషన్ల గడువు 30వ తేదీకి పెంపు

**హైదరాబాద్, ప్రభాతవార్త, జూలై 25:** రాష్ట్రంలో కొనసాగుతున్న కాళోజీ నారాయణ రావు హెల్త్ యూనివర్సిటీలో ఎంబిబిఎస్, బిడిఎస్ కోర్సుల్లో కన్వీనర్ కోటా ప్రవేశాల రిజిస్ట్రేషన్ కోసం నిర్దేశించిన గడువును పొడిగించారు. రిజిస్ట్రేషన్‌ను ఈ నెల 30 వరకూ పొడిగిస్తున్నట్టు కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ప్రకటించింది. గతంలో రిజిస్ట్రేషన్ గడువు ఈ నెల 25 వరకు ఉన్న సంగతి తెలిసిందే. విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు గడువును పొడిగించినట్టు యూనివర్సిటీ అధికారులు ప్రకటించారు. 2025-26 విద్యా సంవత్సరానికి కాంపిటెంట్ అథారిటీ కోటా కింద ఎంబిబిఎస్, బిడిఎస్ కోర్సులలో ప్రవేశానికి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం నోటిఫికేషన్‌ఈ నెల 15న జారీ చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్, డెంటల్ కళాశాలల్లో కాంపిటెంట్ అథారిటీ కోటా కింద 2025-26 విద్యా సంవత్సరానికి ఎంబిబిఎస్, బిడిఎస్ కోర్సుల్లో ప్రవేశానికి నేషనల్ ఎలిజిబిలిటీకమ్‌ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) యుజి-2025లో కటాఫ్ స్కోర్‌లు, అంతకంటే ఎక్కువ సాధించడం ద్వారా అర్హత సాధించిన అభ్యర్థుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తుల చివరి తేదీని పొడిగించారు. విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి వచ్చిన అనేక అభ్యర్థనలతోపాటు స్థానిక, స్థానికేతర సమస్యలకు సంబంధించి కోర్టు కేసు కారణంగా ఈ నెల 30 సాయంత్రం 5 గంటల వరకు పొడిగించినట్టు రిజిస్ట్రార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కేబినెట్ సమావేశం 28వ తేదీకి వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై 25:** తెలంగాణ కేబినెట్ సమావేశం ఈనెల 28కి వాయిదా పడింది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించాల్సిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం వాయిదా పడింది. ఎఐసిసి కార్యాలయంలో బీసీ రిజర్వేషన్లపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేసేందుకు సిఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి ఢిల్లీకి వెళ్లిన విషయం తెలిసిందే. వీరితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఐదుగురు మంత్రులు ఢిల్లీలోనే ఉన్న కారణంగా కేబినెట్ సమావేశాన్ని వాయిదా వేయాలని నిర్ణయించారు. ఈ భేటీని ఈ నెల 28న మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహిస్తామని వెల్లడించారు. కాగా, సిఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం సాయంత్రానికి ఢిల్లీ నుంచి తిరిగి హైదరాబాద్ వచ్చేశారు.

# బిజెపి నేతలు బిసిలకు వ్యతిరేకులు

## రఘునందర్‌రావు బిసి రిజర్వేషన్ అమలు కోరుకోవడం లేదు: ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్

**హైదరాబాద్, జూలై 25, ప్రభాతవార్త:** బిసి బిల్లును వ్యతిరేకిస్తూ బిజెపి నాయకులు మాట్లాడుతున్న తీరు దారుణం అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సిఎల్‌పిలో శుక్రవారం మాట్లాడుతూ ముఖ్యమంత్రి అగ్రవర్ణ కులాల్లో పుట్టినా రిజర్వేషన్‌తెచ్చారని సామాజిక న్యాయం పట్ల రేవంత్ రెడ్డికి ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనం అన్నారు. 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్కసారైనా బిసిలను ప్రధాని చేశారా అని ఇవాళ కాంగ్రెస్ ను ప్రశ్నించిన రఘునందన్ రావుకు

తాజాగా ఆది శ్రీనివాస్ కౌంటర్ ఇచ్చారు. బిసి బిల్లు అమలు కాకూడదని రఘునందన్ రావు కోరుకుంటున్నారని ఆరోపించారు. బిసిలకు న్యాయం చేసే విషయంలో బిజెపికి క్లారిటీ లేదని దుయ్యబట్టారు. రాష్ట్రం వంపిన బిల్లును ఆమోదించకుండా ఉంగ్రెస్ పై విమర్శలు చేయడం ఏంటని మండిపడ్డారు.

బిజెపి అగ్రకుల పార్టీ అని బిసిలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తోందని ధ్వజమెత్తారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, మా పార్టీని ప్రశ్నించే బదులు రఘునందన్ రావు మీ బిజెపి అధ్యక్షుడు ఎవరు? బిసిలకు అధ్యక్ష పదవి ఇవ్వమని అధిష్టానాన్ని మీరెందుక అడగరు అని ఆది శ్రీనివాస్ నిలదీశారు. కాంగ్రెస్ చెప్పే సామాజిక న్యాయం మాటలకే పరిమితం కాదని మన్మోహన్ సింగ్ లాంటి నేతను రెండు సార్లు ప్రధానిగా చేసిన ఘనత మాదేనన్నారు.

# పంటలకు ప్రాణం.. వర్షాలతో అన్నదాతల హర్షం

## ఉమ్మడి జిల్లాలో వేధిస్తున్న ఎరువుల కొరత

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లాలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల ప్రభావం వల్ల పంటలకు ఊపిరి పోసినట్లయింది ఈ ఏడాది ప్రారంభంలో నైరుతి రుతుపవనాలు ముందుగా ప్రవేశించిన ఎప్పటికీ సరైన వర్షాలు కురవలేదు దీంతో మొదట్లో పంటలు సాగు చేసే రైతులు వర్షాలు లేక రెండు మూడు దఫాలుగా దుక్కిలో విత్తనాలను నాటవలసి వచ్చింది. దీంతో రైతులు ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతిన్నారు ఈ నేపథ్యంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది వానల కోసం రైతులు నెల రోజులుగా ఎదురు చూస్తున్నారు జూన్ నెల లో వర్షాలకు వేసిన విత్తనాలు మొలవక పోవటం అన్నదాతలను ఆందోళన కలిగించింది. కాలం వచ్చాక పెరిగిన ఎండ వడగాల్పుల వల్ల వేసిన విత్తనాల మొలకలు కూడా ఎండి పోయాయి ఖమ్మం జిల్లాలో వానాకాలంలో 5.80 లక్షల ఎకరాల్లో ఎకరాల్లోనూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 6.30 లక్ష ఎకరాల్లో పంటలు పండించాలని వ్యవసాయ శాఖ ప్రణాళిక సిద్ధం చేసింది.

ఆ మేరకు ఉమ్మడి జిల్లాలో నాలుగున్నర లక్షల ఎకరాల్లో పత్తి పంటను సాగు చేశారు కుంటలు బావులలో బోర్లలో నీరు చేరటంతో వరి నాట్లు వేసే పనుల్లో రైతులు నిమగ్నమై ఉన్నారు వీటితోపాటు వర్షాభా పరిస్థితి వల్ల ఇంకా సాగు చేయాల్సిన మొక్కజొన్న జొన్న కంది మిరప తోటలను పూర్తిస్థాయిలో వేయలేకపోయారు. ఈ వర్షాల వల్ల ఆ పంటలను కూడా ఇప్పుడు వేసే అవకాశం ఉంది ఈ దశలో రైతులకు అవసరమైన యూరియా కాంప్లెక్స్ డిఏపి లాంటి ఎరువులు మార్కెట్లో దొరకటం లేదు ఎరుల కోసం రైతులు దుకాణాల చుట్టూ పడిగాపులు కాస్తున్నారు ప్రధానంగా ఖమ్మం కొత్తగూడెం భద్రాచలం పాల్వంచ మధిర సత్తుపల్లి ఇల్లందు తదితర ప్రాంతాల్లో రైతులు ఎరువుల దుకాణాల ముందు ముందు క్యూలు కట్టి నిల్చుంటున్నారు ఒకవైపున ప్రభుత్వం ఎరువులకు ఎలాంటి కొరతలేదని ఎరువులు బ్లాక్ మార్కెట్లో తరలించిన గాని అధిక రేట్లకు విక్రయించిన గాని కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నప్పటికీ వ్యాపారుల్లో మార్పు రావటం లేదు.

ఫలితంగా ఒకవైపు ఎరువుల సరఫరా తక్కువగా ఉంటే మరోవైపు మార్కెట్లో ఉన్న ఎరువులు కూడా వ్యాపారులు రైతులకు అందించడం లేదు దీంతో ఉమ్మడి జిల్లాలో ఎరువుల కొరత తీవ్రంగా ఏర్పడింది.



ప్రహ్లాద్‌జోషికి వినతిపత్రం ఇస్తున్న ఎంపిలు ఆర్.కృష్ణయ్య, బీద మస్తాన్‌రావు, బిసి నేతలు గుజ్జ కృష్ణ, నందగోపాల్ తదితరులు

# పార్టీలకతీతంగా బిసి బిల్లుకు మద్దతు ఇవ్వాలి

## బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలి

## కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషికి ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, జూలై 25,ప్రభాతవార్త:** పార్టీలకతీతంగా బీసీ బిల్లుకు మద్దతు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని మరో ఎంపి బీదమస్తాన్‌రావు, బిసి సంక్షేమసంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, ఆంధ్రప్రదేశ్ ప్రెసిడెంట్ దుర్గా నరేష్, ఢిల్లీ ఇన్‌చార్జ్ కర్రీ వేణు మాధవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి నంద గోపాల్, మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ శారద లతో కలిసి కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ..బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టడానికి చట్టపరమైన, రాజ్యాంగా పరమైన, న్యాయపరమైన అవరోధాలు, అడ్డంకులు ఏమీలేవన్నారు. గతంలో పాలించిన కేంద్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడం, బి సీ వ్యతిరేక వైకరి అవలంబించడం మూలంగానే ప్రమోషన్లలలో రిజర్వేషను పెట్టలేదు. రాజ్యాంగ బద్ధమైన మండల్ కమీషన్ బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసిందన్నారు. ఈవిషయాలపైన అన్నీ పార్టీలతో చర్చిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాల క్రితం పార్లమెంట్ లో బీసీ బిల్లు పెడితే 14 పార్టీలు బిఆర్‌ఎస్, టి.డి.పి. డి.ఎం.కె. అన్నా డి.ఎం.డి. పి.ఎం.క, సమాజ్ వాది పార్టీ, రాష్ట్రీయ జనతాదళ్, తీటీశి, జనతాదళ్ (యునైటెడ్), జనతా దళ్ (ఎస్), కాంగ్రెస్ పార్టీ, నేషన్ లిష్టు కాంగ్రెస్ పార్టీ, ఆప్నా దళ్, లోక్ దళ్ పార్టీలు మద్దతు ఇచ్చాయని కానీ బిజెపి పార్టీ మద్దతు ఇవ్వకపోవడంతో బిల్లు పాస్ కాలేదని కావున బిజెపి బీసీ బిల్లుకు తమ విధాన ప్రకటన చేయాలని కోరారు.

# అంతర్జాతీయ ఫిజిక్స్ ఒలింపియాడ్-2025లో నారాయణ విద్యార్థులకు స్వర్ణ, రజత పతకాలు

**హైదరాబాద్, ప్రభాతవార్త, జూలై 25:** అంతర్జాతీయ ఫిజిక్స్ ఒలింపియాడ్ (ఐపిహెచ్‌వో) 2025లో నారాయణ విద్యార్థులు స్నేహిల్ ఝా, ఆగం షాలు స్వర్ణ, రజత పతకాలు గెలుచుకున్నారు. 2025 జూలై 18 నుండి 24 వరకు ఫ్రాన్స్‌లో అత్యంత ప్రతిష్టాత్మక ఫిజిక్స్ ఒలింపియాడ్‌లో నారాయణ విద్యార్థులు తమ ప్రతిభతో ఆకట్టుకు న్నారు. భారత్ తరపున పాల్గొన్ని విజయకేతనం ఎగురవేశారు. అంతర్జాతీయ ఫిజిక్స్ ఒలింపియాడ్ (ఐపిహెచ్‌వో) అనేది జూనియర్ కాలేజీ విద్యార్థుల కోసం ప్రపంచవ్యాప్తంగా జరిగే అత్యంత ప్రతిష్టాత్మక పోటీ పరీక్ష. ఈ పరీక్షలో విద్యార్థులు సిద్ధాంతాలు,



ప్రయోగాత్మక భౌతిక శాస్త్రాల్లోని జ్ఞానం, తర్కం, విశ్లేషణ సామర్థం, సమస్య పరిష్కార నైపుణ్యం, వివిధ నైపుణ్యాలను సమగ్రంగా పరిశీలిస్తుంది. ఈ పోటీ ప్రతి సంవత్సరం వివిధ దేశాల్లో నిర్వహించబడుతుంది. 87 దేశాల నుండి పాల్గొన్న వందలాది విద్యార్థుల మధ్య పోటీని తట్టుకుని వివిధ దశలను దాటుకుంటూ చివరిదైన 5 దశను విజయ వంతంగా దాటి ఫైనల్లో విజేతలుగా నిలిచారు. ప్రపపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. అంతర్జాతీయ వేదికపై స్నేహిల్ ఝా, ఆగం షా చూపిన అసాధారణ ప్రతిభా పాటవాలు, అత్యుత్తమ ప్రదర్శన వారి మేధస్సుకు, నిరంతర కృషికి నిదర్శనంగా నిలుస్తోంది. నారాయణ విద్యాసంస్థల్లో అందించే అత్యుత్తము శిక్షణ ఫిజిక్స్ ఒలింపియాడ్ మరోసారి తార్కాణంగా నిలుస్తోంది.

చిన్న వయస్సు నుండే శాస్త్రీయ నైపుణ్యాన్ని పెంపొందించడంలో నారా యణ విజయవంతం అవుతోంది అనడానికి వీరి విజయాలే సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ పి. సింధూర నారాయణ మాట్లాడుతూ నారాయణ విద్యార్థులు అంతర్జాతీయ ఫిజిక్స్ ఒలింపియాడ్ 2025లో సాధించిన విజయం పట్ల ఎంతో గర్విస్తున్నామన్నారు. ఇది వ్యక్తిగతంగా వారి జీవితంలో ఒక గొప్ప మైలురాయి మాత్రమే కాదని.. నారాయణ కుటుంబం మొత్తానికి, అలాగే యావత్ భారతావనికే గర్వకారణమన్నారు. నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ పి శరణి నారాయాణ మాట్లాడుతూ ఒలింపియాడ్ శిక్షణ విధానానికి వచ్చే సరికి స్పష్టమైన కాన్సెప్టు, లక్ష్యబద్ధమైన శిక్షణ, వ్యక్తిగత మార్గదర్శకతను కలిపి రూపొందించబడిందన్నారు.

26-7pg10exV.qxd:26-7pg10exV.qxd 01/01/01 8:49 AM Page 1



# వచ్చే ఐపిఎల్ సీజన్‌కు..
# పాత జట్లకు ముగ్గురు గుడ్ బై

**• ఫ్రాంచైజీలు మారనున్న ప్లేయర్లు • ఆల్‌రౌండర్ కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ వేట**


సంజూ శాంసన్


ఇషాన్ కిషన్


వెంకటేష్ అయ్యర్

**న్యూఢిల్లీ:** దేశంలోని అన్ని ఫ్రాంచైజీలు కొత్త సీజన్ కోసం సిద్ధమవుతున్నాయి. ఐపిఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ఇంకో ఎనిమిది నెలల సమయం ఉంది. అయితే గత సీజన్ ముగిసిన వెంటనే ట్రేడ్ విండో ప్రారంభమైంది. ఈ క్రమంలో ఆటగాళ్లను ట్రేడ్ విండోద్వారా భర్తీ చేసుకునేందుకు ఫ్రాంచైజీలు ప్రయత్నాలు ప్రారంభించాయి. ఈ నేపథ్యంలో ముగ్గురు కీలక ప్లేయర్లు ఫ్రాంచైజీలు మారేందుకు సిద్ధమవుతున్నారు. సంజూశాంసన్‌తో పాటు మరో ఇద్దరు భారత ఆటగాళ్లు వచ్చే సీజన్‌లో ఫ్రాంచైజీ మారడం ఖాయంగా కనిపిస్తోంది. ఐపిఎల్‌లో గత కొన్నాళ్లుగా సంజూ శాంసన్ రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. ఆ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. అయితే ఈ వికెట్ కీపర్ బ్యాటర్ కోసం చెన్నై సూపర్ కింగ్స్ ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది. అతడిని ట్రేడ్ ద్వారా కొనుగోలు చేయాలని భావిస్తోంది. ఎంఎస్ ధోని వచ్చే సీజన్‌లో ఆడడం అనుమానం అని, అందుకనే అనుభవజ్ఞుడైన, నమ్మకమైన వికెట్ కీపర్‌కోసం చెన్నై వెతుకుతున్నట్లు ఫ్రాంచైజీవర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే సంజూపై దృష్టి సారించినట్లు సమాచారం. అలాగే ఐపిఎల్ 2025 సీజన్‌లో ఇషాన్ కిషన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ప్రాతినిథ్యం వహించాడు. 14 మ్యాచ్‌ల్లో 354 పరుగులు చేశాడు. ఇందులో ఓ శతకం కూడా ఉంది. అయితే నివేదికల ప్రకారం వచ్చే సీజన్‌లో అతడు కోల్‌కతా నైట్ రైడర్స్ తరుపున ఆడొచ్చు. నైట్ రైడర్స్ వారి బ్యాటింగ్ లైనప్ బలోపేతం చేయడంతో పాటు నాణ్యమైన వికెట్ కీపర్ కోసం వెతుకుతోంది. ఈ క్రమంలోనే కిషన్‌ను ట్రేడ్ విండో ద్వారా కొనుగోలు చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

ఇక ఐపిఎల్ 2025 మెగా వేలంలో కోల్‌కతా నైట్‌రైడర్స్ రూ.23.75 కోట్లు వెచ్చించి మరీ వెంకటేష్ అయ్యర్‌ను సొంతం చేసుకుంది. అయితే ఈ సీజన్‌లో వెంకటేష్ అయ్యర్ పెద్దగా రాణించలేదు. 21 సగటుతో 142 పరుగులు మాత్రమే చేశాడు. దీంతో అతడిని వదులుకునేందుకు కోల్‌కతా సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి. మరోవైపు సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు బ్యాట్, బంతితో రాణించే భారత ఆల్‌రౌండర్ కోసం వెతుకుతున్నట్లు తెలుస్తోంది.

ఈ క్రమంలో ట్రేడ్ విండో ద్వారా కెకెఆర్, హైదరాబాద్ జట్లు వెంకటేష్ అయ్యర్, ఇషాన్ కిషన్‌లను మార్చుకోనున్నట్లు సమాచారం. అయితే మరికొద్ది రోజుల్లోనే దీనిపై స్పష్టత రానుందని అంటున్నారు.



## వరల్డ్ యూనివర్సిటీ గేమ్స్‌లో..
# వైష్ణవికి కాంస్యం
## పరుగులో అనిమేష్ విఫలం

**న్యూఢిల్లీ:** 2025 ప్రపంచ విశ్వవిద్యాలయ క్రీడలలో భారతదేశానికి మిశ్రమ ఫలితాలు చోటు చేసుకున్నాయి. వైష్ణవి అడ్కర్ మహిళల సింగిల్స్ టెన్నిస్‌లో కాంస్య పతకాన్ని సాధించడం ద్వారా చరిత్ర సృష్టించగా, 200 మీటర్ల పురుషుల పరుగులో అనిమేష్ పతకానికి దూరమయ్యాడు. శుక్రవారం జరిగిన మహిళల టెన్నిస్‌లో వైష్ణవి పతకాన్ని సాధించడం ద్వారా 46 సంవత్సరాల నిరీక్షణకు ముగింపు పలికింది. స్లోవేకియాకు చెందిన ఎస్జెర్ మెరీతో జరిగిన వీరోచిత పోరాటం తర్వాత పుణేకు చెందిన 21 ఏళ్ల వైష్ణవి సెమీఫైనల్లో 6-2, 4-6, 4-6 తేడాతో అధిగమించింది. అడ్కర్ మొదటి సెట్‌ను 6-2తో సాధించింది. కానీ మెరీ తిరిగి పుంజుకుని తరువాతి రెండు సెట్‌లను ఆధిక్యం కనపరచింది. సెమీఫైనల్ ఓటమి ఉన్నప్పటికీ, చివరి నాలుగు స్థానాలకు అడ్కర్ చెప్పుకోదగ్గ ప్రదర్శన చేసింది. ఆమె నాలుగు రౌండ్లలో ఒక్క సెట్ కూడా కోల్పోకుండా ప్రతి మ్యాచ్‌లోనూ ఆధిపత్యాన్ని సంపాదించింది. 64వ రౌండ్‌లో నెదర్లాండ్స్‌కు చెందిన జోలియన్ మరియా జెనియా గీల్స్‌పై 2-0 తేడాతో ఆమె ప్రచారం ప్రారంభమైంది. తదుపరి రెండు రౌండ్లలో ఫిన్లాండ్‌కు చెందిన వెన్లా ఎలిసా అహ్తి, కెన్యాకు చెందిన ఏంజెల్లా ఒకుటోయిపై వరుస సెట్ల విజయాలతో ముందుకు సాగింది. క్వార్టర్ ఫైనల్లో, అడ్కర్ జర్మనీకి చెందిన సినా హెర్మాన్‌ను ఎదుర్కొని మరోసారి 2-0 తేడాతో క్లీన్ విజయంతో ఫైనల్ ఫోర్‌లో స్థానం సంపాదించి, కనీసం కాంస్య పతకాన్ని గెలుచుకుంది. కాగా 200 మీటర్ల పురుషుల ఫైనల్‌లో 20.85 సెకన్ల స్వల్ప సమయం నమోదుతో 4వ స్థానంలో నిలిచి భారత ఏస్ స్ప్రింటర్, జాతీయ రికార్డు హోల్డర్ అనిమేష్ కుజుర్ పతకాన్ని కోల్పోయాడు.

## వరల్డ్ స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో..
# సెమీఫైనల్స్‌కు అనహత్



**న్యూఢిల్లీ:** అనాహత్ సెమీస్‌కు అర్హత సాధించింది. 2025 ప్రపంచ స్క్వాష్ జూనియర్ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశపు అగ్రశ్రేణి మహిళా స్క్వాష్ క్రీడాకారిణి అనహత్ సింగ్ ఒక పురోగతిని నమోదు చేసింది. అనూహ్యంగా సెమీఫైనల్స్‌కు చేరుకుంది. ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌లో తన తొలి పతకాన్ని నిర్థారించు కుంది. ఢిల్లీకి చెందిన 17 ఏళ్ల, రెండవ సీడ్, క్వార్టర్ ఫైనల్స్‌లో ఈజిప్ట్‌కు చెందిన మలికా ఎల్కారాక్సీని 11-6, 13-11, 11-5 తేడాతో ఓడించి, ఆమె చివరి ఎనిమిది నిష్క్రమణల పరంపరను బద్దలు కొట్టింది. కైరోలోని బ్లాక్ బాల్ క్లబ్‌లో శుక్రవారం జరిగిన పక్షపాత స్వదేశీ ప్రేక్షకుల ముందు జరిగిన ప్రారంభ గేమ్‌లో 5-6తో వెనుకబడిన తర్వాత, ఆమె వరుసగా ఆరు పాయింట్లు సాధించి మొదటి గేమ్‌ను కైవసం చేసుకుంది. రెండవ గేమ్‌లో ఎల్కారాక్సీ రెండు గేమ్ బంతులను పట్టుకుంది, కానీ అనాహత్ ధైర్యంగా 13-11 తేడాతో విజయం సాధించింది. ప్రత్యర్థి బలహీనతను అవకాశంగా తీసుకున్న అనాహత్ త్వరగా మూడవ గేమ్‌ను ముగించింది. 2022, 2023, 2024లో వరుసగా మూడు సంవత్సరాలు జూనియర్ వరల్డ్స్‌లో అనాహత్ క్వార్టర్ ఫైనల్ దశలోనే నిలిపివేయబడింది. ఆమె ఇప్పుడు సెమీఫైనల్‌లో ఈజిప్ట్‌కు చెందిన నదియన్ ఎల్హమ్మమితో తలపడనుంది.

## మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో ..
# భారత జట్టుకు టైటిల్

**న్యూఢిల్లీ:** యూనివర్సిటీ గేమ్స్‌లో టీమ్ ఈవెంట్లలో భారత మిక్స్‌డ్ కాంపౌండ్ జట్టు టైటిల్‌ను నిలబెట్టుకుంది. టీమ్ ఈవెంట్లలో భారత కాంపౌండ్ ఆర్చర్లు ఒక స్వర్ణం, ఒక రజతం, మరియు ఒక కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. శుక్రవారం జర్మనీలోని ఎస్సెన్‌లో జరిగిన మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో కుశాల్ దలాల్ మరియు పర్నీత్ కౌర్‌ద్వయం బంగారు పతకాన్ని సాధించడంతో భారత కాంపౌండ్ మిక్స్‌డ్ జట్టు తమ ప్రపంచ యూనివర్సిటీ గేమ్స్ టైటిల్‌ను నిలుపుకుంది. ఈ జంట 160 పాయింట్లకు గాను 157 పాయింట్లు సాధించి, ఫైనల్‌లో దక్షిణ కొరియా జంటను మూడు పాయింట్ల తేడాతో ఓడించింది. 2025 ఎఫ్ఐఎస్‌యు వరల్డ్ యూనివర్సిటీ గేమ్స్‌లో భారతదేశానికి తొలి బంగారు పతకాన్నిసాధించింది. అంతకుముందు, భారత పురుషులు మరియు మహిళల కాంపౌండ్‌జట్లుకూడా రజత మరియు కాంస్యపతకాలను గెలుచుకున్నాయి. ఈ క్రీడలలో భారత్ ఖాతాలో మొత్తం పతకాల సంఖ్యను 5కు చేరాయి. 1 స్వర్ణం, 1 రజతం, 3 కాంస్య పతకాలు. పర్నీత్, అవనీత్ కౌర్ మరియు మధుర ధమన్‌గోంకర్‌లతో కూడిన మహిళల జట్టు గ్రేట్ బ్రిటన్‌ను ఓడించి కాంస్య పతకాన్ని గెలుచుకుంది. మరోపక్క కుశాల్, సాహిల్ జాదవ్ మరియు హృతిక్ శర్మలతో కూడిన భారత్ పురుషుల జట్టు ఫైనల్‌లో తుర్కియే చేతిలో స్వల్ప తేడాతో ఓడిపోయింది. కుశాల్, పర్నీత్ రేపు వ్యక్తి గత కాంపౌండ్ ఈవెంట్ సెమీఫైనల్స్‌లో కూడా పోటీ పడనున్నారు. దేవ్ మీనా జాతీయ రికార్డు మరోవైపు, ఈ వర్ధమాన భారత పోల్ వాల్టర్ పురుషులపోల్‌వాల్ట్ ఈవెంట్‌అర్హతరౌండ్‌లో తనసొంతజాతీయ రికార్డును మెరుగుపరుచుకున్నాడు.

# మరోసారి ఇంగ్లాండ్‌కు టీమిండియా

**వన్డే, టి20 సిరీస్ షెడ్యూల్ విడుదల**

**వన్డేలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఎంట్రీ**

**న్యూఢిల్లీ:** భారత జట్టు ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. అక్కడ ఆతిథ్య జట్టుతో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడుతోంది. టెస్ట్ సిరీస్ ఉత్కంఠ మధ్య మరో వన్డే, టి20 షెడ్యూల్‌ను భారత్ క్రికెట్ నియంత్రణ బోర్డు విడుదల చేసింది. దీంతో టీమిండియా మరోసారి ఇంగ్లాండ్‌లో పర్యటించనున్నది. ఇంగ్లాండ్ వేల్స్ క్రికెట్ బోర్డు, భారత క్రికెట్ బోర్డు వచ్చే ఏడాది భారత్, ఇంగ్లాండ్ మధ్య ఐదు టి20, మూడు ఓడీఐ మ్యాచ్‌లు ఆడనున్నట్లు ప్రకటించాయి. ఓడీఐ, టి20 సిరీస్‌లు రెండూ జూలై 2026లో ఇంగ్లాండ్‌లో జరుగనున్నాయి. ఇక ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్ జూలై 1న ప్రారంభంకానుండగా, వన్డే సిరీస్ అదే నెల 14న ప్రారంభమవుతుంది. ఆతర్వాత మిగిలినటి20 మ్యాచ్‌లు జూలై 4, 7, 9, 11 తేదీల్లో జరుగుతాయి. దీని తర్వాత మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్ ఉంటుంది. వన్డే సిరీస్‌లో మొదటి మ్యాచ్ జూలై 14న జరుగుతుంది. మిగిలిన రెండు వన్డే మ్యాచ్‌లు జూలై 16, 19 తేదీల్లో జరుగుతాయి. వచ్చే ఏడాది ఇంగ్లాడ్‌తో జరిగే వన్డే సిరీస్లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఆడనున్నారు. టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అయిన తర్వాత ఈ ఇద్దరు దిగ్గజాలు తొలిసారి ఇంగ్లాండ్‌లో ఆడనున్నారు. కాగా వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చిలో జరగనున్న టి20 ప్రపంచ కప్ తర్వాత భారత్‌ఆడే తొలిటీ20 సిరీస్ ఇదే కావచ్చు. భారతజట్టు ఇంగ్లాండ్‌పర్యటన షెడ్యూల్ టి20 సిరీస్‌కు సంబంధించి జూలై 1న మొదటి టి20, దర్హమ్‌లో రాత్రి 11.00గంటలకు, 4న 2వ టి20, మాంచెస్టర్‌లో రాత్రి 7 గంటలకు, 7న 3వ టి20 నాటింగ్హామ్‌లో రాత్రి 11.00 గంటలకు, 9న నాలుగవ టి20 బ్రిస్టల్‌లో రాత్రి 11.00 గంటలకు, 11న 5వ టి20 సౌతాంప్టన్‌లో రాత్రి 11.00గంటలకు, వన్డే సిరీస్‌కు సంబంధించి 14 జూలైన మొదటివన్డే బర్మింగ్హామ్‌లో సాయంత్రం 5.30 గంటలకు 16న 2 వన్డే కార్డిఫ్‌లో సాయంత్రం 5.30గంటలకు, 19న 3వవన్డే లండన్‌లో మధ్యాహ్నం 3.30 గంటలకు జరగనున్నాయి.

# రూ.9లక్షల కోట్లు ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

**ముంబై, జూలై 25:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. బజాజ్ ఫైనాన్స్‌తోపాటు ఇతర ఫైనాన్షియల్ స్టాక్స్, అధిక వెయిటేజీ కలిగిన స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలను పడేశాయి. ముఖ్యంగా ఎఫ్ఐఐల అమ్మకాలు, భారత్ అమెరికా మధ్య ట్రేడ్ డీల్‌పై అనిశ్చితి, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు ఇందుకు కారణంగా నిలిచాయి. దీంతో సూచీలు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిశాయి. ఈ రెండు సెషన్లలోనే సెన్సెక్స్ 1264 పాయింట్లు కోల్పోయింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.9 లక్షల కోట్లు క్షీణించి రూ.451 లక్షల కోట్లకు చేరింది. స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలు కూడా అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 82,065.76 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,184.17) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 81,397.69 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 721.08 పాయింట్ల నష్టంతో 81,463.09 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 225.10 పాయింట్ల నష్టంతో 24,837 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.52గా ఉంది. సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్ మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 69.33 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బంగారం ఔన్సు 3,348 డాలర్ల వద్ద కొనసాగుతోంది. భారత్ అమెరికా మధ్య ట్రేడ్ డీల్ విషయంలో గత కొన్ని రోజులుగా అదిగో, ఇదిగో అనే మాటలు వినిపిస్తున్నాయే తప్ప చర్చలు మాత్రం ఓ కొలిక్కి రాలేదు. అగ్రికల్చరల్, డెయిరీ ప్రొడక్టుల విషయంలో ఇరు దేశాల మధ్య సయోధ్య కుదరడం లేదని తెలుస్తోంది. అదే సమయంలో జపాన్, ఫిలిప్పీన్స్, ఇండోనేసియా, వియత్నాం వంటి దేశాలతో అమెరికా ఇప్పటికే ట్రేడ్ డీల్స్ కుదుర్చు కుంది. మరోవైపు ఆగస్టు 1 డెడ్‌లైన్ సమీపిస్తుండడంతో మదుపర్ల అప్రమత్తత కారణమని తెలుస్తోంది. విదేశీ సంస్థాగత మదుపర్లు కొన్నాళ్లుగా మన ఈక్విటీల్లో అమ్మకాలు కొనసాగిస్తున్నారు. జులైలో ఇప్పటి వరకు రూ.28,528 కోట్ల విలువైన షేర్లను విక్రయించగా.. గడిచిన నాలుగు రోజుల్లో రూ.11,527 కోట్ల విలువైన షేర్లను విక్రయించినట్లు డేటా చెబుతోంది.



# కృత్రిమ మేధతో అంతా గందరగోళం: మైక్రోసాఫ్ట్ సిఇఒ

**వాషింగ్టన్, జూలై 25:** మైక్రోసాఫ్ట్‌లో భారీగా ఉద్యోగాల కోత విధించడం సీఈవో సత్యనాదెళ్లను కూడా భావోద్వేగపరంగా కదిలించింది. అదే సమయంలో కృత్రిమ మేధతో చోటుచేసుకొంటున్న మార్పులు గందరగోళంగా ఉన్నాయన్నారు. ఆయన ఉద్యోగులకు వీడ్కోలు పలుకుతూ ఎమోషనల్ మెసేజ్‌ను పంపారు. దీనిలో ఆయన చాలా సూటిగా రాసుకొచ్చారు. అన్ని విషయాల కంటే ముందు భావోద్వేగ పరంగా నాపై ప్రభావం చూపుతున్న అంశాలపై మాట్లాడాలనుకుంటున్నాను. అదే సమయంలో మీరు దేనిగురించి ఆలోచిస్తున్నారో కూడా నేను అర్థం చేసుకోగలను. ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం చాలా కష్టం. అవి మా తోటి ఉద్యోగులపైనా ప్రభావం చూపుతాయి. మన టీమ్‌మేట్స్, కొలీగ్స్, ఫ్రెండ్స్‌తో మనకు ఎన్నో అనుభవాలు, అనుబంధాలు, జ్ఞాపకాలు ఉంటాయి. ఇది ఓ పరిశ్రమ విజయరహస్యమే అయినా దానికి ఎలాంటి విలువ లేదు. అభివృద్ధి గీత గీసినట్లు సూటిగా ఉండదు.. ఎగుడుదిగుడులు ఉంటాయి. కొన్నిసార్లు వైవిధ్యంగా కూడా ఉంటుంది. కానీ, ఎప్పుడూ పురోగతిని కోరుకుంటుంది. కానీ, మార్పునకు ఇది మనకిచ్చే సరికొత్త అవకాశం. భవిష్యత్తులో మరింత ముందుకుసాగండి అని సత్య నాదెళ్ల పేర్కొన్నారు. అంతేకాదు.. మైక్రోసాఫ్ట్ భవిష్యత్తు దార్శనికతలో ఏఐ కీలక భాగమనే సందేశాన్ని ఆయన ఈ మెమోలో పేర్కొన్నారు. భూమిపై ప్రతి వ్యక్తి, సంస్థ మరింత అభివృద్ధి సాధించాలంటే కచ్చితంగా కృత్రిమేధ సంస్కృతికి అలవాటుపడాల్సిందేనన్నారు. కొత్తతరం ఏఐ అంటే కేవలం కొన్నింటికి అవసరమైన టూల్స్‌ను అభివృద్ధి చేయడం కాదన్నారు. ప్రతి ఒక్కరూ సొంతంగా తమకు అవసరమైన టూల్స్‌ను తయారు చేసుకునేందుకు కావాల్సిన టూల్స్‌ను అభివృద్ధి చేయాలన్నారు. ఈ క్రమంలో భవిష్యత్తులో మరిన్ని లేఆఫ్‌లు ఉండవన్న హామీ మాత్రం ఆయన నుంచి రాలేదు. మైక్రోసాఫ్ట్ ఉద్యోగుల సంఖ్యలో మాత్రం పెద్దగా మార్పులు లేవని ఆ నోట్‌లో పేర్కొన్నారు. మైక్రోసాఫ్ట్ ఉత్పత్తులు, వ్యాపారాల్లో కృత్రిమమేధతో మార్పులు చోటుచేసుకొంటున్న వేళ.. ఉద్యోగులు గ్రోత్ మైండ్‌సెట్‌తో ఉండాలని కోరారు. ప్రస్తుతం తాను గందరగోళానికి గురవుతున్నాను. కానీ, మార్పులు చోటుచేసు కొనే సమయంలో ఎప్పుడైనా ఇలాంటి పరిస్థితి తప్పదు. మా టీమ్‌లను పునర్ వ్యవస్థీకరిస్తున్నాం.. దీంతో పరిధులు పెరుగుతున్నాయి. సరికొత్త అవకాశాలు అన్ని చోట్లా ఉన్నాయన్నారు.



# ఎంజి నుంచి సైబర్‌స్టర్ 'ఇవి'

**ముంబై, జూలై 25:** జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా దేశీయ మార్కెట్‌లోకి ఎలక్ట్రిక్ స్పోర్ట్స్ కారును లాంచ్ చేసింది. ఈ కారు ధరను రూ.74.99 లక్షలుగా (ఎక్స్ షోరూమ్) నిర్ణయించింది. ప్రీరిజర్వేషన్ చేసుకున్న వారికి రూ.72.49 లక్షలకే అందిస్తామని ప్రకటించింది. ఈ ఏడాది జరిగిన భారత్ మొబిలిటీ ఎక్స్‌పోలో దీన్ని తొలుత ప్రదర్శించారు. తాజాగా దేశీయంగా లాంచ్ చేశారు. ఎంజీ సెలక్ట్ ప్రీమియం డీలర్‌షిప్ కేంద్రాల్లో లభిస్తుంది. ఎంజీ సైబర్‌స్టర్ ఫోల్డింగ్ సాఫ్ట్ టాప్ రూఫ్, సిజర్ డోర్స్‌తో 2 సీటింగ్‌తో వస్తోంది. ఎల్‌ఈడీ హెడ్‌ల్యాంప్స్, ఎల్‌ఈడీ డీఆర్ఎల్స్, యారో షేప్డ్ ఎల్‌ఈడీ టెయిల్ లైట్స్ ఉన్నాయి. 20 అంగుళాల లైట్ వెయిట్ అల్లాయ్ వీల్స్‌తో వస్తోంది. కారు లోపలి భాగంలో 10.25 అంగుళాల సెంట్రల్ టచ్‌స్క్రీన్, 7 అంగుళాల డిజిటల్ ప్యానెల్ ఇచ్చారు. వీటి సాయంతో రియల్‌టైమ్ వెహికల్ డేటా, ఎంటర్‌టైన్‌మెంట్, సెట్టింగ్స్‌ను యాక్సెస్ చేయొచ్చు. పీఎం 2.5 ఫిల్టరేషన్‌తో డ్యూయల్ జోన్ క్లైమేట్ కంట్రోల్‌తో వస్తోంది.



# వాణిజ్యం

## బ్రిటన్ ఒప్పందంతో భారత్‌కు ప్రయోజనం: ఆర్‌బిఐ గవర్నర్

**న్యూఢిల్లీ, జూలై 25:** భారత్, బ్రిటన్ మధ్య చరిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరడాన్ని రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్వాగతించారు. ఇరుదేశాలు చేసుకున్న ఈ ఒప్పందం భారత ఆర్థికవ్యవస్థలోని బహుళ రంగాల అభివృద్ధికి సహాయపడుతుందని తెలిపారు. ఇతర దేశాలతోనూ భారత్ ఇటువంటి వాణిజ్య ఒప్పందాలు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని సూచించారు. అనేక దేశాలు కలిసి పనిచేసే విధానం తగ్గిపోతున్న నేపథ్యంలో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలకు మేలు చేకూరుస్తాయని అభిప్రాయం వ్యక్తంచేశారు. బీఎఫ్ఎస్ఐ సమ్మిట్‌లో మాట్లాడుతూ ఆర్బీఐ గవర్నర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటువంటి వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడానికి భారత్ అమెరికాతో సహా పలు దేశాలతో వాణిజ్య చర్చలు కొనసాగిస్తోందని సంజయ్ మల్హోత్రా అన్నారు. అగ్రరాజ్య ఆర్థికాభివృద్ధికి అమెరికా ఫెడ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ తీసుకుంటున్న చర్యలను సంజయ్ సమర్థించారు. ఆయన తన పనిని సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారన్నారు. కాగా పావెల్ నిర్ణయాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శిస్తున్న సమయంలో ఫెడరల్ రిజర్వ్ స్వయంప్రతిపత్తితో పనిచేస్తుండడాన్ని సంజయ్ మల్హోత్రా ప్రశంసించడం గమనార్హం. విదేశీ పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ బ్రిటన్‌ను సందర్శించిన విషయం తెలిసిందే. ఇరుదేశాల మధ్య బంధాలను మరింత పెంచుకునే చర్యల్లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌ల సమక్షంలో ఇరుదేశాల వాణిజ్య మంత్రులు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేశారు. దీంతో ఇరుదేశాల ఉత్పత్తులకు పరస్పర మార్కెట్ ప్రవేశం సులభతరం కానుంది. బ్రిటన్‌కు భారత ఎగుమతుల్లో 99శాతం ఉత్పత్తులపై సుంకాల భారం తగ్గనుంది. దుస్తులు సహా చాలా వ్యవసాయ రంగ, ఆహారశుద్ధి ఉత్పత్తులకు టారిఫ్‌ను లండన్ పూర్తిగా మినహాయించనుంది. బ్రిటన్(యూకే) నుంచి దిగుమతయ్యే స్కాచ్ విస్కీ, జిన్‌లపై సుంకాన్ని మన దేశం సగానికి తగ్గించనుంది. తాజా ఎఫ్‌టీఏతో ఇరుదేశాల్లోనూ పలు రంగాల్లో వేలకొద్దీ ఉద్యోగావకాశాలు రానున్నాయి.



## ఎగుమతుల్లో 'మారుతి కాంపాక్ట్ ఎస్‌యువి' రికార్డు

**ముంబై, జూలై 25:** భారత ఆటోమొబైల్ తయారీలో మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ తన కాంపాక్ట్ ఎస్‌యువి ఫ్రాంక్స్ ఎగుమతుల్లో రికార్డు నెలకొల్పింది. భారతదేశం నుంచి వేగంగా ఒక లక్షల ఎగుమతులను అధిగమించిన ఎస్‌యువిగా నిలిచిందని కంపెనీ ప్రకటించింది. 2023 జూన్‌లో ప్రపంచ ఎగుమతి కార్యకలాపాలు ప్రారంభమైన కేవలం 25 నెలల్లోనే ఈ మైలురాయిని చేరుకుందని చెప్పింది. గుజరాత్‌లోని మారుతి సుజుకి ప్లాంట్‌లో ప్రత్యేకంగా తయారు చేసిన ఫ్రాంక్స్ లాటిన్ అమెరికా, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికాతో సహా విదేశీ మార్కెట్లలో బలమైన పనితీరును కనబరుస్తోందని కంపెనీ తెలిపింది. జపాన్‌లో దీనికి పెరుగుతున్న ప్రజాదరణ ఎగుమతి వృద్ధికి దోహదం చేసిందని చెప్పింది. మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ హిసాషి టేకుచి మాట్లాడుతూ, ప్రపంచ మార్కెట్ల ప్రభావం స్థాయి వాహనాలను తయారు చేయగల సామర్థ్యం కంపెనీకి ఉంది. మేక్ ఇన్ ఇండియా చొరవకు కంపెనీ సాధించిన విజయమే నిదర్శనం. ప్యాసింజర్ వాహన ఎగుమతులు, అంతర్జాతీయ మార్కెట్లపై దృష్టిసారిస్తున్నాం అని అన్నారు. 2026 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలోనే మారుతి సుజుకి 96వేల వాహనాలను ఎగుమతి చేయడం విశేషం. భారతదేశ ప్యాసింజర్ వాహన ఎగుమతుల్లో రికార్డు స్థాయిలో 47శాతం వాటాను ఆక్రమించింది. వరుసగా నాలుగో యేడాది భారతదేశపు టాప్ ప్యాసింజర్ వాహన ఎగుమతిదారుగా కంపెనీ తన స్థానాన్ని నిలుపుకుంది.



## ఇంటెల్‌లో 25వేల మందికి ఉద్వాసన

**ముంబై, జూలై 25:** ప్రపంచ చిప్ దిగ్గజం ఇంటెల్ తీవ్ర ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటూ భారీ పునర్వ్యవస్థీకరణకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా 25,000 మందికి పైగా ఉద్యోగులను తొలగించనున్నట్లు నివేదించింది. ప్రస్తుతం 1,08,900 మంది ఉద్యోగులున్న ఈ సంస్థ.. 2025 చివరి నాటికి ఉద్యోగుల సంఖ్యను 75,000కి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఉద్యోగ కోతలు లేఆఫ్‌లు, సహజ విరమణలు, ఇతర చర్యల ద్వారా జరుగుతాయని కంపెనీ నివేదిక వెల్లడించింది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇంటెల్ ఇప్పటికే సుమారు 15 శాతం (సుమారు 15,000) ఉద్యోగాలను తగ్గించింది. గత ఏడాది కూడా 15,000 కంటే ఎక్కువ ఉద్యోగాలను తొలగించడం గమనార్హం. 2024 రెండవ త్రైమాసిక ఆర్థిక ఫలితాలను విడుదల చేస్తూ ఇంటెల్ ఈ లేఆఫ్‌లను ధ్రువీకరించింది. కంపెనీ 2.9 బిలియన్ డాలర్ల నికర నష్టాన్ని నమోదు చేసింది. ఇందులో తాజా తగ్గింపులకు సంబంధించిన పునర్వ్యవస్థీకరణ ఖర్చులు కూడా ఉన్నాయి. అయినప్పటికీ, త్రైమాసికఆదాయం 12.9బిలియన్ డాలర్ల వద్ద స్థిరంగా ఉంది. ఇది మార్కెట్ అంచనాలను అధిగమించడం విశేషం. ప్రస్తుత త్రైమాసికంలో ఆదాయం 12.6 బిలియన్ డాలర్ల నుంచి 13.6 బిలియన్ డాలర్ల మధ్య ఉంటుందని, సగటు న 13.1 బిలియన్ డాలర్లుగా ఉంటుందని ఇంటెల్ అంచనా వేస్తోంది. ఇది విశ్లేషకుల అంచనాల కంటే ఎక్కువ కావడం కొంత సానుకూల అంశం. ఒకప్పుడు ప్రపంచ చిప్ మార్కెట్‌లో అగ్రగామిగా ఉన్న ఇంటెల్ ఇటీవలి సంవత్సరాలలో తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటోంది. 1990లలో పర్సనల్ కంప్యూటర్ బూమ్ సమయంలో మైక్రో ప్రాసెసర్ వ్యాపారంలో ఆధిపత్యం వహించినప్పటికీ ఆ తర్వాత వెనుకబడిపోయింది. ప్రస్తుతం ఎన్‌విడియా వంటి కంపెనీలు నాయకత్వం వహిస్తున్న, వేగంగా అభివృద్ధి చెందుతున్న కృత్రిమమేధస్సు (ఏఐ)చిప్ విభాగంలో ఇంటెల్ వెనుకబడి ఉంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps